సామాన్య
గత వారం జోర్టు వైపు విజేత్తా

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
18-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 288, పేజీలు : 10+4 వెల : 6.50

**ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం**
**రిక్టర్‌స్కేలుపై 6.9గా నమోదు**
5లో

**18గంటల ఎన్‌కౌంటర్: ఐదుగురు ఉగ్రవాదుల హతం**


శుక్రవారం మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

### మధ్యప్రదేశ్ పోలింగ్‌లో ఘర్షణలు
# ఓటింగ్ 71శాతం
## ఛత్తీస్‌గఢ్ మలివిడతలో 68%

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్17:** మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర ఉద్రిక్తతలు,హింసాత్మక ఘటనల మధ్య ముగిశాయి. 230 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు జరగ్గా శుక్రవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 5గంటల వరకు 71.11శాతం పోలింగ్ నమోదైంది.రాజ్‌నగర్ నియోజకవర్గంలో ≫2

# రైతన్నలకు పూర్తిహక్కు

### 35 లక్షల ఎకరాల్లో పేదలకు హక్కుదారు పట్టాలు పంపిణీ
### 53 నెలల పాలనలో 4.10 లక్షల కోట్ల మహిళలకు అందించాం
### నూజివీడు బహిరంగ సభలో సీఎం జగన్


శుక్రవారం నూజివీడులో జరిగిన సభలో అసైన్డ్ భూములకు శాశ్వత హక్కుదారు పట్టాలు అందజేస్తున్న సిఎం జగన్

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు:** ఇప్పటి వరకు కేవలం అనుభవదారులుగా వున్న రైతన్నలకు నేటి నుండి చట్టబద్దంగా సంపూర్ణ హక్కులు కల్పిస్తున్నాం..గత 53నెలల వైసిపి పాలనలో పేదవాడిని గుండెల్లో పెట్టుకుని సంక్షేమపథకాలు అందజేస్తున్నాం..అర్హతే ప్రామాణికంగా పార్టీలకు అతీతంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం..నా ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీలపై నా ప్రేమ ఎప్పుడూ చూపిస్తూనే వుంటా..అయితే పెత్తందారులకు ఈ పిలుపు నచ్చదు.. నా పిలుపు మనసులో మాత్రమే కాకుండా 53 నెలల పరిపాలనలో వర్గాల పట్ల చిత్తశుద్దితో వ్యవహరించామనే దానిని నేడు నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో నిషేధిత జాబితా (22ఏ)లో వున్న అసైన్డ్ భూమలు, చుక్కల భూములు, ఇనామీ భూములు, పోడు భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములు, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ భూములు అనుభవదారులకు చట్టబద్దంగా హక్కుదారులను చేస్తూ పట్టాలు అందించడమే ఇందుకు నిదర్శనం. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన గజదొంగల ముఠా కోసం పేదల ప్రయోజనాలను తాకట్టు పెట్టి సామాజిక అన్యాయం చేశారు. వైసిపి 53 నెలల పరిపాలనలో సామాజిక న్యాయం అనేది ఒక విధానంగా అమలు చేస్తున్నాం..మీకు నా వల్ల మంచి జరిగిందని భావిస్తే మీ బిడ్డగా మీరే తోడై సైనికులుగా నిలవండి..మీ అందరి ఆశీస్సులు వున్నంత వరకు ఎవ్వరితో పొత్తులు వుండవు..ఒక్క ప్రజలతో మాత్రమే పొత్తు వుంటుంది..తోడేళ్లు ఏకమై వచ్చినా ≫2

# సంక్షేమం 98% అమలు

### రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులతో ఏకుటుంబం ఉండరాదన్నదే లక్ష్యం
### పథకాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం
### 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఎనలేని ప్రోత్సాహం
### ఒక కుటుంబానికి ఒక ప్లాటు: సిఎం జగన్

**విజయవాడ.నవంబరు17, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి చర్యకు ప్రజల నుంచి అనుహ్యంగా స్పందన లభిస్తుందని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి లభిస్తున్న ఆదరణ మరింత ఉత్సాహన్ని నింపుతుందని వ్యాఖ్యానించారు.ప్రజలందరికి ఏమీ చేయగలనో అవే వాగ్దానం చేసాను, చేయలేనివి చేస్తానని డాంబికాలకు పోలేదు.అందుకే నవరత్నాలు పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచాను.అన్ని సంక్షేమ పథకాలను 98శాతం అమలు చేసారు.ఇంటింటికి ప్రజాప్రతినిధి పంపించి మరి సంక్షేమం అందని అర్హత కలిగిన లబ్దిదారులకు ప్రయోజనం కలిగించాను.ఏ ఒక్కరు పేదరికంలో ఉండకూడదని,తమకంటూ ఆర్థిక అస్థిత్వం కలిగి ఉండాలన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం ఇస్తున్న సమాచారాన్ని గమనిస్తే 2,40కోట్ల కుటుంబాలు సంక్షేమాన్ని అందుకున్నాయి,ఇంకా జగనన్న తమకు అండగా ఉంటాడనే అభిప్రాయం వారిలో ఉందన్నారు.ఎందరో లబ్ది పొందని ప్రజలు అడిగితే జగనన్న ఏమైన మన కోసం చేస్తాడనే విశ్వాసంతో ఉన్నారు.విద్యా,వైద్య,వ్యవసాయ,ఉపాధి రంగాల్లో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణలకు ప్రజల మద్దతు ఉందన్నారు సంక్షేమాభివృద్ధి పథకాలను ఆర్థికంగా ఎంతటి వ్యయాన్ని చేయడానికైనా ప్రభుత్వం వెనకడుగు వేయదని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. జగనన్న ఆరోగ్య సురక్ష,విలేజీ క్లినికులు, నవరత్నాల పథకాల పరిధిలోని పలు సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియగా జరగాలని సీఎం సూచించారు.ప్రయోజనం కోసం అరీజులుదాఖలు చేసుకున్న వారికి అర్హత ఉంటే నిర్దిష్ట వ్యవధిలో లబ్దికలిగించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలోను రైతులకు అంతంత దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు.ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు.రైతులందరికి శాశ్వతంగా ఆర్బీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు.ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు.సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు,ఎరువులు రైతులకుఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యం ≫2

### ఎస్ఐ నోటిఫికేషన్‌పై
# హైకోర్టు స్టే

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఐ నోటిఫికేషన్‌పై రాష్ట్ర హైకోర్టు స్టేవిధించింది. నియమాకాల్లో తమకు అన్యాయం జరిగిందంటూ పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ నిర్వహించింది.ఎత్తు అంశంలో అభ్యర్థులకు తీరని అన్యాయంజరిగిందని పిటిషనర్ల న్యాయవాదులు హైకోర్టును ఆశ్రయించారు.గతంలో అర్హులైన వారిని, ప్రస్తుతం అనర్హులుగా ప్రకటించారని పిటిషన్ వేసారు.దీనిపై ఉన్నత న్యాయస్థానం విచారణచేపట్టింది. బాధితుల తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు విన్పించారు.

గతంలో అర్హులైన వారు ప్రస్తుతం ఎలా అనర్హులవుతారని పోలీసు నియామక బోర్డు ఏపీ హైకోర్టు ధర్మాసనం ఎస్ఐ నోటిఫికేషన్‌పై స్టే విధించింది. రాష్ట్రంలో ఎస్ఐ రిక్రూట్‌మెంట్‌బోర్డు ఎస్ఐల ఎంపిక కోసం శారీరక దారుఢ్యం, ఎత్తుకు సంబంధించి కొన్ని నిబంధనలను వెలువరించింది. ఈ నిబంధనలు గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని ఎస్ఐ పోస్టు అభ్యంర్థులు కొందరు ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయవివాదాలు ఫలితాలు వెలువడతాయనే క్రమంలో ఎత్తుకు సంబంధించి అర్హత,అనర్హతలపై ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైన పిటిషన్‌ను విచా రించిన హైకోర్టు ఎస్ఐ నోటిఫికేషన్‌పై నిలుపదల చేసింది.


శుక్రవారం స్థానిక హోటల్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న మంత్రి చెల్లుబోయిన, కలెక్టర్

# కులగణనకు భారీ స్పందన

### ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సమగ్ర గణన ద్వారా మేలు
### సిఎం జగన్ చరిత్రలో మిగులుతారు
### రాష్ట్ర సమాచార మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద వర్గాలకు సామాజిక న్యాయం చెయ్యాలనే ఒక మంచి ఆలోచనతో ప్రజల నుంచి వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకుల ఆలోచనలను సూచనలు, సలహాలను పరిగణలోనికి తీసుకుని సమగ్ర కుల గణన సర్వే చేపట్టడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్ణయం స్వాగతీయమని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మంజీర హోటల్ సమావేశ మందిరంలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన ప్రతినిధులు, అధికారులు, మేధావులతో ప్రాంతీయ కులగణన రౌండ్ టేబుల్ సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జిల్లా ఎంపి మార్గాని భరత్‌రామ్, ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు, శాసనసభ్యులు జక్కంపూడి రాజా, యఎం వివిధ సంఘాల, కార్పొరేషన్ల చైర్మన్, సభ్యులు, అధికారులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో అట్టడుగున ఉన్న కులాలను గుర్తించి వారికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు తెచ్చేందుకు దేశంలో ఎక్కడా చేపట్టని విధంగా సమగ్ర కులగణన సర్వే శ్రీకారం చుట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు.వెనుకబడిన తరగతులు ఉన్నత వర్గాల్లోని పేదలను ఆదుకోవాలనే ≫2


పులపత్తూరులో ఇంకా గోడల దశలోనే పక్కా ఇళ్లు

### చెయ్యేరు జలవిలయానికి
# నేటితో రెండేళ్లు

### ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో?
### సర్వస్వం కోల్పోయిన బాధితుల ఇళ్లకు దిక్కేది?

**రాజంపేట అర్బన్, నవంబరు 17 ప్రభాతవార్త:** చెయ్యేరు ప్రాజెక్టు పోయి బోరుమంటోంది. ఆయకట్టు రైతాంగం లబోదిబోమంటోంది. వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులు అష్టకష్టాలు పడుతున్నారు. చుక్కనీరు లేక అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ప్రాజెక్టు పునర్నిర్మాణం ఎప్పుడు జరుగుతుందా అని వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. కొత్త ప్రాజెక్టు కడుతున్నట్లేనని అధికారులు చెబుతున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యామ్ కొట్టుకుపోయి 39 మంది ప్రాణాలు కోల్పోయిన జలవిలయానికి నేటికి రెండేళ్లు. విలయం జరిగి రెండేళ్లు అవుతున్నా ఇంకెప్పుడు అన్నమయ్య ప్రాజెక్టు ప్రారంభిస్తారు జగనన్నా అంటూ వేలాది మంది రైతులు ప్రశ్నిస్తున్నారు. సిఎం సొంత జిల్లాలోనే ఒక ప్రాజెక్టు కొట్టుకుపోయి ఇలాంటి దయనీయ పరిస్థితి ఏర్పడిందంటే తాము తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో పాలకులను ప్రశ్నిస్తున్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్‌డ్యాం 2021 నవంబరు 19న జలవిలయంతో నామరూపాలు లేకుండా కొట్టుకుపోయింది. 39 మంది ప్రాణాలు గాలిలో కలిశాయి.4గ్రామాల ప్రజలు సర్వస్వంకోల్పోయారు. 448ఇళ్లు నామరూపాలు లేకుండా కొట్టుకుపోయాయి. ప్రాజెక్టు దుర్ఘటన జరిగిన అనంతరం వరద గ్రామాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించి బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టును త్వరగా నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించి ఇస్తుందని నమ్మబలికారు. నీటిలో ఏఒక్క హామీ అమలు కాలేదు. జలవిలయంలో మరణించిన కుటుంబాలకు 5 లక్షలు డ్వాక్రా రుణాల మాఫీ మాత్రం జరగింది. దుర్ఘటన జరిగిన ఒకటిన్నర సంవత్సరం తర్వాత కాని పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం పనులు ప్రారంభించలేదు. ఇళ్లు కూడా మీరే నిర్మించుకోవాలని జగన్ సర్కార్ వరద బాధి తులకు షాకిచ్చింది. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి ఓ కాంట్రాక్టర్‌కు పనులు చేపించే ≫2

# ఉపాధి హామీ నిధులు దారి మళ్లింపు

### కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి
### ఎపిలో పర్యాటక శాఖ ఉందా?
### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి


శుక్రవారం నెల్లూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పురందేశ్వరి

**నెల్లూరు నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం:** ప్రపంచ దేశాలకు ధీటుగా భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా చేయడమే కాకుండా, దేశ ప్రజలకు సుపరిపాలనను అందించడంలో ప్రధాని నరేంద్ర మోదీ తనకు తానే సాటి అన్నట్లు పరిపాలనను కొనసాగిస్తున్నాడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కొనియాడారు. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని కస్తూరిబా గార్డెన్స్‌లో శక్తి కేంద్ర ప్రముఖ్, పోలింగ్‌బూత్ అధ్యక్షుల సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరుల సమావేశం నిర్వహించారు. నరేంద్రమోడీ చేస్తున్న అభ్యున్నతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దేశ రాజకీయాల్లో ఇప్పటి వరకు ఎలాంటి మచ్చలేని నాయకుడు మోదీయేనని పురంధ్రీశ్వరి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యతను ఇస్తూ, అందరి అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాడన్నారు. కరోనా సమయంలో పేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం,1కేజీ కందిపప్పు కేంద్రం అందించిందని, పేదవారికి ఆహారం దానిని అలాగే అందించాలనే ఉద్దేశ్యంతో ఐదేళ్ళపాటు ఉచితంగా బియ్యాన్ని ఇవ్వాలని ఆ పథకాన్ని అలాగే మోదీ కొనసాగిస్తున్నాడన్నారు. పేదవాటి సొంతింటి కోసం ఆవాస్ యోజన పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నారన్నారు. అయితే ఆ పథకం ద్వారా కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇస్తే, ఆ నిధులతో కావలిలో ఇళ్ళను నాశిరకంగా నిర్మించడంతో చిన్నపాటి వర్షాలకు అవి కూలిపోవడం చూస్తుంటే వైసీపీ నేతలు ఎంత దోపిడీకి పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని అందులో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయన్నారు. అమృత్ పథకం కింద నెల్లూరు నగరానికి నిధులు ఇస్తే వాటిని ఈ ప్రభుత్వం ఏమి చేసిందో లెక్కలు లేవన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగాన్ని విస్మరించిందని, రాష్ట్రంలో అనేక పర్యాటక రంగానికి ఉపయోగపడే అనేక ప్రాంతాలు ఉన్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేస్తే రాష్ట్రానికి ఆదాయంతోపాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. అసలు రాష్ట్రంలో పర్యాటక శాఖ ఉందా అని, పర్యాటక ప్రాంతాలను పట్టించుకోవడమే ఈ ప్రభుత్వం మానేసిందన్నారు. గూడూరు నుంచి విజయవాడకు మూడో రైల్వేలైన్ కేంద్రఏర్పాటు చేసిందని ఆమె ≫2



# భారీ తిమింగలం

### భావనపాడు తీరానికి కొట్టుకొచ్చిన వైనం

**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) నవంబరు 17 ప్రభాతవార్త:** శ్రీకాకుళంజిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రతీరానికి శుక్రవారం ఉదయం మృతిచెందిన ఒక భారీ తిమింగలం కొట్టుకువచ్చింది.ఈ తిమింగలం సుమారు 10 టన్నులు బరువు ఉంటుందని స్థానిక మత్స్యకారులు తెలిపారు. ఈ తిమింగలం సుమారు 45 మీటర్ల పొడవు, పది మీటర్ల వెడల్పుఉంది. సముద్రంలో ట్రాలర్లకు తగలడంతో మృతిచెంది కెరటాలకు కొట్టుకువచ్చిందని మత్స్యకారులు అంటున్నారు.సముద్రతీరానికి సుమారు ≫2



### ఫార్మా కోర్సులకు
# బైపిసి నుంచి సీట్లు
### క్రీడల కోటా కింద భర్తీకాని సీట్లు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మసీ కోర్సుల కోసం ఇంటర్మీడియట్ బైపిసి విభాగం నుండి నిర్దేశించిన సీట్లు కేటాయింపును శుక్రవారం పూర్తి చేసినట్లు ఏపీఇఏపిసెట్-2023 ప్రవేశాల కన్వీనర్ ,సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.బిఫార్మాశీ, ఫార్మాడి, ఫార్మా స్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి 192 ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలల్లో 10,423సీట్లు అందుబాటులో ఉండగా 141 సీట్లు మినహా 10,282 సీట్లు భర్తీ చేసామన్నారు.తుది జాబితా రానందునే క్రీడా కోటా సీట్లు వాయిదా వేసామన్నారు.బైపిసీ స్ట్రీమ్‌కు ఫార్మా కోర్సుల కోసం సమోదైన వారి సంఖ్య 15,456గా ఉందన్నారు.వీరిలో 15,395 మంది అర్హత సాధించగా, 14,832 మందికి తుది ఎంపికలో సీట్లు కేటాయించామని చదలవాడ నాగరాణి వివరించారు.రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ నుండి తుది మెరిట్ జాబితా రావలసి ఉన్నందన్నారు.అందుకే ,47 క్రీడల కోటా సీట్లును భర్తీ చేయలేదని వివరించారు. తుది గడువులోగా వీటిలో కుడా విద్యార్థులను కేటాయిస్తామని తెలిపారు,ఫార్మా ఇంజనీరింగ్ కోర్సులకుసంబంధించి ఒకవిశ్వవిద్యాలయం, మూడు ప్రైవేటు కళాశాలలనుంచి 150 ≫2



శుక్రవారం నూజివీడులో సిఎం జగన్‌కు వీణ బహూకరిస్తున్న దృశ్యం

# రైతన్నలకు పూర్తిహక్కు

≫ సింహం ఒంటరిగానే ఎదురునిలుస్తుందని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి అశేష జనవాహిని హర్షధ్వానాల మధ్య చెప్పారు. 2003వ సంవత్సరానికి ముందు ఏలూరు జిల్లాలోని నూజివీడు ప్రాంతంలో అసైన్డ్ భూములను అనుభవిస్తున్న రైతులకు శుక్రవారం నూజివీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో శాశ్వత హక్కుదారు పట్టాలను సిఎం జగన్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి సిఎం జగన్ మాట్లాడుతూ గత స్వాతంత్ర్య చరిత్రను తిరగరాస్తూ 100 ఏళ్ళ తర్వాత పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో రెవెన్యూ గ్రామాల్లో భూముల రీ-సర్వే చేపట్టి అనుభవదారులైన 20,24,709 లక్షల మందికి 35,65,866 లక్షల ఎకరాల్లో పేదలకు హక్కుదారుల పట్టాలు పంపిణీ చేశామని, ఇది పెత్తందారీ పోకడలపై వైసిపి ప్రభుత్వం సాధించిన ఘన విజయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిపిటి ద్వారా రూ.2.40 లక్షల కోట్లు నేరుగా మహిళల ఖాతాల్లోకి జమ చేయగా నాన్ డిపిటి ద్వారా 1.70 లక్షల కోట్లను మహిళలకు సంక్షేమ పథకాలుగా అందజేయడం జరిగిందని ఇందుకు తాను ఎంతో గర్వపడుతున్నానని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నేటి వరకు రాష్ట్రంలో 4 లక్షల మంది ఉద్యోగులు వుంటే వైసిపి అధికారం చేపట్టిన తర్వాత 2 లక్షల 7వేల మందికి శాశ్వత ఉద్యోగావకాశాలు కల్పించి ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యను 6.10 లక్షలకు తీసుకువెళ్ళిందన్నారు. వైసిపి ప్రభుత్వం భర్తీ చేసిన ఈ 2 లక్షల ఉద్యోగాల్లో 80 శాతం మంది ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన వారే వున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. రాష్ట్రంలో 30,65,315 లక్షల మంది మహిళలకు 71,811 వేల ఎకరాల భూమిని సేకరించి 17,005 లేఔట్లలో ఇళ్ళ స్థలాలను అందజేశామన్నారు. గత టిడిపి హయాంలో చంద్రబాబు నాయుడు తన గజదొంగల ముఠా కోసం జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ప్రజా ధనాన్ని దోచుకుని పంచుకున్నారని విమర్శించారు. చంద్రబాబు మూడుసార్లు కూడా మోసంతోనే సిఎం అయ్యాడని అన్నారు. తొలిసారి ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి సిఎం అవ్వగా 2వ సారి కార్గిల్ యుద్ధం పుణ్యమా అని చంద్రబాబు సిఎం అయ్యాడని ఎద్దేవా చేశారు. ఇక 3వ సారి 2014వ సంవత్సరంలో రైతులకు 87,612వేల కోట్లు రుణాలు మాఫీ చేస్తానని చెప్పడంతో పాటు, డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేస్తానని చెప్పి గద్దెనెక్కి మోసం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోవద్దని అన్నారు. అంతేకాకుండా దళితులను హేళన చేస్తూ ఎస్సీ కులంలో పుట్టాలని ఎవరనుకుంటారని, బిసిల తోకలు కత్తిరిస్తామని చంద్రబాబు అహంకారంతో చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. మహిళలను చులకన భావంతో మాట్లాడటం వంటి అంశాలు ప్రజలు నేటికీ మర్చిపోకూడదన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మోసపూరిత మాటలను ప్రజలు గమనించాలని సిఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 42,307 మంది రైతులకు 46,463.82 వేల ఎకరాలకు శాశ్వత హక్కులు కల్పిస్తూ డికెటి పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని నూజివీడు పట్టణం నుండి శ్రీకారం చుడుతున్నామన్నారు. బ్రిటీష్ కాలంలో సరైన రికార్డులు లేని కారణంగా 1.7 లక్షల మంది రైతులు సాగు చేసుకుంటున్న 2.6 లక్షల ఎకరాలు చుక్కల భూములుగా మిగిలిపోయి ఎటువంటి హక్కులు లేని రైతులకు వైసిపి ప్రభుత్వం శాశ్వత పట్టాలు అందిస్తుందన్నారు. అలాగే గత టిడిపి హయాంలో 2016వ సంవత్సరంలో సర్వీస్ ఇనామ్ భూములను 22ఏ క్రిందకు తీసుకువచ్చి నిషేధిత జాబితాలో చేర్చారని ఆ విధంగా వున్న 1,61,584 లక్షల మంది రైతులకు చెందిన 1,58,113 లక్షల ఎకరాలను నిషేధిత జాబితా నుండి తొలగించామన్నారు. ఎన్నో ఏళ్ళుగా లంక భూములను సాగు చేసుకుంటున్న వారికి ఏ,బి,సి కేటగిరిలుగా గుర్తించి మొత్తం 17,765 మంది రైతులకు 9,064 వేల ఎకరాలకు పట్టాలు అందిస్తున్నామన్నారు. అటవీ ప్రాంతాలు, కొండల్లో నివశిస్తున్న 1,56,605 మంది గిరిజనులకు 3,25,982 లక్షల ఎకరాలను పంపిణీ చేశామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూకొనుగోలు చేసిన 22,346 మంది దళితులకు చెందిన 22,387 వేల ఎకరాలను రుణ మాఫీ చేసి పట్టాలు అందజేశామన్నారు. 1934వ సంవత్సరంలో సర్వే రిజిస్ట్రేషన్ రిమార్క్ కాలమ్‌లో షరతుల గల పట్టాగా నమోదు చేసి అనుభవదారునికి హక్కుని ఇవ్వకుండా వున్న 22,042 మంది రైతులకు చెందిన 33,394 వేల ఎకరాల భూములకు సర్వహక్కులు కల్పించడం జరిగిందని సిఎం అన్నారు. ఈ సభలో మంత్రులు పినిపే విశ్వరూప్, ధర్మాన ప్రసాదరావు, తానేటి వనిత, మేరుగు నాగార్జున, సిఎం కార్యక్రమాల సమన్వయకర్త తలశీల రఘురాం, ప్రభుత్వ విప్ సామినేని ఉదయ భాను, ఎంపిలు మిధున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్ ప్రభృతులు పాల్గొన్నారు.



శుక్రవారం మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు చూపుతున్న సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ దంపతులు

# కులగణనకు భారీ స్పందన

≫ ఉన్నత ఆశయంతో సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం రూ.2లక్షల 37వేల కోట్ల రూపాయలు మేర లబ్ధిని చేకూర్చామన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 56 బిసి కులాల సంఘ నాయకులు, మూడు ఎస్సీ సంఘాల, ఎస్టీ తదితర కులాల వారికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి రాజకీయంగా సామాజికంగా గుర్తింపు నిచ్చిన ఘనత జగనన్నదేనన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి డ 146 బిసి కులాల పరిరక్షణ కోసం మోహనరావు కమీషన్ వేసి శాశ్వత భరోసా కల్పించారన్నారు. బీసీలకు రిజర్వేషన్స్ ఉన న్నప్పటికీ వాటిని పొందలేక పోతున్నారన్న ఆలోచనతో సమగ్ర కులగణన సర్వేకు శ్రీకారం చుట్టడం ఇందుకోసం గత ఏడు నెలలుగా ఎంతో కసరత్తు చేసి అందరికీ సమన్యాయం చేసే దిశలో సర్వే ప్రక్రియకు రూపకల్పన చేశామన్నారు. కులగణన ఆవశ్యకత ప్రభుత్వం గుర్తించిందని, ఈ మేరకు సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. భవిష్యత్తులో సంక్షేమ సంఘ సంస్కర్తగా చరిత్రలో జగన్ శాశ్వత చిరునామాగా నిలుస్తారని మంత్రి వేణుగోపాల్ కృష్ణ అన్నారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాన్ని వైఎస్ జగన్మోహనరెడ్డి ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 ప్రాంతాల్లో కులగణనపై ప్రాంతీయ సదస్సు నిర్వహించి సమగ్ర సమాచారం సేకరణ దిశగా అడుగులు తొలి సమావేశం సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలో నిర్వహించుకుంటున్నామంటూ మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ కుల గణనపై తొలి ప్రాంతీయ సదస్సు వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ కుల సంఘాల ప్రతినిధులు, నాయకులు ఇచ్చిన సూచనలు, సలహాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరుగు తుందని పేర్కొన్నారు. ఇంకా ఏమైన సూచనలు సలహాలు ఉంటే ఆయా వర్గాల కుల అభ్యున్నతికి కొరకు ఉపయోగపడే ప్రతి పాదనలు కలెక్టరేట్‌కు అందజేయాలని వాటిపై కూడా సమగ్ర నివేదిక ప్రభుత్వానికి పంపుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమా వేశం విజయవంతం కావడంలో భాగస్వామ్యులైన ప్రతీ ఒక్కరికి కలెక్టర్ మాధవీలత కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు జక్కం పూడి రాజా మాట్లాడుతూ సమగ్ర కులగణన సర్వే పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నారని మరింతగా పేద, నిరుపేద వర్గాలకు అండగా నిలిచేందుకు ఈ సర్వే ఎంతో దోహదపడు తుందన్నారు. ఈ సమావేశంలో పలు సంఘాల ప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, అధ్యక్షులు, డైరెక్టర్లు, సభ్యులు, మేధావి వర్గాలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు కులగణనపై వారి అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, ఆర్డీఓలు ఎస్.మల్లిబాబు, ఏ చైత్రవర్షిని, సీపీఓ ఏ ముఖలింగం , ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి, కే.శివజ్యోతి, బీసీ సంక్షేమాధికారి రమేష్, ఎస్సీ సంక్షేమ అధికారి ఎం.సందీప్, వివిధ వర్గాలకు చెందిన మేధావులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం 98% అమలు

≫త పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఈ-క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు. సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటుధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తకు ్కవ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు. అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పార్లమెంటరీ నియోజకవభూసేకరణలోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందా మన్నారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు,.కొత్తగా నిర్మాణం అవుతున్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్వాహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. బేడ్‌షీట్ల దగ్గర నుంచి. శానిటేషన్ సహా అన్ని అంశాల్లోను ఉత్తమ ప్రమాణాలు పాటించాలన్నారు. పేషెంట్‌కు ఇచ్చిన గది, పడక దీంతో పాటు ఆస్పత్రి వాతావరణం, రోగులకు అందిస్తోన్న బోజనం ఈ మూడు అంశాల్లో మార్పులు కచ్చితంగా కనిపించాలని తెలిపారు. ఎక్కడా కుడా అపరిశుభ్రత అన్నది కన్పించకూడదన్నారు. ప్రతి ఆస్పత్రిని కుడా నిర్వహించే యంత్రాంగం సమర్థవంతంగా ఉండాలని తెలిపారు. ఆస్పత్రిలో కార్యనిర్వాహణ, క్లినికల్ వ్యవహారాలు రెండింటిని వేర్వేరుగా చూడాలన్నారు. విలేజీ క్లినిక్‌ల దగ్గర నుంచి భోదనాస్పత్రులు వరకు ఈ విధానం అమలు కావాలన్నారు. దీనికి ఎస్‌ఓపీలను తయారు చేయాలని తెలిపారు.

# ఓటింగ్ 71శాతం

≫ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తల మధ్యఘర్షణలు చెలరేగగా హస్తం పార్టీకి చెందిన ఓ కార్యకర్త ప్రాణాలు కోల్పోయాడు. కేంద్రమంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ప్రాతినిధ్యం వహిస్తున్న దిమనీ నియోజకవర్గంలో జరిగిన ఘర్షణలో ఇద్దరు గాయపడ్డారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి అధ్యక్షుడు వీడీ శర్మ తదితరులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. డిసెంబర్3న ఓట్ల లెక్కింపు జరగనుంది. చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత చెదురు మొదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ సాగింది. సాయంత్రం 5గంటల వరకు 68.15శాతం ఓటింగ్ నమోదైందని ఎన్నికల సంఘం ప్రకటించింది. నక్సల్ ప్రభావిత గరియాబాద్ జిల్లా బింద్రనవాగఢ్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పోలింగ్ మధ్యాహ్నం 3 వరకే కొనసాగింది. చత్తీస్‌గఢ్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలు ఉండగా, తొలి విడతలో 20 సీట్లకు ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70 స్థానాలకు రెండో విడతలో ఎన్నికలు నిర్వహించారు.

## భారీ తిమింగలం

≫ ఐదు కిలోమీటర్ల దూరంలో ఈ తిమింగలాలు గుంపులు గుంపులుగా సంచరిస్తుంటాయని, వీటి సంచారం కనబడితే ఆ ప్రాంతంలో మత్స్య సంపద ఎక్కువగా ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ తిమింగలం నోరు మూడు అడుగుల పొడవు ఉంది. మృతి చెందిన తిమింగలం ఒడ్డుకు కొట్టుకు రావడంతో పరిసర గ్రామాలప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న అధికారులు సముద్రతీరానికి వచ్చి తిమింగలాన్ని పరిశీలించారు. పరిశీలన అనంతరం ఇది తిమింగలం కాదని, బ్లూవీల్ చేప అని నిర్ధారించారు. అలాగే, దీనిని వాడుక భాషలో దాడిమియా అని కూడా అంటారని అధికారులు చెబుతున్నారు.

## నేటితో రెండేళ్లు

≫ బాధ్యతను అప్పగించినా గిట్టుబాటు కాలేదని ఆ కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. ఫలితంగా పులపత్తూరులో ప్రారంభమైన 322 పక్కా ఇళ్లలో 22 కూడా పూర్తి కాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఊహించవచ్చు. ఇంకా గుడారాల్లోనే బాధితుల బతుకులు సాగుతున్నాయి. ఇక తొగురుపేట, రామచంద్రాపురంలో పక్కా ఇళ్ల నిర్మాణం ఊసే లేదు. ఇటీవలే రామచంద్రాపురంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. పులపత్తూరులో స్వయంగా జిల్లా కలెక్టర్ గిరీషా పలుమార్లు పర్యటించి హెచ్చరించినా పక్కా ఇళ్ల నిర్మాణంలో పురోగతి నామ మాత్రమే. ఇంకా గుడారాల బతులకు తెల్లారలేదు. రెండేళ్లనాటి ఘోర హృదయ విదారక దృశ్యాలను పులపత్తూరు, మందపల్లె మరచిపోలేకపోతుంది. రైతుల కష్టాలు తీరలేదు. కొట్టుకుపోయిన ఆలయాల పునర్నిర్మాణం జరగలేదు. ఇక 22500 ఎకరాలకు నీరందించే అన్నమయ్య ప్రాజెక్టు పరిస్థితి సరేసరి. 787 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణ పనుల ఊసేలేదు. మార్చిలో 660.23 కోట్ల అంచనా వ్యయంతో పనులు దక్కించుకున్న రాఘవ ఇన్‌ఫ్రా సంస్థ ఇంకా పనులు ప్రారంభించలేదు. అందుకు జలవనరుల శాఖ కారణాలు కూడా చెబుతోంది. 5 గేట్ల ప్రాజెక్టు 26 గేట్లకు పెరిగింది. 1.85 లక్షల నీటి విడుదల సామర్థ్యం కలిగిన అన్నమయ్య ప్రాజెక్టు డిశ్చార్జ్ సామర్థ్యం 8.22 లక్షలకు పెరిగింది. గతనెల 6న హైడ్రాలజి చీఫ్ ఇంజనీర్ శివకుమార్ నేతృత్వంలో ఇంజనీరింగ్ నిపుణులు అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించారు. జిల్లా చీఫ్ ఇంజనీర్ హరినాథ్‌రెడ్డి, ఎస్ఇ శ్రీనివాసులు, అన్నమయ్య ప్రాజెక్టు ఇఇ రవికిరణ్‌తో డిజైన్లపై సుధీర్ఘ చర్చలు జరిపారు. నేటికి డిజైన్లు కొలిక్కి రాలేదు. ఎప్పుడువస్తాయో చెప్పరు. గత నెల 6న నెలరోజుల్లో డిజైన్లకు ఆమోదం లభించవచ్చు అన్నారు. నేడు అదే ఇంజనీర్‌లు ఇంకా సమయం పడుతుందంటున్నారు. పేరుకే పాత ప్రాజెక్టు అని, కట్టేది మొత్తం కొత్త ప్రాజెక్టే కదా అని వాఖ్యానిస్తున్నారు. తొందరపడితే ఎలా అని చెబుతున్నారు. సిఎం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేస్తారని ప్రతినెలా చెబుతూనే ఉన్నారు. అది ఎప్పుడో తెలియదు అంతర్గత సంభాషణల్లో గుత్తేదారు సార్వత్రిక ఎన్నికలు జరిగాకే ప్రాజెక్టు పనులు మొదలు పెడతారని చెబుతున్నారు. సిఎం అన్నమయ్య ప్రాజెక్టు శంకుస్థాపన చేసేవరకు ఇలాంటి మాటలు ఇంటూ ఉండాల్సిందే. మరి జగనన్న ఎప్పుడు శంకుస్థాపన చేస్తారో? నిధులు ఎప్పుడు కేటాయిస్తారో? వేచి చూడాల్సిందే.

## ఫార్మా కోర్సులకు బైపిసి నుంచి సీట్లు

≫ సీట్లు ఉండగా అన్ని భర్తీ చేసామన్నారు. బిఫార్మశీలో 8 విశ్వవిద్యాలయాల కళాశాలల్లో 476 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయ్యాయన్నారు. 115 ప్రైవేటు కళాశాలల్లో 8288 సీట్లు ఉండగా 8,147 పూర్తి చేసామన్నారు. ఫార్మాడీ కోర్సులలో రెండు విశ్వవిద్యాలయ కళాశాలల్లో 59సీట్లు, 63 ప్రైవేటు కళాశాలల్లో 1448 సీట్లు ఉండగా అన్ని భర్తీ అయినట్లు తెలిపారు. సీట్లు పొందిన వారు ఈ నెల 21వ తేదీ లోపుగా ఆయా కళాశాలల్లో రిపోర్టు చేయాలని తెలిపారు.

## ఉపాధి హామీ నిధులు దారి మళ్లింపు

≫ వెల్లడించారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని అనడం తప్పని, ఇస్తున్న నిధులకు కేంద్రానికి లెక్కలు చెప్పకపోవడమే కాకుండా, ఆ నిధులను దారి మళ్ళిస్తున్నారని దగ్గుబాటి ఆరోపించారు. రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యేక రహదారిని నిర్మిస్తోందని ఆమె వివరించారు. అలాగే కావలి, సీతారాంపురానికి కూడా జాతీయ రహదారిగా మార్చి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. జలవనరుల శాఖను గాలికొదిలేసిందని అందుకు నిదర్శనం సోమశిల, కండలేరు కాలువ కింద ఉన్న వరిసాగు చేసే పొలాలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందడం లేదన్నారు. కనీసం ఆ కాలువల్లో ఉన్న గుఱ్ఱపు డెక్కను కూడా తొలగించకపోవడం చూస్తూంటే జలవనరుల శాఖ ఉందో లేదో కూడా రైతులకు అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో వారు కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా కేంద్రం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తూ, ఆ నిధులను వైసీపీ నేతలు దోచేస్తున్నారని పురంధ్రీశ్వరి వెల్లడించారు. దోపిడీలను ప్రశ్నిస్తే కక్షపూరిత రాజకీయాలను చేస్తూ అసభ్యపదజాలంతో మాట్లాడుతున్న తీరు అసహ్యం కలిగిస్తోందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను మేము ప్రశ్నిస్తే బీజేపీ మరోపార్టీకి మద్దతు ఇస్తుందంటూ ప్రతి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కేంద్రం అందించిన ఉపాధి హామీ నిధులు ఏమౌతున్నాయో అర్థం కావడం లేదన్నారు. పంచాయతీలకు నిధులను విడుదల చేయకుండా సర్పంచులను దిష్టిబొమ్మలా చేసేరారన్నారు. దీంతో గ్రామాల అభివృద్ధి అటకెక్కిందని దగ్గుబాటి మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిపేందుకే తాను ఈ పర్యటన వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు, దోపిడీలను ప్రజలకు తెలియచేస్తూ బీజేపీబలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఆ సమావేశంలో నేతలు వాకాటి నారాయణరెడ్డి, శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి, సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, పుట్టేటి సురేంద్రరెడ్డి, గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కర్నాట ఆంజనేయరెడ్డి, చిలక ప్రవీణ్, కందుకూరి సత్యనారాయణ, గడ్డం విజయకుమార్, కందికట్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 18-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
పంచమి ఉ.9.18, ఉత్తరాషాఢ
రా.12.06, వ.ఉ.8.53-10.25,
2) రా.3.53-5.24,
దు.ఉ.6.13-6.58, విశాఖ కార్తె
శుభసమయం ఉ.7.40-8.05
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూలపడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** వేదాంతధోరణిని కనబరుస్తారు. ప్రత్యర్థులను పరాజయం పాలు చేస్తారు.

**మిథునం:** ఇష్టంలేని అంశాలపట్ల అంటి ముట్టనట్లు వ్యవహరిస్తారు. ముఖ్యమైన పత్రాలు చేతికందుతాయి.

**కర్కాటకం:** నేర్పును కనబరుస్తారు. నేల విడిచి సాము చేయరు. భూమిని మించిన ఓర్పును కనబరుస్తారు.

**సింహం:** ఆత్మసాక్షికి విరుద్ధంగా వ్యవహరించవలసి వచ్చినప్పటికీ పరిస్థితులకు లొంగరు.

**కన్య:** ప్రయోజనాలకు ముప్పువాటిల్లకుండా జాగ్రత్త పడతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**తుల:** ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. నలుగురిలోనూ ఆకర్షణ బిందువుగా నిలుస్తారు.

**వృశ్చికం:** అనుకూలమైన బదిలీకోసం చేసే ప్రయత్నాల్లో సానుకూలత కనబడుతుంది.

**ధనుస్సు:** అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కీలక వ్యవహారాలలో ఆచితూచి వ్యవహరిస్తారు.

**మకరం:** విద్యార్థినీ విద్యార్థులకు అనుకూలం. క్రయవిక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** మనీ రొటేషన్స్ స్కీమ్‌లు, లక్కీడ్రాలు అమితంగా ఆకర్షిస్తాయి. ఆరోగ్యం సాధారణం.

**మీనం:** స్వల్పకాలిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన ఉద్యోగ అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కాళహస్తి ఆలయ ఇన్‌చార్జిగా కనకదుర్గమ్మ ఇఓ

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్త ప్రతినిధి:** దేవాదాయ,ధర్మాదాయ శాఖ అనుహ్యా బదిలీలను నిర్వహిస్తుంది. ఇటీవల కాళహస్తి ఇవోను బదిలీ చేసింది. ఆయన స్థానంలో నిన్న ఈవోగా వెళ్ళిన అజాద్‌ను దేవాదాయ శాఖలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఆయన స్థానంలో విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ కార్య నిర్వహణాధికారి రామారావుకు ఇన్‌చార్జీ బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అన్నవరం ఇన్‌చార్జీ ఇవోగా రామచంద్రమోహన్‌కు అవకాశం కల్పించింది.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 749969
2nd Prize Rs.7000/- 70961
3rd Prize Rs.3500/-
06990 11566 20146 21881 27146
41236 79792 81072 84188 89790
4th Prize Rs.200/-
0872 2048 2085 2704 2870 3093 4937
6404 8496 8657
5th Prize Rs.100/-
2111 4346 6323 7039 8158 8247 8376
8912 9134 9229
6th Prize Rs.50/-
0050 1563 3194 4974 6396 7743 9172
0058 1733 3222 5351 6648 7868 9243
0117 1738 3390 5367 6707 8108 9255
0144 1831 3450 5425 6927 8145 9447
0187 1841 3506 5443 6937 8188 9560
0361 1901 4199 5494 6991 8295 9709
0464 1968 4255 5508 7008 8426 9727
0732 1991 4292 5628 7045 8478 9795
0797 2010 4567 5726 7172 8698 9837
0860 2129 4625 5728 7187 8839 9919
0873 2175 4720 5806 7208 8860
1002 2210 4736 5865 7372 8874
1023 2638 4789 6226 7562 8961
1370 2806 4790 6264 7663 9053
1469 2866 4944 6311 7723 9099

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 347154
2nd Prize Rs.7000/- 38945
3rd Prize Rs.3500/-
13706 19966 36299 43580 49231
54078 75030 83271 91242 91661
4th Prize Rs.200/-
0387 0810 1476 4590 6520 6654 7437
7478 8544 9891
5th Prize Rs.100/-
0069 1338 2244 2777 3263 3686 5313
5382 5993 9347
6th Prize Rs.50/-
0029 1794 2621 3680 5268 7215 8228
0111 1964 2764 3735 5577 7338 8289
0314 2052 2827 4058 5600 7350 8571
0354 2079 2860 4070 5755 7410 9039
0476 2164 2996 4072 6388 7520 9111
0744 2164 3001 4090 6637 7562 9356
0745 2205 3241 4180 6698 7612 9395
0768 2254 3278 4201 6761 7674 9413
1044 2279 3289 4418 6971 7712 9508
1197 2339 3318 4429 7051 7827 9538
1232 2349 3352 4573 7082 7934
1256 2351 3376 4583 7085 7944
1327 2413 3560 4596 7179 8120
1331 2533 3587 4861 7194 8131
1518 2548 3604 5072 7203 8134

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 584936
2nd Prize Rs.7000/- 26805
3rd Prize Rs.3500/-
13407 19033 21580 43691 49837
63861 76195 77278 95763 96934
4th Prize Rs.200/-
0467 1428 3287 5257 7416 7512 7848
8068 9131 9591
5th Prize Rs.100/-
0189 1076 2035 5881 6245 6623 7023
7730 8366 9794
6th Prize Rs.50/-
0102 1275 2561 4036 5297 7229 9001
0197 1388 2664 4039 5355 7258 9129
0350 1560 2802 4076 5441 7611 9171
0451 1595 2837 4282 5829 7785 9400
0469 1860 2941 4372 6120 7831 9407
0528 1939 3059 4544 6162 7862 9555
0544 1981 3177 4599 6237 7941 9614
0570 2044 3395 4635 6338 7956 9807
0654 2130 3505 4777 6350 8085 9864
0711 2203 3721 4794 6693 8262
0831 2207 3821 4835 6932 8272
0868 2271 3905 5012 7113 8448
0890 2350 3982 5156 7176 8686
1185 2510 3984 5280 7222 8943

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 636174
2nd Prize Rs.7000/- 10696
3rd Prize Rs.3500/-
05760 12902 34242 43731 55064
69341 86193 92687 95047 95850
4th Prize Rs.200/-
1410 1835 1850 2358 3859 5913 6036
7438 8263 8368
5th Prize Rs.100/-
0656 1415 2268 2853 4453 5728 6478
6573 8396 8885
6th Prize Rs.50/-
0021 1663 2889 4588 5517 7196 8478
0118 1700 3054 4894 5894 7374 8600
0128 1838 3126 4943 6157 7448 8815
0314 1829 3158 4953 6197 7542 8918
0330 1871 3517 4984 6257 7690 8997
0483 1977 3627 5246 6259 7738 9067
0689 2054 3637 5301 6311 7811 9138
0881 2353 3672 5318 6367 7892 9759
1203 2413 3732 5331 6526 7963 9890
1221 2509 3814 5334 6599 7966 9996
1252 2557 3915 5351 6755 8074
1335 2625 3979 5386 6883 8124
1358 2856 4095 5413 7018 8280
1480 2858 4392 5459 7073 8303
1499 2880 4509 5504 7155 8348

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 459191
2nd Prize Rs.7000/- 02265
3rd Prize Rs.3500/-
00598 17901 34214 46273 50972
52489 69413 72354 81268 96473
4th Prize Rs.200/-
0146 0169 0912 1445 3440 4814 4927
7882 8187 8369
5th Prize Rs.100/-
0765 1691 1815 3903 4907 4937 7279
8013 8542 8815
6th Prize Rs.50/-
0013 1781 3033 4548 6192 8069 9435
0050 1982 3076 4720 6292 8110 9529
0078 2020 3099 4722 6428 8137 9615
0160 2108 3222 4919 6531 8270 9619
0347 2124 3380 5178 6777 8358 9624
0471 2133 3588 5192 6793 8383 9628
0529 2228 3785 5344 6863 8408 9657
0786 2416 3906 5350 6979 8460 9828
0843 2654 3963 5360 7203 8719 9851
0922 2739 4053 5482 7267 8999 9892
1145 2740 4063 5550 7289 9101
1423 2824 4081 5556 7442 9208
1639 2835 4179 5614 7496 9214
1646 2836 4298 5715 7609 9260
1747 2915 4310 6072 7629 9333

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 292692
2nd Prize Rs.7000/- 05659
3rd Prize Rs.3500/-
13780 15253 16152 21044 47413
62493 70189 70800 74023 94699
4th Prize Rs.200/-
0299 1252 2904 5341 5472 6438 6761
6901 6940 7611
5th Prize Rs.100/-
1211 1309 2335 2965 4266 7453 7831
7992 8477 8843
6th Prize Rs.50/-
0145 1322 3117 4279 6380 7968 8905
0271 1366 3130 4308 6898 7970 9031
0396 1578 3173 4337 6913 8125 9269
0545 1651 3247 4470 6991 8127 9389
0575 1718 3284 4582 7018 8211 9593
0664 1835 3469 4938 7193 8242 9809
0676 2158 3613 5034 7220 8299 9835
0786 2448 3648 5273 7223 8400 9871
0834 2644 3786 5551 7419 8415 9897
0930 2669 3803 5563 7462 8427 9979
1043 2806 3830 5633 7531 8576
1098 2843 3945 5725 7774 8589
1155 2853 4013 5855 7785 8673
1260 2882 4129 5880 7814 8821
1269 2886 4241 6298 7925 8835

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 883938
2nd Prize Rs.7000/- 23754
3rd Prize Rs.3500/-
04855 30685 38486 40438 60840
62670 68125 85204 97368 99718
4th Prize Rs.200/-
0142 2401 2742 3117 6015 6875 8562
8719 8974 9421
5th Prize Rs.100/-
2453 2842 2979 3169 3575 5473 5822
7493 8149 9941
6th Prize Rs.50/-
0119 1246 2455 3984 4838 6690 8469
0231 1293 2548 4004 4894 6975 8513
0241 1295 2553 4247 5103 7124 8586
0363 1677 2564 4264 5122 7144 9022
0364 1765 2614 4402 5265 7202 9084
0397 1793 2663 4418 5474 7296 9125
0605 1798 2770 4505 5506 7328 9239
0687 1809 2921 4578 5565 7849 9455
0728 1824 3157 4603 5946 7857 9584
0754 1828 3192 4625 5954 7873 9958
0838 1841 3223 4676 5983 7886
0876 1920 3298 4698 6047 8062
0945 1973 3308 4733 6187 8066
1069 2133 3333 4736 6284 8084
1163 2155 3386 4827 6508 8132

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 276717
2nd Prize Rs.7000/- 03356
3rd Prize Rs.3500/-
00614 05873 19330 41612 42995
69143 71997 92762 97195 98949
4th Prize Rs.200/-
0964 1461 3437 4025 5681 6445 8513
8909 9284 9608
5th Prize Rs.100/-
0344 2321 5567 6274 8534 8743 9350
9659 9953 9974
6th Prize Rs.50/-
0393 1602 3443 4542 5523 7457 8800
0478 1890 3463 4594 5674 7462 8915
0826 1989 3546 4749 5693 7488 9026
0882 2093 3630 4777 5771 7548 9208
0960 2185 3702 4954 5800 7703 9211
0963 2249 3843 4963 6092 7730 9221
1011 2269 3860 4985 6541 7774 9343
1063 2326 3941 5071 6572 7906 9725
1099 2377 3956 5093 6680 8098 9808
1145 2392 4083 5191 6697 8170 9932
1160 2545 4125 5194 6862 8191
1256 2559 4190 5200 6939 8245
1374 2818 4209 5218 7224 8349
1488 2976 4287 5229 7294 8472
1561 3333 4397 5320 7349 8483

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 678234
2nd Prize Rs.7000/- 59612
3rd Prize Rs.3500/-
13188 18939 28976 42812 43133
45038 51385 74474 86334 95037
4th Prize Rs.200/-
0701 2002 2704 3104 4044 4886 6491
8247 8974 9101
5th Prize Rs.100/-
0134 1101 1219 2505 3824 4217 4771
6894 8098 9294
6th Prize Rs.50/-
0585 1793 2896 4430 6431 7815 8898
0681 1835 2908 4530 6514 7862 8995
0723 1909 2975 4602 6783 7935 8997
0941 2188 3295 4677 6875 7986 9322
1016 2194 3587 4875 6880 8140 9377
1128 2206 3834 4906 6975 8175 9500
1131 2456 3843 4971 7169 8242 9571
1164 2497 3927 5255 7190 8251 9651
1213 2576 3944 5262 7209 8316 9838
1320 2691 4002 5434 7219 8345 9933
1365 2692 4072 5509 7243 8543
1384 2729 4200 5927 7302 8679
1537 2776 4314 5967 7379 8775
1558 2847 4338 6002 7486 8801
1564 2892 4385 6282 7563 8882

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 184957
2nd Prize Rs.7000/- 43826
3rd Prize Rs.3500/-
14499 18439 19441 22735 48801
53126 55215 77663 83273 94619
4th Prize Rs.200/-
0600 0866 1826 2056 2716 3909 5717
8239 8344 9334
5th Prize Rs.100/-
0974 2988 3309 4933 4959 4972 7143
8109 8611 9242
6th Prize Rs.50/-
0136 1689 2946 4560 6038 7473 8913
0178 1943 3030 4692 6070 7503 8916
0242 2109 3100 4809 6184 7682 8993
0700 2264 3120 4858 6211 7698 9038
0791 2383 3311 4926 6527 7766 9091
0832 2486 3535 4984 6556 8012 9254
0852 2671 3576 5046 6574 8052 9305
0905 2692 3814 5155 6627 8061 9375
0996 2761 3979 5200 6628 8214 9802
1318 2765 4032 5254 6664 8358 9998
1479 2819 4085 5433 6702 8587
1616 2837 4232 5531 6884 8667
1638 2860 4369 5626 7090 8772
1680 2861 4452 5756 7358 8811
1682 2865 4491 5941 7364 8884

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 347948
2nd Prize Rs.7000/- 69179
3rd Prize Rs.3500/-
18390 21963 37485 44882 57583
63549 64893 80756 83905 96456
4th Prize Rs.200/-
1418 2763 3121 5080 5484 6992 7532
9264 9281 9644
5th Prize Rs.100/-
0814 1161 1424 2067 2221 2522 5508
5852 7651 8606
6th Prize Rs.50/-
0021 1713 3034 4643 6916 8126 9544
0102 1746 3054 5011 6919 8149 9593
0242 1767 3143 5172 6931 8189 9649
0281 1814 3299 5312 7136 8195 9672
0468 1819 3430 5766 7265 8202 9742
0509 1920 3581 6091 7390 8287 9906
0577 2174 3590 6108 7522 8521 9932
0768 2176 3639 6125 7564 8554 9972
0898 2253 3663 6248 7713 8620 9976
1046 2433 3680 6286 7725 8629 9997
1064 2438 3813 6367 7914 8750
1391 2508 4008 6524 7928 8838
1427 2777 4102 6713 7974 9019
1555 2873 4455 6738 8028 9109
1593 2999 4491 6841 8067 9523

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 479873
2nd Prize Rs.7000/- 13185
3rd Prize Rs.3500/-
15684 25860 32953 37864 58906
68967 72246 87342 97481 99567
4th Prize Rs.200/-
2155 2628 4101 4331 5447 6384 7918
8413 8955 9171
5th Prize Rs.100/-
0149 1752 1777 1948 2810 4803 6516
7260 7619 8680
6th Prize Rs.50/-
0154 1351 3014 4266 5979 7765 9128
0410 1575 3052 4308 6179 7811 9146
0516 1596 3135 4447 6741 7909 9205
0592 1603 3308 4511 6827 8285 9234
0605 1682 3508 4664 6895 8327 9401
0693 1756 3618 4722 6966 8349 9465
0708 1884 3656 4725 7042 8489 9681
0749 2097 3693 4842 7248 8545 9812
0819 2125 3733 4896 7305 8665 9862
1064 2192 3817 4990 7314 8744 9870
1125 2411 3907 5264 7333 8924
1139 2414 3980 5285 7392 8925
1155 2469 4114 5505 7432 9030
1246 2658 4127 5760 7435 9039
1327 2727 4202 5773 7678 9079

# ఆ ధైర్యం సిఐడికి ఉందా?



- దేశంలోనే ధనికుడైన సిఎంగా జగన్ ఎలా నిలిచారో నిజాలు నిగ్గుతేల్చాలి
- రాష్ట్రప్రజల ముందు వాస్తవాలు బయటపెట్టాలి
- ప్రతిపక్షాలపై వైఎస్సార్సీ తప్పుడు ప్రచారం
- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమ ధ్వజం

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లుగా స్కిల్ డెవలప్‌మెంట్ కేసును విచారిస్తున్న సిఐడి చివరకు ఏమీ తేల్చుకోలేక తెదేపా అందిన విరాళాల సొమ్ములో బొక్కలు వెతికే పనిలో పడిందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఎద్దేవాచేశారు. పార్టీకి వచ్చే విరాళాలు వివరాలు ఇవ్వాలని టిడిపి కార్యాలయానికి నోటీసులిచ్చి నట్టే, వివిధ మార్గాల్లో వైకాపాకు వస్తున్న డబ్బుల వివరాలు ఇవ్వాలని అడిగే ధైర్యం సిఐడికి ఉందా? అని ప్రశ్నించారు.. జగన్‌రెడ్డి దేశంలోనే ధనికుడైన సిఎంగా ఎలా నిలిచారో నిజాలు నిగ్గుతేల్చి ప్రజల ముందు వాస్తవాలు ఉంచే ధైర్యం సిఐడికి ఉందా అని ప్రశ్నించారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఉమా మీడియాతోమాట్లాడారు.. జగన్ అవినీతి పత్రికలో తప్పుడు రాతలతో ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్ష నేతల్ని తప్పుడు మనుషులుగా చిత్రీకరిస్తున్నారని పేర్కొన్నారు. ఒకఅబద్ధాన్ని వందసార్లు చెప్పి నిజం చేయాలనే జగన్‌రెడ్డి,వైకాపా ఆలోచనా విధానాన్ని వారి సొంత పత్రి తూచా తప్పకుండా పాటిస్తోందని అన్నారు మరోపక్క సిఐడి విభాగం జగన్ రాజకీయ కక్షసాధింపు కోసం పనిచేసే సంస్థగా దిగజారిపోయిందని ఉమా పేర్కొన్నారు. సిఐడి విభాగం మొన్ననే టిడిపి జాతీయ కార్యాలయానికి నోటీసులు పంపిందని, ఆ నోటీసులో సిఐడి తమకు సంబంధంలేని తాము అడకూడని వివరాలు అడిగిందన్నారు. తెదేపాకు వచ్చే విరాళాల వివరాలు, ఆదాయ వ్యయాలకు సంబంధించిన సమాచారానిన నిబంధల ప్రకారం ఎప్పటికపుడు ఎన్నికల కమిషన్‌కు అందిస్తోందన్నారు. తమ పార్టీ ఎన్నికల కమీషన్‌కు ఇచ్చే వివరాలు, వాస్తవాలు కళ్లముందు కన్పిస్తున్నా కూడా, జగన్‌రెడ్డి అవినీతి పత్రిక కావాలనే తెలుగుదేశంపై బురద జల్లుతోందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన కోట్లాది రూపాయల్ని హవాలా ద్వారా టిడిపి దారిమళ్లించిందని తప్పుడు ప్రచారంచేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నరేళ్ల 8 నెలలు అవుతోందని, ఇప్పటికీ వాస్తవాలు కనిపెట్టకుండా తప్పుడు ప్రచారం చేస్తారా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పైనా అవినీతికి పాల్పడలేదని తెలియటంతో చివరకు తెదేపాకు ప్రజల నుంచి వచ్చే విరాళాల సొమ్ముని అవినీతిసొమ్ముగా చూపేందుకు పడరాని పాట్లు పడుతున్నారని అన్నారు. తెదేపాకు వచ్చి విరాళాల విరాలు ఎన్నికల కమిషన్‌కు అందించినట్టే నేడు ప్రజల ముందు పెడుతున్నామని తెలిపారు. 2014-15లో సభ్యత్వాల ద్వారా టిడిపికి వచ్చిన విరాళం రూ.53 కోట్లు, సభ్యత్వం పొందిన వారు 52, 94,247 మం ది ఉన్నా ర న్నారు. 2015-16ఆలో ఆన్‌లైన్‌ద్వారా సభ్యత్వం తీసుకునే అవకాశం కల్పిస్తే 1,15,477 మంది సభ్యత్వం పొందా రన్నారు. 20 16-17లో 60,75,031 వ ం ది సభ్య త్వా లు పొందా ర న్నారు. రెండు తెలుగు రాష్ట్రాల కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి సభ్యత్వాలు నమోదు చేశారన్నారు. 2016 -17లో సభ్యత్వాల ద్వారా తెలుగుదేశానికి వచ్చిన సొమ్ము అంతా 1300 బ్యాంకు బ్రాంచ్‌ల ద్వారా వచ్చిందన్నారు. తెలు గు దేశం పార్టీ కి వచ్చే ప్రతి రూ పాయి , ఖర్చుపెట్టే ప్రతిపైసాకి లెక్క ఉంటుందన్నారు. జగన్‌రెడ్డి లాగా లక్షల కోట్ల ప్రజల సొమ్ముకొట్టేసి, హవాలా మార్గాల్లో విదేశాలకు తరలించి, ఆ సొమ్ముతో ఎన్నికల్లో గెలవాలనే దుర్మార్గపు ఆలోచనలు టిడిపి చేయదని అన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు, నేతల ద్వారా వచ్చే విరాళా సొమ్మేకాదు.. కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చుపెట్టామో కూడా చెప్పామన్నారు.కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.100 కోట్ల వరకు బీమా సొమ్ముకింద అందించామని, అదే తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి అని అన్నారు. జగన్‌రెడ్డి అక్రమార్జన, అతని ఆస్తులు, వైకాపాకు వస్తున్న విరాళాలకు సంబంధించిన వివరాలు నిగ్గేతేల్చి ప్రజలముందు ఉంచే ధైర్యం సిఐడికి,ఆయన పత్రికు ఉందా? అని నిలదీశారు. టిడిపి బాధ్యతగల రాజకీయపార్టీగా ఎప్పటికపుడు ఎన్నికల కమిషన్‌కు, ఇన్‌కంటాక్స్‌కు వివరాలు సమర్పిస్తోందని తెలిపారు.

## ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే నరేంద్రపై అక్రమ కేసులు: అచ్చెన్నాయుడు విమర్శ

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా కాంటే వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల జాబితా ఎక్కువగా ఉందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. నాలుగున్నరేళ్లుగా టిడిపి నేతలపై వందలాది అక్రమ కేసులు పెట్టి ఏం సాధించారని అని అన్నారు.. ఇంకా కేసులు పెట్టి ఏం చేస్తారంటూ నిలదీశారు.. పాడిరైతుల ప్రగతికి కృషిచేసే నరేంద్ర రైతులపైనే దాడి చేయించారంటే ప్రజలు నమ్ముతారా? అని ప్రశ్నించారు. సంగం డెయిరీని ఆక్రమించు కోవాలని ప్రభుత్వం విశ్వప్రయత్నం చేసిం దన్నారు. అది ఫలించకపోవటంతోనే దింపుడు కళ్లం ఆశలా రైతులతో అక్రమ కేసులు పెట్టిస్తున్నారని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

## టిడిపి-జనసేన ఆధ్వర్యంలో నేడు, రేపు రోడ్లపై నిరసనలు

**అమరావతి, నవంబర్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో ఈనెల 18, 19 తేదీల్లో పార్టీల శ్రేణులు రోడ్లపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.. ఈకార్యక్రమంలో టిడిపి-జనసేన శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇరుపార్టీలు పిలుపునిచ్చాయి.

# తిరుమల సమాచారం

## పుష్పయాగానికి నేడు అంకురార్పణ - రేపు పుష్పయాగం, ఆర్జిత సేవలు రద్దు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మయలప్పస్వామికి ఆదివారం (రేపు)మధ్యాహ్నం పుష్పయాగమహోత్సవం జరగనుంది. ఇందుకు నేటి (శనివారం)రాత్రి అంకురార్పణ నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలు అనంతరం దేవదేవుడు శ్రీనివాసుడి ఉత్సవమూర్తులకు పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీ. 19వతేదీ ఉదయం ఆలయంలో మూలవిరాట్టుకు రెండవ అర్చన,రెండవ గంట,నైవేద్యం అనంతరం ఉత్స వర్లను సంపంగి ప్రదక్షిణలోని కల్యాణోత్స వమండపంకు వేంచేపు చేసి అక్కడ పాలు,పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం,పసుపు తదితర సుగంధద్రవ్యాలతో స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు పలు రకాల సువాసనల పుష్పాలు, పత్రాలతో వేడుకగా శాస్త్రోక్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం స్వామివారు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఆదివారం ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం రద్దయ్యాయి.

## 2024 జనవరి 14 నుండి 22వరకు హనుమాన్ చాలీసా నామ కోటి పారాయణ మహాయజ్ఞం - ముక్కామల మఠం పీఠాధిపతి స్వామిశ్రీధరశర్మ



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థంవిశ్వశాంతి కోరుతూ 2024 జనవరి 14 నుండి 22వరకు హనుమాన్ చాలీసా నామ కోటి పారాయణ మహాయజ్ఞం సంకల్పం చేపట్టినట్లు ముక్కామల మఠం పీఠాధిపతి స్వామిశ్రీధరశర్మ తెలిపారు. ఇందుకు టిటిడి సహకారం కూడా అందిస్తుండటం శుభకర మన్నారు. తిరుమల అంజనాద్రిపై ఆంజనేయుడు జన్మించాడని పురాణాల ద్వారా ప్రజలకు మరింత విస్తృతంగా తెలియజేసే కార్యక్రమాలు చేపడతామన్నారు. నామ కోటి పారాయణ మహాయజ్ఞం సంకల్పంవ్రతం విజయవంతం కావాలని కోరుతూ కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం నాగులచవితి పర్వదినం సందర్భంగా దర్శించు కుని ఆశీస్సులందుకోవడం జరిగిం దన్నారు. తనతో బాటు ఆర్ఎస్ఎస్ ప్రతినిధి సీతారా మాంజనేయులు, విహెచ్‌పి ప్రతినిధి రాఘ వులు సహకారం మరింతగా విజయ వంతంగా ఉంటుం దన్నారు. త్వరలోనే మహా యజ్ఞం కరపత్రాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఇటీవలే దివ్యదీపావళి పేరుతో అయోధ్యలో 24లక్షల దీపాలు వెలిగించడం జరిగిందన్నారు. హిందూ సనాతన ధర్మప్రచారంలో ఇదోక భాగమన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ముగ్గురూ కలసి శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం ఇరువురు న్యాయ మూర్తులు కుటుంబంతో కలసి దర్శించు కున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెవి విశ్వనాధన్, మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ డి.వెంకటరమణ ఉదయం వేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందు కున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నాగులచవితి పర్వదినాన పెద్దశేషునిపై శ్రీమన్నారాయణుడు



**తిరుమల,నవంబర్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో దీపావళి పర్వదినం తరువాత నాల్గవరోజు విశేషమైన నాగులచవితి పర్వదినాన ...శుక్రవారం సాయంత్రం మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగారు. దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలం కృతుడ్నిచేసి మాఢవీధుల్లో ఊరేగించారు. చల్లటిగాలులు వింజామరలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, విఎస్ఒ నందకిశోర్, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఒక దొంగకి టిటిడి పగ్గాలా?

## ధర్మారెడ్డి ఛాలెంజ్‌ని స్వీకరిస్తున్నా - ఆనం వెంకటరమణారెడ్డి



**నెల్లూరు నవంబర్ 17, ప్రభాతవార్త-వైద్యం** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి ఒక దొంగని అలాంటి వ్యక్తికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే ఆయనని ఆ పదవి నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశాడు.. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ చల్లా కొండయ్య కమిషన్ నిర్ణ యాలను ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమో దించిందని, రాజశేఖర్‌రెడ్డి సీం అయిన తరువాత టైటిఫిల్‌లో ధర్మారెడ్డి వోఎస్‌డిగా నియమితులై య్యారన్నారు. జగన్ సీఎం అయిన తరువాత కొత్తపోస్టు సృష్టించి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా నియమించారని తెలిపారు. వైఎస్ కుటుంబం కోసం డిల్లీలో చక్రం తిప్పే ధర్మారెడ్డికి తిరుమలలో ఉద్యోగం ఇచ్చారని విమర్శించాడు. 1987 చట్ట ప్రకారం ఈవో, జేఈవో ఉండగా అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీస్‌ను ఎలా నియ మిస్తారని ఆయన ప్రశ్నించాడు. దీనికి అసెంబ్లీ ఆమోదం ఉందాని, లేదు కాబట్టే ఆయన ఒక డమ్మీ అని వ్యాఖ్యానించాడు. రక్షణశాఖ ఎస్టేట్ ఆఫీస్ అయిన ధర్మారెడ్డి తనస్థాయి ప్రిన్సిపల్ సెక్రెటరీ అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తహశీల్దారు, ఆర్డీవోగా కూడా పనిచేయని ధర్మారెడ్డికి అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేసే అర్హత లేదన్నారు. రూ.4వేల కోట్లు ఉన్న టీటీడీకి తిరుమల బడ్జెట్‌కు ఇండియన్ అడిట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా అధికారిగా చంద్రబాబు వేశారని, ఐఏఎస్ అధికారి ఉంటే దేవస్థానం డబ్బులు దొంగిలించడానికి వీలుండదు కాబట్టి ఒక చార్టెడ్ అకౌంట్‌గా ఉన్న ఆఫీస్‌ను ఛీఫ్ అకౌంట్ ఆఫీసర్ గా నియమించారని ఆయన పేర్కొన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో ధర్మారెడ్డికి సంబంధం ఉందని వెంకటరమణారెడ్డి ఆరో పించారు. స్వయాన వివేకా కూతురే ఆ విషయం వెల్లడించిందన్నారు. సెంట్రల్ సర్వీసెస్‌లో ఉన్న ధర్మారెడ్డికి డిల్లీలో వైఎస్ అవినాష్‌రెడ్డి ఇంట్లో ఏమి పనని ఆయన ప్రశ్నించాడు. ప్లేస్ ఎప్పుడైనా ఎక్కడైనా ధర్మారెడ్డి చేసిన ఛాలెంజ్‌కి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు. త్వరలో వీఆర్ఎస్ తీసుకుని ధర్మారెడ్డి నంద్యాల ఎంపి స్థానం నుండి బరిలో నిలుస్తానని మండిపడ్డాడు. వెంకటేశ్వరస్వామిని చూసి ప్రేమతో కానుకలు చెల్లిస్తుంటే తనను చూసి పెట్టుబడులు వస్తు న్నాయి అని అనడం సిగ్గుచేటన్నారు. నాలుగేళ్ళలో రూ.16వేలకోట్లు ఇష్టానుసారం చెక్కులు రాసుకున్నారని ఆనం ఆరోపించాడు. ప్రతి లెక్క తేల్చుతామని, చంద్రబాబు తిరుమల కోసం నిబద్ధతతో పనిచేశారని గుర్తుచేశారు. తిరుమలలో జరుగుతున్న ఆర్థిక లావాదేవీలపై విచారణ జరగాలని డిల్లీలో జగన్‌కి బ్రోకర్ పనిచేస్తున్న ధర్మారెడ్డిని వెంటనే ఆ పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశాడు. ఈ సమా వేశంలో ఆయనతోపాటు సికిందర్‌రెడ్డి ఉన్నారు.



## 'జగన్మోహనం అభివృద్ధి పథం'లో ఏపి పుస్తకావిష్కరణ

**సచివాలయం,నవంబర్ 17,ప్రభాతవార్త :** జగన్మోహనం అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ పుస్తకాన్ని శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ మంత్రి చాంబర్‌లో మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆవిష్కరించారు.అతిపిన్న వయస్సులో ముఖ్యమంత్రిగా ఏపిలో పేదరిక నిర్మూలన,విద్య,వైద్యం సంక్షేమం కార్యక్రమాలపై ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు మైండ్ పవర్‌లో ప్రపంచ రికార్డు గ్రహీత తాడికొండ వేణుగోపాలరెడ్డి రచించటంపై అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శవంతంగా ఉండడం ఇలాంటి విషయాలు భావితరాలకు తెలియజేయడం మంచిదని వివరించారు.

## దేవుని దర్శనానికి వచ్చా రాజకీయాలు మాట్లాడను - మంత్రి అంబటి



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్రజలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. తన వారితో కలసి అంబటి శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించు కున్నారు. కానుకలు సమర్పించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమలలో దేవుని చెంత రాజకీయాలు పై ఎలాంటి వ్యాఖ్యలు చేయనని, మాట్లాడనని చెప్పారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల అదాలత్

**సచివాలయం,నవంబర్ 17,ప్రభాతవార్త :** నేడు రాయపూడిలోని విద్యుత్ భవన్ నందు విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఆర్‌డిఎ సర్కిల్ ఎస్ఇ పి.విజయ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి విజయవాడ సిఆర్‌జెఎఫ్ ఛైర్మన్ రిటైర్డు జడ్జి ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ ముఖ్యఅతిధిగా హాజరవుతున్నట్లు ఎస్ఈ తెలిపారు.మరి ముఖ్యంగా వినియోగదారులకు విద్యుత్ వినియోగం, ఇబ్బందులు పరిష్కారాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కావున విజయవాడ సర్కిల్ పరిధిలోని వినియోగ దారులు పాల్గొని తమ ఫిర్యాదులు నమోదు చేసుకొని పరిష్కారాలు పొందవచ్చని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. నేడు అనగా ఉదయం నుండి సాయంత్రం వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# ముదిరిన మూఢనమ్మకం

- ప్రాతివత్యం నిరూపణ కోసం మరిగే నూనెలో చెయ్యి పెట్టాలని హుకుం
- సమాచారం తెలిసి అడ్డుకొన్న అధికారులు
- చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలో సంఘటన



మహిళ ప్రాతివత్యం నిరూపించుకోవడానికి మట్టి కుండలో సలసల కాగుతున్న నూనె.

**చిత్తూరు(పూతలపట్టు), నవంబర్ 17 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనేపల్లి ఎస్టీ కాలనీలో మూఢనమ్మకం జడలు విప్పి నాట్యం చేసింది. ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగి మనిషి అంతరిక్షం వైపు దూసుకెళ్తున్నప్పటికీ కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ మూఢ అచారాలతో పంచాయతీలు చేసి బాధితులకు కఠిన శిక్షలు అమలు చేస్తుండటం ఆందోళన కల్గిస్తుంది. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనేపల్లి ఎస్టీ కాలనీలో గంగయ్య(52), గంగమ్మ(47)లు భార్యభర్తలు. గత కొంతకాలంగా గంగయ్యకు భార్య గంగమ్మపై అనుమానం ఏర్పడింది. భార్య గంగమ్మపై అనుమానం ఏర్పడటంతో తరచు భర్త గంగయ్య ఆమెను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో తమ కాలనీలో ప్రాతివత్య నిరూపణ కోసం అనాది నుండి ఒక ఆచారం వుండటంతో అది అమలు చేసి గంగమ్మ ప్రాతివత్యం నిరూపించుకోవాలని గ్రామ పెద్దలు నిర్ణయించారు. ఆ ఆచారం ప్రకారం సరికొత్త కుండ తీసుకొని దానికి కుంకుమ పూసి పూలు చుట్టి పాత్రలో నూనె పోసి ఆ నూనెను పొయ్యి మీద పెట్టి సలసల మరగించారు. ఆపై మరిగిన నూనెలో గంగమ్మ చేతులు వుంచి ప్రాతివత్యం నిరూపించుకోవాలని ఆజ్ఞాపించారు. ఈ మేరకు మరిగిన నూనెలో చెయి పెట్టిన అనతరం ఎలాంటి గాయాలు ఏర్పడకపోతే ప్రాతివత్యం నిరూపణ అయినట్లు, గాయాలు ఏర్పడితే ప్రాతివత్యం లేనట్లు అక్కడి మూఢనమ్మకం. అప్పటికే భార్య గంగమ్మ తన ప్రాతివత్యంను నిరూపించడానికి మరిగిన నూనెలో చేతులు పెట్టడానికి సిద్ధమైంది. ఈ పరిస్థితుల్లో తేనేపల్లి ఎస్టీ కాలనీలో ఇలాంటి సంఘటన జరుగుతున్నట్లు అధికారులకు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి హుటాహుటిగా బయలుదేరి వెళ్ళారు. అధికారులు సంఘటనా స్థలంకు వెళ్ళే సమయానికి భార్య గంగమ్మ గ్రామస్తుల ఎదుట తన ప్రాతివత్యం నిరూపించడానికి మరిగిన నూనెలో చేతులు పెట్టడానికి సిద్ధమైంది. అప్పటికే అక్కడికి చేరుకొన్న ఎంపిడిఓ గౌరి ఈ ఘటనను అడ్డుకొని గంగమ్మ మరిగే నూనెలో చేతులు పెట్టకుండా చేశారు. ఈ ఘటనపై పంచాయతీ చేసిన పెద్దలపై ఎంపిడిఓ విరుచుకుపడ్డారు.

## తిరుమలలో రాజకీయాలు మాట్లాడను - మాజీ మంత్రి సుజనాచౌదరి



**తిరుమల,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు గురించి తాను ఎలాంటి వ్యాఖ్యలు చేయనని, తిరుమలలో రాజకీయం మాట్లాడనని బిజెపి మాజీ కేంద్రమంత్రి సుజనాచౌదరి అన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నానన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.

## షణ్ముఖా..వేలాయుధా! నేడు సుబ్రహ్మణ్యషష్ఠి

**శ్రీకాళహస్తి, నవంబర్ 17 ప్రభాతవార్త** మురుగా..షణ్ముఖా..వేలాయుధా..వడివేలా..అప్పనే..కార్తీకేయ..చెంగల్వరాయ..తిరుత్తణి వాసా..హరోంహరా ఇవన్నీ సుబ్రహ్మణ్యస్వామిని భక్తులుపిలిచే పేర్లు. ప్రతి ఏడాది ఆడికృత్తిక మహోత్సవాలను ఎంతో అంగరంగవైభవంగా నిర్వహి స్తుంటారు. ఈనేపధ్యంలో ప్రసిద్దపుణ్య క్షేత్రమైన తిరుత్తణితో పాటు, సుబ్రహ్మణ్యస్వామి వెలసిన ఆలయాల్లో ప్రత్యేకపూజలు, వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే శనివారం(నేడు) సుబ్రహ్మణ్యషష్ఠి దీన్నే స్కంధ షష్ఠి అని కూడా అంటారు. సుబ్రహ్మణ్య స్వామి జన్మవృత్తాంతం ఒఅద్భుతఘట్టం. తారకా సురుడు మహారాక్షసుడు. ముల్లోకాలతో పాటు వాటిని ఏలే ఆదిశులను ముప్పతిప్పలు పెడుతుంటాడు. బ్రహ్మదేవుడిని మెప్పించి, పరమశివుడి వీర్యోద్భవుడి చేతిలో తప్ప తమకు మరెవరితోను చావులేదన్న వరం పొందుతాడు. పరమేశ్వరుడు ఐహిక వాంఛలకు అతీతుడు. అంటివాడు..రమించడం ఏమిటి, స్ఖలించడం ఏమిటి అది సాధ్యపడనంతకాలం తన మరణమూ అసాధ్యమేనని తారకాసురుడు అనుకుంటాడు. దేవతలు మాత్రం ఎన్నిరోజులు తాము తారకాసురుడి హింసను భరిస్తామని ఆవేదన చెందుతామని శివునికి మొరపెట్టు కుంటామని వెళ్లారు. అప్పటికి స్వామి.. పార్వతీదేవితో ప్రణయలాస్యంలో ఉన్నాడు. స్వామివారి నుంచి వెలువడిన తేజస్సు అమ్మవారిలో విలీనం కావడానికి సిద్ధం అవుతుండడంతో దేవతల రాకతో శివలాస్యం ఆగిపోయింది. తేజో ప్రస్థానమూ ఆగిపోయింది. దీంతో అమ్మవారు పార్వతీదేవికి తీవ్ర కోపం వచ్చింది. మా ఇద్దరికీ ఆటంకం కలిగించారు కాబట్టి మీకూ సంతానభాగ్యం ఉండదు..గాక అంటూ దేవతల్ని శపించింది. మరి, ఆ తేజోరాశి పరిస్థితి ఏమిటి? అగ్నిదేవుడు ఎంతోకాలం భరించలేకపోయాడు. భూమాత తట్టుకోలేక పోయింది. గంగాదేవి కూడా తన వల్లకాదంటూ కైలాసంలోని శరవణము అనే రెల్లుపొదల తటాకంలో వదిలిపెట్టింది. మార్గశిర శుద్ధషష్ఠి నాడు..అందులోంచి ఓబాలుడు ఉద్భవించాడు. శరవణ తటాకంలో పుట్టాడు కాబట్టి, శరవణభవుడన్న పేరొచ్చింది.

## దివ్యరథంపై పద్మావతి దేవేరి - సకలదేవతా పరివారాలతో విహారం

**తిరుపతి,,నవంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుచానూరులో వేంకటేశ్వరుని దేవేరి పద్మావతిదేవికిజరుగుతున్న కార్తీక బ్రహ్మో త్సవాల్లో శుక్రవారం ఉదయం దివ్యరథంపై భక్తులను కటాక్షించారు.ఎనిమిదవ రోజు రథోత్సవం కన్నుల పండువగా జరిగింది.ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత పద్మావతి అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయం ముందుకు వేంచేపు చేశారు. ఇక్కడ వేద మంత్రోచ్చరణల నడుమ అమ్మవారిని బంగారు గొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింప జేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయ నాలుగుమాఢవీధుల్లో సాగింది.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.36/VMC/CDB/2023-24, Dt: 17-11-2023
GGMP, Roads, Drains, Steps, RCC, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Roofing Sewerage Line, UGD, Community Halls, Wall, Culverts, Slabs, Toilets, Greenery, RFP for Appointment of Agency/Company for O & M of Public Toilets and Community Toilets in Different places (30 Nos) (offline) (Total 87 works) - Est Amount 11301.52 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in. Offline tender can be seen @ http://www.ourvmc.org/engg/gentenders.asp
Sd/- For COMMISSIONER

వార్త

ప్రకృతిని కాపీ కొట్టే రచయిత ఉత్తమ రచనను ఉత్పత్తి చేయలేడు.

-రేనాల్డ్స్

# యువజన సంక్షేమమా! సంక్షోభమా?

చదువుసంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో? ఏది చెడో? గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందించాలి. అందుకు విద్యా బోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. అందుకే గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు. ఇతర విద్యార్థులతోపాటు వారు కలిసిమెలిసి చదువుకునేవారు. సాధ్యమైనంతవరకు వారు రాజబిడ్డలని, రాజరిక ప్రభావం వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకునేవారు. మన పురాణ ఇతిహాసాలను గమనించినా రాజపుత్రులందరూ విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు వెళ్లినవారే. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన విద్యావిధానంలో కూడా సమగ్రమైన మార్పులు వచ్చాయి. కానీ విద్యాబోధన వసతులు, పరిసరాల్లో మాత్రం వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉంది. అది రానురాను పెరిగిపోతున్నది. లక్ష్మీపుత్రులు చదువుకునే విద్యాలయాలు వేరు, నిరుపేదల పిల్లలు అభ్యసించే బోధనాలయాలు వేరు. ఈ రెండుచోట్ల పరిసరాల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లోని విద్యాలయాలు వక్రమార్గాలు పట్టడానికి అనేక అవకాశాలు కన్పిస్తున్నాయి. అందుకే ఎంతోమంది యువకులు పెడమార్గం పడుతున్నారు. ముఖ్యంగా పాశ్చాత్య మోజు లోపడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను మన సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననే కలవరం కలగక తప్పదు. దేశవ్యాప్తంగా పరిశీలించినా రోడ్లపై విద్యార్థులు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలతో దాడులు చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. కత్తిపోట్లకు కూడా వెనుకాడడం లేదు. ఇదంతా టీవీల్లో చూస్తుంటే మన సమాజం ఎటువైపుపోతున్నది? ఎటు దారితీస్తున్నది? అన్న ప్రశ్న ఉదయించకతప్పదు. వెలుగు చూసిన సంఘటనలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ఆ చర్యలు కూడా ఈ సంస్కృతిని ఆపలేకపోతున్నాయి. ఇక మత్తులో కొందరు యువతీయువకులు చేస్తున్న విన్యాసాలు జుగుప్సాకరంగా మారుతున్నాయి. రేవ్‌పార్టీల పేరుతో జరుగుతున్న ఈ తతంగం పోలీసులకు తెలియందికాదు. అప్పుడప్పుడు పోలీసుల దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. కేసులు, అరెస్టులు జరుగుతూనే ఉన్నాయి. అయినా ఇవేమీ ఆగడం లేదు. ముఖ్యంగా రేవ్ పార్టీల్లో నృత్యాలపేరుతో వేసే వెకిలి చేష్టలు వెర్రితలలు వేస్తున్న విషసంస్కృతి పరాకాష్టగా చెప్పొచ్చు. నగరాల్లో ముఖ్యంగా హైదరాబాద్ లాంటి రాజధాని కేంద్రాల్లో బైక్ రేసులకు అంతే లేకుండాపోతున్నది. ఇందులో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అవి ప్రమాదాలుగా సృష్టించి కేసులు మూసివేయించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. యువతే జాతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి భవిష్యత్ నిర్ణేతలు. యువజనుల శక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ యువత దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు యువజన సంక్షేమం కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. మరొకపక్క యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులేకాదు ఉన్నత చదువులు అభ్యసించినవారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాల్లో ఉన్న యువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లోని యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకొని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేట్ పూర్తి చేసి గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీలుగా వెళ్లలేక పరిస్థితుల ప్రభావంతో ఒకవేళ వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. పనిచేసే శక్తి ఉంది. కొద్దోగొప్పో మేధశక్తిఉంది. పనిచేయాలనే ఉత్సాహం, తపన ఉంది. సంఘంలో తమకు ఒక గౌరవం సంపాదించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక మార్గాలు కానరాక నిరుత్సాహంతో, అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇక మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు ఉపాధికోసం స్వదేశాన్ని వదిలి విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో చదువుకున్నామనే విషయం తెలిసి కూడా యువతరం ఏదోరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ సేవలు అందించేందుకు ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్లుతున్నవారిలో మనదేశం నుంచి వెళుతున్నవారే అధిక శాతంలో ఉన్నారు. అందులోనూ తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఇక యువజన సంక్షేమం కోసం పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాయి. ముఖ్యంగా రాజకీయజోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం అంటూ ఈ పథకాలకు తూట్లుపొడుస్తున్నాయి. ఫలితంగా నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరకుండా డబ్బు పలుకుబడి ఉన్నవారికో లేక కొందరు రాజకీయ నాయకుల అనుచరులకో ఇవి చేరడంతో యువజనుల్లో అసంతృప్తి పెరిగిపోతున్నది. ఈ నిరాశానిస్పృహల్లో పడిన యువకులు ఇతర మార్గాలవైపు అడుగులు వేస్తున్నారు. సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువకులే అసంతృప్తి, ఆవేదన, పగ, ద్వేషంతో రగిలిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి. ఇందుకు ప్రధానంగా పాలకుల వైఖరిలో మార్పురావాలి.

# 'ఇసి'ని ఉత్సవ విగ్రహాంగా మార్చొద్దు

**ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకుఅతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది.**

దామెర్ల సాయిబాబ

ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి. ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకపాత్ర వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌పై ఉంచారు. అలాంటి ఎన్నికల కమిషన్ (ఇసి)ను నిర్వీర్యం చేసేందుకు ఒక వ్యూహం ప్రకారం ప్రయత్నాలు ఏనాటి నుంచో జరుగుతున్నాయి. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు ఇసి తమ చెప్పుచేతల్లో పనిచేసేవిధంగా ఉండాలనే ధ్యేయంతో ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉన్నారు. సాధ్యమైనంతవరకు తమకు విధేయులుగా, తమ మాటను ఆదేశంగా భావించి తూ.చ తప్పకుండా అమలు చేసే అధికారులను ఎన్నికల కమిషన్‌లో నియమించేందుకు ప్రయత్నాలు ఏనాటి నుంచో ఆరంభమైనాయి. అధికారంలో ఉన్న పెద్దలు సిబిఐ, ఐటి, లాంటి దర్యాప్తు సంస్థలను తమ పనిముట్లుగా మార్చుకొనేందుకు వెనుకాడని కేంద్రపెద్దలు ఇసిని అదే మార్గంలో నడిపించేందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతూనేఉన్నారు. ఈ యేడాది మళ్లీ అలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెప్పొచ్చు. ఇప్పటికే భారత్‌లో ఎన్నికలు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బడిత గల వారిదే బర్రెఅన్నట్లు ఎన్ని అడ్డదారులు తొక్కిఅయినా అధికారం దక్కించుకోవాలని ఆరాటపడేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఫలితంగా అధికారం, పదవులు, డబ్బున్నవారి గుత్తసొత్తుగా మారిపోతున్నాయి. దీంతో ఎన్నికల్లో అక్రమాలకు అదుపు లేకుండాపోతున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో అవీఇవి కాకపోతే భయపెట్టో, బతిమాలో ప్రలోభపెట్టో ఏదోరకంగా ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నారు. అసలు రాజకీయమే జీవనంగా సాగించే నాయకులు కరవైపోయారు. తమ ఆస్తులను కాపాడుకొనేందుకో, వ్యాపారాలను విస్తరించేందుకో, సంఘంలో గౌరవప్రతిష్టలుంటాయని భావనతో ఇలా రకరకాల ఆలోచనలు, ప్రణాళికలతో రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. పదవుల కొనుగోళ్లకు కోట్లాది రూపాయలు వెచ్చించడానికి వెనుకాడడం లేదు. అలాంటి వారికి కొన్ని సందర్భాల్లో పార్టీలు కూడా రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి. ఆర్థికబలం లేని వారికి ఆ ఛాయలకు వెళ్లే పరిస్థితులు కన్పించడం లేదు. ఒక పక్క కులరహిత సమాజాన్ని నిర్మిద్దామని పెద్దపెద్ద ఉపన్యాసాలు ఇచ్చే పార్టీనేతలు టిక్కెట్లు ఇచ్చేటప్పుడు మాత్రం ఆయా ప్రాంతాల్లో ఉన్న కులబలమెంత? ఏమేరకు నిధులు సమీకరించగలుగుతారు? ఆర్థిక స్తోమత ఎంత? అంగబలమెంత? తదితర వివరాలు సమగ్రంగా సేకరించివాటి ఆధారంగానే టిక్కెట్లు ఇస్తున్నారు. కప్పదాట్లకు అదుపే లేకుండాపోతున్నది. అధికారం, పదవులు లక్ష్యంగా ఫిరాయింపులు జరిగిపోతున్నాయి. మొన్న ఆ మధ్య ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో తెలంగాణలో ఏకంగా స్వామిజీలు కూడా పాల్గొన్నట్టు ఆరోపణలు ప్రజాస్వామ్యవాదులను విస్తుపోయేలా చేస్తున్నాయి. ఫలితంగా రాజకీయ రూపురేఖలే మారిపోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో వెదజల్లుతున్న డబ్బు, ఏరులాపారిస్తున్న మద్యం, కానుకలకు అంతేలేకుండా పోతున్నది. పట్టుబడుతున్నది కూడా తక్కువేమీ కాదు. మొన్న అక్టోబరు నాటికే ఐదురాష్ట్రాల్లో 1,021 కోట్ల రూపాయల విలువైనమద్యం, మాదకద్రవ్యాలు, బంగారం, వెండి, అక్రమ నగదు పట్టుబడినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ బుధవారం ప్రకటించారు. 2021లో ఈ ఐదురాష్ట్రాల్లో రూ.322 కోట్లు, 2022లో రూ. 347 కోట్లు పట్టుబడ్డాయి. ఈసారి ఇప్పటికే మూడింతలు పెరిగిపోయాయి. మొన్న మంగళ, బుధవారాల్లో హైదరాబాద్‌లో జరిగిన తనిఖీల్లో ఒకేచోట ఐదున్నర కోట్లకుపైగా పట్టుబడింది. ఇప్పటికే తెలంగాణలో రూ.577 కోట్లకు చేరిందని ఎలక్షన్ కమిషనర్ ప్రకటించింది. ఎక్కడ ఎన్నికలు ఎప్పుడు జరిగినా, ఎంతపెద్ద ఎత్తున డబ్బులు వెచ్చిస్తున్నారో, మద్యం ఏమేరకు అందిస్తున్నారో బహిరంగ రహస్యమే. మద్యంసేవించి వాహనం నడిపితే కేసులు, శిక్షలు, మత్తులో ఆఫీసులకు వస్తే నేరం, కానీ మద్యం పీకలవరకు తాగి తూలుతూ పోలింగ్ బూత్‌లోకి వచ్చి ఎవరికి ఓటు వేస్తున్నాడో తెలియని మత్తులో అక్కడే పడిపోయినా నేరం కాదు. మద్యం సేవించి పూర్తి మైకంలో ఉన్న వ్యక్తులను పోలింగ్ బూత్‌ల్లోకి

**ఒక్క మాట**


ఎందుకు నిషేధించలేకపోతున్నారు? ఇక నేరచరితులు రాజకీయాల్లో ప్రవేశించడంతో హింసకు హద్దే లేకుండాపోతున్నది. అది క్రమేణా పెరిగిపోతున్నది. ప్రజాస్వామ్యానికి ప్రాణపదమైన ఎన్నికల్లో అక్రమాలు జరగకుండా ఆపలేరా? స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేసే వాతావరణం కల్పించలేరా? మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా చట్టాలు లేవా? అధికారులు లేరా? అయినా ఇంత బాహాటంగా ఎందుకు జరుగుతున్నాయి. తదితర ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పడం కష్టతరంగా మారింది. చట్టాలు లేకకాదు, చట్టాలున్నాయి. అధికారులున్నారు. ఎన్నికల విధానంలో సంస్కరణలు తీసుకురావాలని చట్టాలకు మరింత పదునుపెట్టాలనే డిమాండ్ చాలా కాలంగానే ఉంది. అయితే ఉన్న చట్టాలను ఏమేరకు త్రికరణశుద్ధిగా అమలు చేస్తున్నారు? అనే ప్రశ్న ఉదయించకతప్పదు. వాస్తవంగా పరిశీలిస్తే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు మన రాజ్యాంగ నిర్మాతలు ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. 1952 నుంచి లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభ ఎన్నికలు ఆ ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలోనే, పర్యవేక్షణలోనే జరుగుతున్నాయి. ఎలా ప్రచారం చేయాలి? ఎంత డబ్బు ఖర్చు పెట్టాలి? సభలు, సమావేశాలు ఏ సమయం వరకు నిర్వహించుకోవచ్చు? ఎన్ని వాహనాలు వాడాలి? తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనతో ఎన్నికల నియమావళిని రూపొందించారు. ఆ నియమావళి ప్రకారం ప్రస్తుతం నియోజకవర్గంలో అభ్యర్థి మొత్తం ఖర్చు నలభైలక్షల రూపాయలకు మించకూడదు. ఇలాంటి నిబంధనలు ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్కొక్క నియోజకవర్గంలో వందలాది కోట్ల రూపాయలు గుమ్మరిస్తున్నారు. ఇది బహిరంగరహస్యమే. వాస్తవంగా ఈ నియమావళి, నిబంధనలు చాలా కాలంపాటు ఫైళ్లల్లోనే నిద్రపుచ్చారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు టి.ఎన్ శేషన్ నియామకం జరిగిన తర్వాత ఎలక్షన్ కమిషన్‌కు గతంలో ఎప్పుడూ లేని ప్రాధాన్యత, గుర్తింపు లభించింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎన్నికల కమిషన్ ఒకటుందని, దానికి నియమావళి, నిబంధనలున్నాయని సాధారణ పౌరులకు అప్పుడే తెలిసింది. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నీతినిజాయితీతో వ్యవహరిస్తే ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చేసి చూపించారు. 1990 డిసెంబరు నుంచి 1996 డిసెంబరు వరకు సిఇసి పదవిలో ఉన్న శేషన్ ఎన్నికల నిర్వహణలో పెనుమార్పులు చూపించారు. ఇసి స్వయం ప్రతిపత్తి, సమగ్రతను నిలబెట్టారు. కొమ్ములు తిరిగిన నాయకులకు కూడా చెమటలు పట్టించారు. కొందరి నాయకులకు పగటిపూటే కలలు తెప్పించారు. చివరకు కరెంటు స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా, మైకుల్లో ఇష్టానుసారంగా ప్రచారం చేయాలనుకున్నా వెనుకాముందు ఆలోచించే పరిస్థితులు తెప్పించారు. తప్పుచేస్తే ఏమూలనుంచో కనిపెట్టి చర్యలకు ఒడిగడుతారోననే భయం అభ్యర్థుల్లోనే కాదు వారిని బలపరుస్తున్న అనుచరులకు కూడా నెలకొనే పరిస్థితులు తీసుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ ఏమాత్రం వ్యవహరించినా చర్యలు తీసుకోవడానికి ఆనాడు ఇదే అధికార గణం ఏమాత్రం వెనుకంజ వేయలేదు. అందుకే ఏకసభ్య కమిషన్‌గా ఉన్న ఇసిని త్రిసభ్య కమిషన్‌గా ఒకవ్యూహం ప్రకారం మార్చారని వాదనను తోసిపుచ్చలేం. గత యేడాది ఎన్నికల కమిషనర్ల ఎంపికకు జాతీయ కొలీజియం అనేవ్యవస్థను నెలకొల్పాలంటూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాలను విచారిస్తూ శేషన్ నిజాయితీని, నిర్భయత్వాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.ఎమ్ జోసెఫ్ ప్రస్తావించారు. రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా నియమ నిబంధనలకు అనుగుణంగా శేషన్ నడుచుకున్నారని, అటువంటి ప్రధాన ఎన్నికల కమిషనర్ మళ్లీ రావాలని ఆయన వ్యాఖ్యానించారు. మళ్లీ ఇప్పుడు తాజాగా కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకాల ఎంపిక కమిటీలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్రమంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ బిల్లును మొన్న ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ ఎన్నికల సంఘం నియామకాల్లో ప్రభుత్వ జోక్యం, పెత్తనాన్ని పెంచి, ఇసిని కీలుబొమ్మలా చేసేందుకు ఉపయోగపడు తుందని వెల్లుబుకే విమర్శలను కొట్టివేయలేం. కేంద్ర పెద్దలు మనస్సుపెట్టి ఆలోచించాలి. రేపు ఈ ప్రభుత్వం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులుగా కేంద్ర మంత్రిని నియమించే ప్రతిపాదన ఏమాత్రం సమంజసం కాదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర వహించాల్సిన ఎన్నికల కమిషన్ విశ్వసనీయత, నిష్పక్షతలపై నీలినీడలు కమ్ముకోవడం ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం. చట్టాలు, సంస్కరణలే కాదు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేసే శేషన్‌లాంటి అధికారులను నియమించినప్పుడే అది సాధ్యమవుతుంది. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతాయి. అప్పుడే ప్రజాస్వామ్యానికి ఓ అర్థం ఉంటుంది. ●

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### పథకాల వల్ల ప్రయోజనం శూన్యం

దసరా పర్వదినం పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ సంస్థ ఆయా తేదీల్లో ఆర్టీసీబస్సుల్లో ప్రయాణించిన ప్రయాణికులకు నగదు బహుమతులంటూ ప్రకటన ఇచ్చింది. సెప్టెంబరులో కూడా ఇలాగే ప్రకటించినా నగదు బహుమతులు ఇంతవరకు అందించలేదు. దీనివల్ల ఆర్టీసీకి వచ్చే అదనపు లాభం ఏమిటో తెలియదు. ఇలాంటి లాటరీలు ప్రవేశపెట్టుటకు బదులు ఆర్టీసీ బస్సులను ప్రయాణఇబ్బందులు ఎదుర్కొంటున్న మారుమూల గ్రామాలకు నడపడానికి కృషి చేస్తే బాగుంటుంది. ఆర్టీసీ సంస్థసేవాభావాన్ని మరిచిపోయిలాభాపేక్షతో కార్పొరేట్ సంస్థగా మారిపోయింది. దీంతో ముఖ్యంగా గ్రామీణ ప్రయాణికులు ప్రైవేట్‌వాహనాల్లో ప్రయాణిస్తూ అధికఛార్జీలు చెల్లిస్తున్నారు. ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ప్రాథమిక బాధ్యతగా భావించాలి. ఇలాంటి లక్కీలాటరీ పథకాలవల్ల ప్రయోజనం ఉండదు.

-జి.అశోక్, గోదూరు, కరీంనగర్‌జిల్లా

### హిందూధర్మంపై డిగ్రీ కోర్సు!

హిందూ ధర్మంపై డిగ్రీకోర్సు ప్రతి విశ్వవిద్యాలయం నెలకొల్పాలి. చాలా ఆసక్తికరమైన విషయాలు హిందూ ధర్మంపై ఉన్నాయి. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం, భారతం, పురాణ ఇతిహాసాలు, సూక్తులు ఇలా హిందూధర్మంపై ఉన్నాయి. వాటిని ఇష్టం అయిన వారికి చేరువ చేయాలి. అలాగే హిందూ ధర్మంపై ప్రొఫెసర్లను అసోసియేట్‌ప్రొఫెసర్లను యూనివర్సిటీ స్థాయిలో నియమించాలి. హిందూధర్మం డిగ్రీ కోర్సు చదివిన వారికే పూజారులుగా, ఆలయ సిబ్బందిగా నియమించాలి. వేషధారణ చేసి కొన్ని శ్లోకాలు కంఠస్తం చేసిన వారికి కాదు.

-వి. కనకమ్మ, విశాఖజిల్లా

### ఎన్నెన్నో ఎన్నికల హామీలు

ఎన్నికల సమయంలో మాత్రమే ఢిల్లీలో ఉండే నాయకులు సైతం గల్లీల్లో గస్తీ గా తిరుగుతూ ఓట్లు అడుగుతున్నారు. ప్రజలు అడిగే పనులకు నాయకులు నీటి మూటల వలె అమలుకాని అసాధ్యం అయ్యే హామీలను కూడా ఇస్తున్నారు. లక్షలు, కోట్ల రూపాయలతో పూర్తి అయ్యే పనులకు కూడా హామీలు ఇస్తూ, ప్రజలను నమ్మిస్తున్నారు. ఎన్నికల తర్వాత ఎవరు అడగరు ఎవరూ కనబడరు. తిరిగి ఐదు సంవత్సరాల తర్వాత మళ్లీ ఇదే హామీల వర్షం. గ్రామాలలో మౌలిక వసతులను కూడా పరిశీలించలేని నాయకులు నానతంటాలు పడుతూ ఓట్ల ఘట్టంపూర్తి చేసుకుంటున్నారు. ఎన్నికలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

రాష్ట్ర ప్రజలు ఆర్టీసీ బస్సు ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. ఆర్టీసీబస్సును కదిలే దేవాలయంలా భావిస్తారు ప్రయాణికులు. ఆర్టీసీల అభివృద్ధికి ప్రజలు ఇచ్చిన సహకారం ఎంతో ఉంది. అయితే రాష్ట్రంలో ప్రభుత్వంతో విలీనంతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులు ఎన్నోహక్కులను కోల్పోయారు. ఉదాహరణకు ఒకవేతన ఒప్పందాన్ని సైతంనష్టపోయారు. రివర్స్ పిఆర్సీ కారణంగా ప్రతిఒక్కరు 20శాతానికిపైగా వేతనాలను కోల్పోయారు. మిగితా ప్రభుత్వ ఉద్యోగులకంటే అనేక పారామీటర్లలోఎంతో ముందడుగులో ఉంటూ, ఆర్టీసీ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమిస్తున్నా బోనస్‌లను ప్రభుత్వం వర్తింపచేయలేదు. విలీనం తర్వాత వెంటనే విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఇప్పటివరకు నెరవేర్చలేదు. నేడు రవాణా రంగంలో యేటా 16 శాతంకొత్త బస్సులు డిమాండ్ పెరుగుతోందని కేంద్రప్రభుత్వ రవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల అంచనా వేసింది. మన రాష్ట్ర ప్రజలకు ఇప్పుడున్న బస్సులు ఏమాత్రం సరిపోవు సరికదా కొత్తగా కనీసం 30వేల బస్సులు అవసరం ఉంది.

-కె.అంజనేయులు, నల్గొండజిల్లా

### వృద్ధులకు మెరుగైన ఆసరా కల్పించాలి

ఐక్యరాజ్యసమితి ఇటీవల విడుదల చేసిన ఒక అధ్యయన నివేదిక ప్రకారం వృద్ధులకు సామాజిక రక్షణపరంగా మనదేశం 92వ స్థానంలో ఉండడం నిజంగా సిగ్గుచేటు. జీవితపు చరమాంకంలో చుట్టుముట్టే అనారోగ్యసమస్యలు, కన్నవారి నిరాదరణ వంటివి వారి జీవన స్థితిగతులను దుర్భరం చేస్తున్నాయి. సొంతంగా పనులు చేసుకోలేని నిస్సహాయస్థితిలో వారు ఇతరులపై ఆధారపడడం తద్వారా వారి చీత్కారాలకు గురవడం బాధాకరం. ఇక గ్రామీణ వృద్ధుల జీవితాలు గాలిలో దీపం చందాన తయారయ్యాయి. వృద్ధులకునిత్యావసరాలు తీరేందుకు ప్రభుత్వ కార్యాలయాలు, బస్, రైల్వే, ఇతర చోట్ల ఉచిత ప్రయాణం, ఉచిత అంబులెన్స్, వైద్యసౌకర్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేయాలి.

-ఎన్.సాయిరాం, నల్గొండ

### కల్తీపాలను అరికట్టాలి

కొందరు వ్యాపారస్తులు కల్తీపాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఈ పాలల్లోప్రమాదకర రసాయనాలు ఉపయోగిస్తున్నారు. ఇందువలన ప్రజలకు నష్టం. అలాగే కల్తీ నూనెలు సరుకులు విక్రయిస్తున్నారు. కొంతమంది వ్యాపారస్తులు స్వలాభాలకొరకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రలోభాలకు ఓటు.. ప్రజాస్వామ్యానికి చేటు!

మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో ఓట్ల పండుగ వచ్చిందంటే ఎక్కడ చూసినా సందడే! ఓటర్లకు ఎక్కడలేని గౌరవ మర్యాదలు ఇస్తారు. ప్రజలు తమనుతాము పాలించుకునే గొప్ప అవకాశం ఒక్క ప్రజాస్వామ్యంలోనే ఉంది. అంతటి శక్తివంతమైన ఓటు అనేఅస్త్రాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలి. లేకుంటే అంతకు మించిన అపరాధం మరొకటి లేదు. ప్రజాస్వామ్యదేశంలో ఇదే అన్ని మతాలసారాంశం. అన్ని వర్గాల ప్రజలు, తమ ప్రార్థనా మందిరాలకు వెళ్లి తమకు, తమ కుటుంబ సభ్యులకో ఉద్యోగాలు రావాలనో, మెరుగైన వైద్యం అందాలనో కష్టాలు తీరాలనో కోరికలు కోరుకుంటారు. ఇవన్నీ సాధించుకోవడానికి లౌకిక రాజ్యంలో ప్రజాస్వామ్యం వ్యవస్థలో బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అందరికి సమాన విలువనిచ్చే 'ఓటు' హక్కును కల్పించారు. దాన్నిసరిగ్గా వాడుకుంటే మంచి నాయకులు అసెంబ్లీకి వెళ్తారు. ప్రజాసమస్యలు పరిష్కరిస్తారు. ఇంత చక్కటి అవకాశం వినియోగించుకోవాలని అన్ని మతగ్రంథాల సారాంశం కూడా. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇన్నాళ్లు కాలు కింద పెట్టని నాయకులు ఎసి గదులు, బంగ్లాలు, అట్టహాసాలు వదిలి గల్లి గల్లి తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లకు దండాలు పెడుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు ఉన్న విలువ అలాంటిది. కానీ కొందరు పోలింగ్ అంటే అయిష్టత చూపుతుంటారు. ఆ రోజు వేతనంతో కూడిన సెలవు దినం కావడంతో ఇంట్లో కాలక్షేపం చేస్తూ ఉంటారు. మరికొందరు యువత ఓటింగ్ కంటే క్రికెట్ ఆటపై ఆసక్తి కనబరుస్తారు. కానీ ఈసారి మాత్రం ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం యువత తక్షణ కర్తవ్యంగా తీసుకోవాలి. ఈ నెల 30వ తేదీన పోలింగ్ రోజు ఎన్ని పనులు ఉన్నా తప్పని సరిగా ముందుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేయాలంటున్నారు. ఎన్నికల సంఘంతోపాటు ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఓటు చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ఒక వైపు రాజకీయ పార్టీలు ఓటర్ను ఎన్నో విధాలుగా ప్రలోభపెట్టి



ఓట్లు పొందడానికి నానా ఎత్తులేస్తుంటారు. ఆ భ్రమలో పడకుండా చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రజాస్వామ్యదేశంలో ప్రతి ఒక్కరిపై ఉంది. అలాగే ఫోర్త్ ఎస్టేట్ ప్రచార, ప్రసార సాధనాలు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా, ఆధునిక టెక్నాలజీలోని సామాజిక మాధ్యమాలతోపాటు ఓటర్లను ప్రలోభ పెట్టడానికి పార్టీలు అనేకమార్గాలు ఎంచుకుంటున్నాయి. వీటి భ్రమలో పడకుండా ఇక్కడే ప్రతిఒక్క ఓటరు చైతన్యంతో ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటి ఓటును తప్పనిసరిగా పోలింగ్ కేంద్రం దాకా వెళ్లి వందశాతం ఓట్లను వేస్తూ ప్రజల అవసరాలు తీర్చే నైతిక విలువలతో కూడిన వ్యక్తులను వారికి నచ్చిన వారికి వేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బోనాలు, బతుకమ్మ, పాటలనుకూడా బాణీలు మార్చి ప్రచారానికి వాడుకుంటున్నారు. ఇలా గ్రామాలు, పట్టణాల్లో మంగళవాయిద్యాలు, డప్పుచప్పుళ్లు, బోనాలు, బతుకమ్మలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కోలాటాల కళారూపాలు ఆటపాటలతో ఆకర్షిస్తూ పార్టీల అధినేతలు బహిరంగసభల్లో జన సమీకరణకు కూడా ఇవి కీలకంగా ఉపయోగపడుతున్నాయి. అలాగే సినిమా మాధ్యమం ప్రజలను అత్యంత ఉత్తేజితపరిచే సాధనం. వీటిలో కూడా సందేశాత్మక చిత్రాలుంటాయి. అందులోని పాత్రలు చెప్పే మాటలు, డైలాగ్స్ తూటాల్లా దూసుకుపోతాయి. అలా కొన్ని చిత్రాలు ఓటు విలువ గురించి ప్రజాస్వామ్య విలువలు మనసుకు హత్తుకునేలా ఉంటాయి. ఎన్నికల్లో విలువలు నిజమైన నాయకుడి వల్ల దేశానికి, సమాజానికి కలిగే ప్రయోజనం ఇలా ఎన్నో సందేశాత్మక చిత్రాలు ప్రజాస్వామ్య విలువలను ప్రతిబింబించేలా వచ్చాయి. రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి అంటే సాంఘిక, ఆర్థిక, సమానత్వం సాధించాలని రాజ్యాంగ లక్ష్యం. రాజకీయ ప్రజాస్వామ్యం సామాన్యులకు అందకపోతే బాధితులు ఈ రాజ్యాంగ వ్యవస్థను కూల్చేస్తారని నవంబర్ 26, 1949న భారత రాజ్యాంగాన్ని పార్లమెంటుకు సమర్పిస్తూ అంబేద్కర్ హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలంటే దానికోసం పోరాడే వారికి చైతన్యవంతులై ఓటు వేసి గెలిపించుకోవాలని సూచించారు. అలా ఈ ఎన్నికల్లో ఓటు విలువని తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా చైతన్యవంతులై ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించుకోవాలి. ●

# జంతు సంరక్షణ మన సామాజిక బాధ్యత

రామకిష్టయ్య సంగనభట్ల

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులుల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18వ తేదీన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణకొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రీయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరకు బరువు ఉంటుంది. సుమారు ఐదు మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటిమీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమతుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్దపులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్ద అన్నిరకాల జంతువులు ఉండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి అయి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మనదేశంలో రాయల్‌బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి ఫెలిడే కుటుంబానికి చెందినది. భారతదేశం ప్రపంచంలోకెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం.



వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో ఎక్కువగా భారతదేశంలోనే ఉన్నాయి. పూర్వకాలంలో పులులు ఎక్కువగా ఉండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరవైంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. పులులను వేటాడటానికి, స్మగ్లింగ్ చేయడానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవిగా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు ఉన్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు ఉన్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయడం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మెడలో వేసుకోవడం రాచరికానికి హోదాగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీద, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయా దేశాల మస్కట్‌లుగా కూడా రూపొందిస్తున్నారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వేటగాళ్ల వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరం లెక్కల ప్రకారం 3,200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్దసైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి ఉంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు. సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నోరకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలనే పులుల సంరక్షణ చాలా అవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి. భారత్, నేపాల్, టర్కీ, భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచవ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులులసంఖ్య 2014నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకుపైగా పెరిగింది. ఎపిలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి. ●

# గాజాలో అల్-షిఫా ఆస్పత్రి కింద
# సొరంగం కనిపెట్టిన ఇజ్రాయెల్ సైన్యం



**గాజా, నవంబరు 17:** గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అల్-షిఫాకింద సొరంగాన్ని కనుగొన్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలను శుక్రవారం విడుదల చేసింది.'ఆస్పత్రిలోని హమాస్ సొరంగం నెట్‌వర్క్‌ను గుర్తించాం' అని ఇజ్రాయెల్ సైన్యం ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ దేశ ప్రత్యేక దళాలు బుధవారం తెల్లవారు జామున తొలిసారి అల్-షిఫా ఆస్పత్రిలో తనిఖీలు చేపట్టాయి. ఆ తర్వాత ఎమ్మారై గదిలో భారీగా ఆయుధాలను గుర్తించాయి. తర్వాత శుక్రవారం సొరంగాన్ని కనుగొన్నారు. ఈ సొరంగం మూతను హమాస్ దళాలు కాంక్రీట్‌తో సీల్ చేసినట్లు ఉంది. దీనికి వెళ్తున్న పైపులు, కేబుల్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు అక్కడ ఆయుధాలు దాచిన ప్రాంతంలో పేలుడు పదార్థాలతో ఓ ఉచ్చును అమర్చిన కారును అడ్డం పెట్టినట్లు తాము గుర్తించామన్నారు. ఇక తమ ఇంజినీర్లు టన్నెల్ నెట్‌వర్క్‌ను బయటపెట్టడానికి తీవ్రంగా యత్నిస్తున్నట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు.

**బందీలను అల్-షిఫాలో ఉంచినట్లు ఆధారాలు : ప్రధాని నెతన్యాహు:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసిన బందీలను అల్-షిఫా ఆస్పత్రిలో ఉంచినట్లు తమ వద్ద బలమైన సంకేతాలున్నాయని ఆ దేశ ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. తమ సైన్యం దానిపై ఆపరేషన్ మొదలుపెట్టడంతో ప్రస్తుతానికి వారిని అక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలించారని పేర్కొన్నారు. కొన్ని రోజుల కిందటి వరకూ హమాస్ అక్కడ కార్యకలాపాలు నిర్వహించిందన్నారు. ఆ వైద్యశాలలోకి తమ దళాలు అడుగుపెట్టడానికి అదే ప్రధాన కారణమని ఆయన అన్నారు. బందీలకు సంబంధించి తమ ప్రభుత్వం వద్ద కీలకమైన నిఘా సమాచారం ఉందని ఆ వివరాలను తాము బహిర్గతం చేయలేమని పేర్కొన్నారు. తమ బలగాలు ఆస్పత్రిలో కచ్చితమైన లక్ష్యాలపైనే దాడులు చేస్తున్నాయని అన్నారు.

హమాస్‌తో కాల్పులు విరమణ ఒప్పందంపై నెతన్యాహు స్పందిస్తూ గ్రౌండ్ ఆపరేషన్ విజయవంతంగా కొనసాగుతోందని, హమాస్ కాల్పుల విరమణ ప్రకటించేలా ఒత్తిడి పెంచుతున్నామని వెల్లడించారు. హమాస్ మొత్తం బందీలను విడుదల చేస్తే గానీ తాము పాలస్తీనా బందీలను విడుదల చేస్తామన్న ప్రచారంపై మాత్రం నెతన్యాహు ఏమీ మాట్లాడలేదు. కేవలం 'రహస్యం' అని మాత్రమే చెప్పారు. పాలస్తీనాలో నాయకత్వ మార్పు అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలస్తీనీయులు వారిని వారు పాలించుకొనే అధికారం ఉంది, కానీ, ఇజ్రాయెలీలను భయపెట్టే అధికారం మాత్రం లేదు. అంటే గాజాను నిస్సైనికీరణ చేయడంతోపాటు, 'డీర్యాడికలైజ్ చేస్తాం' అని నెతన్యాహు స్పష్టం చేశారు.

## పౌర మరణాలను తగ్గించడంలో విఫలమయ్యాం
### ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**టెల్అవీవ్, నవంబరు 17:** హమాస్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ దళాలు గాజాపై విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలోనే యుద్ధంలో పెద్ద ఎత్తున పౌర మరణాలు చోటుచేసుకుంటున్నాయి. సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ పరిణమాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడుతు..తమ సైన్యం గాజాలో పౌరులను రక్షించేందుకు చేయగలిగినదంతా చేస్తోందని తెలిపారు. అయితే.. ప్రాణ నష్టాన్ని తగ్గించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని చెప్పారు. అక్టోబరు 7న హమాస్



చేసిన దాడికి ప్రతీకారంగా వేల మంది పాలస్తీనీయన్లను చంపడం కొత్త తరంలో ద్వేషాన్ని పెంచుతుందా? అని ఓ టివి ఛానెల్ ఇంటర్వ్యూలో అడిగిన ప్రశ్నకు నెతన్యాహూ ఈ మేరకు స్పందించారు. 'పౌర మరణాలు విషాదకరం. వాస్తవానికి ఇలాంటి ఘటనలు సంభవించకూడదు. ఎందుకంటే ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో పౌరులకు ఎటువంటి హాని కలుగకుండా ఉండేందుకుగానూ చేయగలిగినదంతా చేస్తున్నాం. అయితే హమాస్ ఉగ్రవాదులే వారిని ముప్పు ముంగిట ఉంచుతున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. 'పౌర మరణాలను నివారించేందుకు ముందస్తు హెచ్చరికగా కరపత్రాలు చేరవేస్తున్నాం. యుద్ధ క్షేత్రంనుంచి తరలివెళ్లాలని సెల్‌ఫోన్‌ల ద్వారా సమాచారం అందిస్తున్నాం. దీంతోచాలామంది వెళ్లిపోయారు' అని తెలిపారు. ఇటీవల దక్షిణగాజాలోని పౌరులను కూడా స్వీయభద్రతకోసం ఖాళీ చేయాలంటూ ఇజ్రాయెల్ కరపత్రాలను జార విడిచిన విషయం తెలిసిందే. అయితే వారిని ఎక్కడికి తరలివెళ్లాలని సూచించిందో స్పష్టంగా తెలియదు.

యుద్ధం ప్రారంభంలోనూ ఉత్తర గాజాలోని పౌరులను దక్షిణం వైపు వెళ్లమని ఇజ్రాయెల్ సూచించింది. దీంతో లక్షల మంది పాలస్తీనియన్లు తరలివెళ్లారు. అప్పటికే గాజాను దిగ్బంధం చేయడంతో స్థానికంగా మానవతా సంక్షోభం తలెత్తింది. ఆహారం, నిత్యావసరాలు, ఔషధాలు, ఇంధనం తదితరాల కొరతతో గాజావాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆస్పత్రుల్లో పరిస్థితి దిగజారింది. ఇదిలా ఉండగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న భీకర దాడుల్లో ఇప్పటి వరకు 11,500 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు నివేదికలు వస్తున్నాయి.

## సాధారణ పౌరుల మృతిని ఖండించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు 17 :** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ ఖండించారు. శుక్రవారం వాయిస్ ఆఫ్ ది గ్లోబల్ సౌత్ సమ్మిట్‌లో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. సంప్రదింపులు, దౌత్యమార్గాల ద్వారానే సమస్యను పరిష్కరించేందుకు భారత్ ప్రాధాన్యమిస్తుంది. ఇజ్రాయెల్‌పై జరిగిన దాడిని భారత్ ఖండించింది. అదే సమయంలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోవడాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోంది' అని ప్రధాని మోడీ అన్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తలు నెలకొన్నప్పటికీ భారత్ సంయమనంతో వ్యవహరించిందని ప్రధాని గుర్తుచేశారు. 'గ్లోబల్ సౌత్ అనేది 21వ దశాబ్దంలో మారుతున్న ప్రపంచాన్ని ప్రతిబింబించే ప్రత్యేకమైన వేదిక. ఇందులో వందకు పైగా దేశాలున్నాయి. మనందరి ప్రాధాన్యం ఒకటే, దానికోసం మనమంతా ఏకం కావాలి. కన్సల్టేషన్, కమ్యూనికేషన్, కో-ఆపరేషన్, క్రియేటివిటీ, కెపాసిటీ బిల్డింగ్ అనే ఐదు సూత్రాల ఆధారంగా గ్లోబల్ సౌత్ దేశాలు సహకారం అందించుకోవాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక అంతర్జాతీయంగా దక్షిణ ఉతనతర దేశాల మధ్య దూరాన్ని పెంచకూడదు అన్నారు.

## చాముండేశ్వరీ అమ్మవారికి 'గృహాలక్ష్మి' నెలకు రూ.2వేలు జమ

**బెంగళూరు,నవంబరు 17:** కర్ణాటక సర్కారు అర్హులైన మహిళలకు గృహాలక్ష్మి పథకం కింద ప్రతినెలా రూ.2వేలు చొప్పున జమచేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితాలో సాక్ష్యాత్తూ మైసూరు చాముండేశ్వరీ అమ్మవారు కూడా ఉండనున్నారు. మహిళా శక్తికి ప్రతీక అయిన చాముండేశ్వరీ దేవికి నెలకు 2వేల చొప్పున ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ఎమ్మెల్సీ, పార్టీ మీడియా విభాగం అధ్యక్షుడు దినేశ్ గోలిగౌడ శుక్రవారం వెల్లడించారు. గృహలక్ష్మి పథకం కింద అమ్మవారికి నెల నెలా డబ్బులు ఇవ్వాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు తాను లేఖరాసినట్లు దినేశ్ పేర్కొన్నారు. నా లేఖకు డిప్యూటీ సిఎం తక్షణమే స్పందించారు. ప్రతినెలా చాముండేశ్వరీ దేవీ ఆలయ బ్యాంకు ఖాతాకు రూ.2000 లు జమచేయాలని మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్‌ను ఆదేశించారు. అని ఎమ్మెల్యే దినేశ్ ఓ ప్రకనటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిపైన లబ్ధిదారులకు అందిస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ఇచ్చిన ఈ 'గ్యారెంటీ'కి విశేషస్పందన లభించడంతో ఐదురాష్ట్రాల్లో హస్తంపార్టీ ఇదే గ్యారంటీని తమ ప్రచారాస్త్రంగా మలుచుకుంది. తాము అధికారం లోకి వస్తే దేశవ్యాప్యంగా 'గృహలక్ష్మి'ని అమలు చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు.

## ఉత్తరాఖండ్‌లో లోయలో పడిన ట్యాక్సీ
### 7గురు మృతి, 4గురికి గాయాలు

**డెహ్రాడూన్, నవంబర్ 17:** ఉత్తరాఖండ్‌లో మరో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. జాతీయ రహదారిపై ట్యాక్సీ లోతైన లోయలో పడిపోవడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందారు. నలుగురిని రక్షించి సమీప ఆసుపత్రికి తరలించారు. నైనిటాల్ జిల్లా ఓఖల్‌కండ బ్లాక్‌లోని చీరాఖాన్, రీతాసాహిబ్ మోటార్ రోడ్డులో శుక్రవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. హైవేపై 500 మీటర్ల లోతైన లోయలో టాక్సీ పడిపోవడంతో 7గురు చనిపోయారు.అలాగే నలుగురికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామసభ దాల్కన్య సర్పంచ్ రాజు పనేరు శిబిరం అధౌడ నుంచి హల్ద్వానీ వైపు ఉదయం 8 గంటలకు ఒకలకండ బ్లాక్‌లోని దాల్ కన్య, చిదాఖాన్ సమీపంలో వెళుతున్నాడు. ఆ తర్వాత ఆకస్మాత్తుగా ఎదురుగా బైక్ రావడంతో వాహనం అదుపు తప్పి కాలువలోకి బోల్తా కొట్టింది. టాక్సీలో 11 మంది ప్రయాణించే అవకాశం ఉంది. ప్రమాదంలో వాహనంలో ఉన్న ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి, నలుగురు పరుషులు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం పడిపోయిన శబ్దం విన్న గ్రామస్థులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్రామస్తులు సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులను కూడా పిలిచారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసు బృందం సహాయక చర్యలు చేపట్టింది.

## 'డీప్‌ఫేక్'ఆందోళనకరం: మోడీ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,నవంబరు 17:** సెలబ్రిటీలను భయపెడుతున్న 'డీప్‌ఫేక్'లపై వీడియోలపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించారు.దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న డీప్‌ఫేఖ్ ఫొటోలు, వీడియో సినీతారలు, సెలబ్రిటీలను తీవ్రంగా కలవరపాటుకు గురిచేస్తున్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగాప్రధాని మోడీ స్పందించారు. కృత్రిమ మేధను దుర్వినియోగం చేసి ఇలా డీప్ ఫేక్ వీడియోలు సృష్టించడం సమస్యాత్మకం పెను ఆందోళనకరమన్నారు. ఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని దీనిపై స్పందించారు. 'డీప్‌ఫేక్' వీడియోలు మన వ్యవస్థకు పెనుముప్పుగా మారుతున్నాయి. ఇవి సమాజంలో గందరగోళానికి కారణమవుతున్నాయి. ఇటీవల నేను పాట పాడినట్లుగా ఓ వీడియో వైరల్ అయ్యింది. తెలిసినవాళ్లు కొందరు దాన్ని నాకు ఫార్వర్డ్ చేశారు. ఈ డీప్‌ఫేక్ వీడియోలపై,జర్నలిస్టులు.. ప్రజలు తప్పని సరిగా అవగాహన కల్పించాలి. అభివృద్ధి చెందుత్ను సాంకేతికత వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎలా ఎదుర్కొవాలి, వాటి నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలన్న దానిపై అవగాహన కల్పించాల్లి అని మోడీ వ్యాఖ్యానించారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయినప్పుడు వాటిని ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్‌జీపీటీ బృందాన్ని తాను కోరినట్లు ప్రధాని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇటీవల నటి రష్మికకు చెందిన ఓ డీప్ వీడియో దుమారం రేపింది. ఆ తర్వాత బాలీవుడ్ నటీమణులు కత్రినాకైఫ్, కాజోల్ దీని బారినపడ్డారు. దీంతో ఈ వీడియోలపై నెటిజన్లు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కేంద్రం దీనిపై స్పందిస్తూ.. మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలపై ఎక్స్ (ట్విట్టర్) ఇన్‌స్టా గ్రామ్‌లో, ఫేస్ బుక్ తదితర సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేసింది. మార్ఫింగ్ ఫొటోలపై ఫిర్యాదు అందిన 36 గంటల్లోపు వాటిని తొలగించాలని సామాజిక మాధ్యమాలను ఆదేశించింది. నిబంధనలు



పాటించని సంస్థలపై కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపింది. ఎవరైనా, ఏదైనా కమ్యూనికేషన్ పరికరం లేదా కంప్యూటర్ రిసోర్స్ వినియోగించి వ్యక్తులను మోసం చేస్తే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష రూ. లక్షవరకు జరిమానా పడుతుందని హెచ్చరించింది.

## 18 గంటలు ఎన్‌కౌంటర్..ఐదుగురు ఉగ్రవాదులు హాతం



**శ్రీనగర్,నవంబరు 17:** జమ్మూ-కాశ్మీర్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. జమ్మూ-కశ్మీర్‌లో మరోసారి కాల్పుల మోత మోగింది. ఇక్కడ కుల్గాం జిల్లాలో జిల్లాలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం అయిదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతులను లష్కర్ తోయిబాకు చెందినవారిగా అధికారులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం కుల్గాంలోని సామ్నో ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కిఉన్నారనే సమాచారంతో భద్రతాబలగాలు గురువారంరాత్రి స్థానికంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే ఉగ్రవాదులు కాల్పులుజరపడంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. అయితే చీకటిపడటంతో, పకడ్బందీ నిఘా మధ్య ఆపరేషన్ విరామం ఇచ్చారు. మళ్లీ రెండోరోజు శుక్రవారం తెల్లవారు జామున ఇరుపక్షాల నడుమ కాల్పులు జరిగాయి. మొత్తం 18 గంటలపాటు సాగిన ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు అధికారులు వెల్లడించారు.కాల్పులధాటికి ఉగ్రవాదులు దాక్కుని ఉన్న ఇల్లుమంటల్లో కాలిపోయిందని, దాంతో బయటకు వచ్చినట్లు చెప్పారు. మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దు వెంబడి పూంచ్‌జిల్లాలో అనుమానాస్పద కదలికలు కనిపించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. ఈక్రమంలోనే తనిఖీలు ముమ్మరంచేసింది.అంతకుముందు ఉరీ సెక్టార్‌లో కీలక ఉగ్రవాది,లాంచ్‌కమాండర్ బషీర్ అహ్మద్ మాలిక్‌ను భద్రతాబలగాలు మట్టుబెట్టిన విషయం తెలిసిందే.నియంత్రణరేఖవెంబడి సైన్యం,జమ్మూ-కశ్మీర్ పోలీసులుకలిసి 'ఆపరేషన్ కాళీ'తో చేపట్టిన సంయుక్తచర్యల్లో మాలిక్ సహామరో ఉగ్రవాదిని మటుబెట్టినటు అధికారులు తెలిపారు.

## అహ్మదాబాద్‌కు పోటెత్తిన 'కప్' అభిమానులు
### 300 శాతం పెరిగిన ఫ్లైట్ టిక్కెట్ల రేట్లు

**హైదరాబాద్,నవంబరు 17 ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ ఫైనల్‌పై భారత్ క్రికెట్ ప్రియుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించిన భారత్ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లడంతో క్రికెట్ అభిమానుల ఆనందం కొత్త పుంతలు తొక్కుతోంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఈ నెల 19వ తేదీన ఆస్ట్రేలియాతో జరగనున్న తుది పోరును వీక్షించేందుకు క్రికెట్ లవర్స్ ఎంతో ఆతృతతో ఎదురు చూస్తున్నారు.భారత్, మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసేందుకు తహతహలాడుతున్న సెలబ్రిటీలు, విఐపీలు,ఫ్యాన్స్ భారీగా అహ్మదాబాద్‌కు పోటెత్తుతున్నారు. ప్రేక్షకుల తాడికి పెదరగడంతో అహ్మదాబాద్‌లో ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా ఇక్కడి హోటల్ గదులు, ఫ్లైట్‌లు, నగరంలో ట్రావెల్ టికెట్లకు భారీఎత్తున డిమాండ్ ఏర్పడింది.దీంతో వాటిరేట్లను భారీగా పెంచేశారు. అహ్మదాబాద్‌లో ప్రస్తుతం హోటల్ రూమ్‌లన్నీ బుక్ అయిపోయాయి. అలాగే అహ్మదాబాద్‌కు వెళ్లే విమానాల టికెట్లకు రిజర్వేషన్లు పూర్తి అయ్యాయి. దీంతో బ్లాక్ మార్కెటింగ్ మొదలైంది. సాధారణంగా అహ్మదాబాద్‌లోని బేసిక్ హోటల్ రూమ్ ధర ఒక్కరాత్రికి సుమారు 10వేల రూపాయలు ఉండగా, ఇక, ఫోర్, ఫైవ్ స్టార్ హోటళ్ల ధరలు మాత్రం మామూలుగా లేవు. ఒక్క గదిని అద్దెకు తీసుకోవాలంటే ఒక్క రాత్రికి దాదాపు లక్ష రూపాయల వరకూ చెల్లించాల్సిందే. ఇంకొన్ని లగ్జరీ హోటళ్ల యాజమాన్యాలు అయితే ఒక్కో గదికి 50 వేల రూపాయల నుండి ఏకంగా 2 లక్షల 15 వేల రూపాయల మేరకు ఛార్జ్ చేస్తున్నారు. అయితే అక్టోబరు 15వ తేదీన భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరిగిన సమయంలోనూ అహ్మదాబాద్‌లోని హోటల్ ధరలు విపరీతంగా పెరగ్గా, ఇప్పుడు వాటి కంటే రెట్టింపుగా చేరుకోవడం విశేషం. మరో వైపు అహ్మదాబాద్‌కు విమాన టికెట్ ధరలు కూడా సగటు ప్రయాణికుడిని బెంబేలెత్తిస్తున్నాయి. కొన్ని ఎయిర్‌లైన్లలో టికెట్ ధరలు సుమారు 200 నుండి 300 శాతం వరకూ పెద్ద ఎత్తున పెరిగాయి. ఫ్లైట్ టికెట్ ధర 35వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకూ ఉంది. కాగా మరోవైపు ఫైనల్ మ్యాచ్ కోసం ఈనెల 13వ తేదీన తుది దశ టికెట్ల విక్రయాలు చేపట్టగా క్షణాల్లోనే అమ్ముడయ్యాయి.




## నిజ్జర్ కేసులో భారత్ సహకారంపై దృష్టి: కెనడా

**ఒట్టవా,నవంబరు 17:** ఖలిస్థానీ ఉగ్రవాది హార్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు దర్యాప్తులో భారత్ సహకారం కోసం కృషి చేస్తున్నట్లు కెనడా తెలిపింది. తాజాగా శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ సమావేశంలో కెనడా అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి మేరి ఈ మేరకు వెల్లడించారు.'మా దృష్టి దర్యాప్తుపైనే ఉంది. దానికి సంబంధించి పురోగతి ఉంది. ప్రస్తుతానికి దర్యాప్తు జరిగేలా చూడటంపైనే కెనడా దృష్టి పెట్టింది. కెనడా గడ్డపై కెనడా వాసి హత్యకు గురైతే దర్యాప్తు ఎంత కీలకమో మా ప్రభుత్వం గతంలోనే పేర్కొంది. ఇప్పుడు అది సజావుగా జరిగేటట్లు చూడటమే మా లక్ష్యం. దర్యాప్తు జరుగోతోంది' అని పేర్కొన్నారు. ఇక భారత్‌లో పెట్టుబడులు, వ్యాపారంపై మేరీ స్పందిస్తూ 'కెనడా వాసులు భారత్‌లో వ్యాపారాలు కొనసాగిస్తారు. వాణిజ్య మంత్రిగా మా పౌరులు, సంస్థలు భారతలో పెట్టే పెట్టుబడులు,వ్యాపారాలకు అవసరమైన సదుపాయాలు కల్పించేలా చేయడమే నా విధ్థి అని పేర్కొన్నారు. బుధవారం భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తన యూకే పర్యటనలో భాగంగా మాట్లాడతూ ఉగ్రవాది నిజ్జరన హత్యకేసులో కెనడా ఇంత వరకు ఎటువంటి ఆధారాలను పంచుకోలేదని ప్రకటించారు.

తాజాగా మరోసారి ఆయన స్పందిస్తూ తగిన ఆధారాలను కెనడా సమర్పిస్తే విచారణ జరిపేందుకు సిద్ధమేని పునరుద్ఘాటించారు. బ్రిటన్‌లో ప్రధాని రిషి సునాక్‌తో ఆయన చర్చలు జరిపారు. అనంతరం లండన్ నుంచి బయల్దేరే ముందు విలేకరులతో మాట్లాడడంతో పాటు రాయల్ ఓవర్సీస్ లీగ్ వద్ద ముఖాముఖిలో పాల్గొన్నారు. తమపై ఆరోపణలు చేసిన కెనడా ఎలాంటి ఆధారాలు ఇవ్వలేదన్నారు. 'భారత్ నుంచి ఖలిస్థాన్ విడిపోవడాన్ని ప్రోత్సహించేలా రాజకీయాలలో స్థానం కల్పించారు. వాక్ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు, బాధ్యతలు ఉంటాయి. అవి దుర్వినియోగం అవుతున్నప్పుడు చూస్తూ ఊరుకోవడం తప్పు. దానిపై బ్రిటన్ కూడా అప్రమత్తంగా ఉండాలి. కెనడాలో మా దౌత్యవేత్తల్ని బహిరంగంగా బెదిరించినవారిపై అక్కడి వర్గాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని ఆరోపించారు. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య తర్వాత భారత్-కెనడా సంబంధాలు భాగా దెబ్బతిన్నాయి. భారత్ దాదాపు 40 మంది కెనడా దౌత్యవేత్తలను వెనక్కి పంపించింది. మరో వైపు కెనడాలోని భారత దౌత్యవేత్తలకు తరచూ బెదిరింపులు వస్తున్నాయి.



## చైనాతో వాస్తవంగా విభేదాలున్నాయి: బైడెన్

**వాషింగ్‌టన్, నవంబరు17:** చైనా పలు విషయాల్లో విభేదాలు ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అయిన 24 గంటల తర్వాత ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.పారదర్శకమైన ఆర్థిక సంబంధాల విషంలో బీజింగ్-వాషింగటన్ మధ్య విభేదాలున్నాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ వెల్లడించారు. ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆప రేషన్ సీఈవో సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అమెరికా -చైనా మధ్య పోటీలో బాధ్యాతాయుతంగా వ్యవహరించాలని నేను భావిస్తున్నాను. ప్రపంచం మానుంచి ఆశిస్తున్నదే నేను చేస్తున్నానని హామీ ఇస్తున్నాను. ఎలాంటి కమ్యూనికేషన్ లోపాలు ఉండకూడదనే ఉద్దేశంతో నేను నిన్న జిన్‌పింగ్‌తో భేటీలు అయ్యాను. నేను ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచే ఏ దేశాధినేతతో సమావేశం కానన్నిసార్లు జిన్‌పింగ్‌తో భేటీలు నిర్వహించాను. తాజాగా భేటీకి ముందు దాదాపు 68 గంటలపాటు ప్రైవేటు సమా వేశాలు జరిగాయి. నేను సంక్షోభం కోరుకోవడం లేదని మరోసారి ఆయనకు వెల్లడించాను. ఈ క్రమంలో ఇరు దేశాల సైన్యాల మధ్య కమ్యూనికేషన్‌ను పునరుద్ధరించాం. ఇక పారదర్శక ఆర్థిక విధానాలు, సమాన అవకాశాలున్న ఆర్థిక వేదికలు, మేధో సంపత్తి హక్కుల విషంలో చైనాతో మాకు విభేదాలున్నాయి. బలమైన దౌత్యమార్గాలతో పాటు తెలివైన విధానాలతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నాం'అని పేర్కొన్నారు. ఇక చైనా విషయంలో అమలు చేస్తున్న డీరిస్కింగ్, ప్రత్యామ్నాయాలవైపు మొగ్గ వంటి ఆ దేశంతో ఆర్థిక సంబంధాల నుంచి దూరం కావడం కాదని బైడెన్ వివరించారు. 'మా జాతీయ భద్రతతో రాజీ పడకుండా కొన్ని లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకొంటా. మా విలువలు, ప్రయోజనాలు కాపాడుకొనే విషయంలో బలంగా నిలబడతాం. ఆయన(జిన్‌పింగ్)నాతోఎంతో నిర్మొహమాటంగా ఉన్నారో నేను కూడా అంతే నిర్మొహమాటంగా ఉన్నాను' అని బైడెన్ వెల్లడించారు.నిన్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం జోబైడెన్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు ఓ నియంత అని కరకు వ్యాఖ్యలు చేశారు.అదే సమయంలో బైడెన్ ఎదురుగా కూర్చొన్న అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈ వ్యాఖ్యలతో చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయం ఆయన ముఖకవళికల్లో స్పష్టంగా కనిపించింది. ప్రస్తుతం నెట్టింట ఈ వీడియో వైరల్‌గా మారింది.

## బైడెన్‌ను కలిసిన పీయూష్ గోయెల్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయుష్ గోయల్ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో జరుగుతున్న ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార మండలి శిఖరాగ్ర సదస్సులో బైడెన్‌తో సమావేశమైనట్లు గోయల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో బైడెన్‌తో సంభాషిస్తున్న ఫొటోను షేర్ చేశారు. 'అమెరికా అధ్యక్షుడిని కలవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను' అని మంత్రి ట్వీట్ చేశారు. అనంతరం పర్యావర పరిరక్షణ గురించి పలు అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోడీ ప్రస్తావించిన అంశాలతో అంగీకరిస్తున్నట్లు బైడెన్ తనతో చెప్పారని పీయూష్ గోయల్ తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆమెరికాకు వెళ్లిన పీయూష్ గోయల్ జపాన్ ప్రధాని ఫ్యుమియో కిషిదాతోపాటు పలు దేశాలకు చెందిన మంత్రులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ అయ్యారు. మరోవైపు బ్రిటన్‌తో స్వేచ్ఛ వానిజ్య ఒప్పందంలో మొత్తం 26 అంశాల్లో 20మంది ముగించామని తెలిపారు. అనిశ్చితి నెలకొన్న అంశాలను త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. అదే విధంగా 2023-24 మధ్య కాలంలో రికార్డుస్థాయిలో కొత్త ఆవిష్కరణలకు పేటెంట్‌లు జారీ చేసినట్లు తెలిపారు. దేశ యువత సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఇది గొప్ప పురోగతిగా మంత్రి అభివర్ణించారు.

## ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం
## రిక్టర్ స్కేల్‌పై 6.9గా నమోదు

**మనీలా, నవంబర్ 17:** ఫిలిప్పీన్స్‌లో శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. దక్షిణ ఫిలిప్పీన్స్ మిందానో ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 6.9 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జర్మనీ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది. భూకంప కేంద్రం 10కిలోమీటర్ల లోతులో ఉందని పేర్కొంది. అయితే పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం మాత్రం సునామీ వచ్చే అవకాశం లేదని, భూకంప నష్టం గురించి తక్షణ నివేదికలు అందలేదని చెప్పింది. భూకంపం కారణంగా ప్రాణ, ఆస్తినష్టం గురించి సమాచారం అందాల్సి ఉంది. కొన్ని సెకన్లపాటు భూకంపం కొనసాగిందని, అనంతర ప్రకంపనలు, నష్టం గురించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఫిలిప్పీన్స్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ సిస్మాలజీ ఏజెన్సీ సూచించింది. దక్షిణ కోటాబాటోలోని జనరల్ శాంటోస్ నగరానికి చెందిన రేడియో అనౌన్సర్ లెనీ అరనెగో మాట్లాడుతూ బలమైన భూకంపంతో గోడలు దెబ్బతిన్నాయని, డెస్క్‌లపై నుంచి కొన్ని



కంప్యూటర్‌లు కింద పడిపోయాయని అన్నారు. గోడలకు పగుళ్లు, కంప్యూటర్ల కిందపడటం వంటివి చోటుచేసుకున్నట్లు చెప్పారు. జనరల్ శాంటాస్ సిటీ విమానాశ్రయంలోని ప్రయాణికులను టార్మాక్‌కు తరలించారని భూకంపం సంబవించినప్పుడు మనీలాకు విమానం ఎక్కబోతున్న మైఖేల్ రికాఫోర్ట్ అనే వ్యక్తి తెలిపారు. భూకంప కార్యకలాపాలకు అవకాశం ఉన్న పసిఫిక్ మహాసముద్రం చుట్టూ ప్రదక్షిణ చేసే అగ్నిపర్వతాల బెల్ట్ రింగ్ ఆఫ్ ఫైర్‌పై ఫిలిప్పీన్స్ ఉంది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# స్టాల్స్ సందర్శించిన ముఖ్యమంత్రి



నూజివీడు, నవంబరు17 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నూజివీడు పర్యటనలో భాగంగా శుక్రవారం సభా వేదిక వద్ద పలు అంశాలపై ఏర్పాటు స్టాల్స్ ను సందర్శించారు. ముందుగా జగనన్న భూ హక్కు, భూ సర్వే పై ఏర్పాటు చేసిన స్టాల్ లో రీ సర్వే కి ఉపయోగించే ఆధునిక టెక్నాలజీ తో కూడిన పరికరాలను పరిశీలించి, వివరాలను సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న ఇళ్ళు నిర్మాణాలు, ఎం. .ఐ. జి . లేఔట్ల పై ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించి, జగనన్న ఇళ్ల ప్రగతిని, ఎం. .ఐ. జి . లేఔట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలో గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో జిల్లాలో అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలు, గ్రామ, వార్డ్ సచివాలయ భవనాలు, ఆర్బీకే , వెల్నెస్ సెంటర్ భవనాల నమూనాలతో ఏర్పాటుచేసిన స్టాల్ ని ముఖ్యమంత్రి పరిశీలించారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ కమీషనర్ సిద్ధార్థజైన్, అదనపు సిసిఎల్ ఏ ఇంతియాజ్ ముఖ్యమంత్రికి వివరాలను తెలియజేశారు.

## ఆపన్నులను ఆదుకున్న ముఖ్యమంత్రి

### - 9మంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వెంటనే 9 లక్షల రూపాయలు మంజూరు:



నూజివీడు/ చాట్రాయి నవంబర్, 17 : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మరోసారి తన మానవతను చాటుకున్నారు. నూజివీడులో బహిరంగ సభలో పాల్గొన్న అనంతరం తిరిగి హెలిపాడ్ కు వెళ్లబోతుండగా, అక్యూట్ మైలోడ్ లుకేమియా, మానసిక వికలాంగత్వం పరాప్లేగియా వ్యాధి, కిడ్నీ ట్రాన్స్పాంటేషన్, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పలువురు ముఖ్యమంత్రిని కలిసి తమ దీన పరిస్థితిని తెలియజేసి, తమను ఆదుకోవాలని కోరారు. వారి అనారోగ్య పరిస్థితుల నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి నుండి పూర్తి వివరాలను ముఖ్యమంత్రి వివరంగా అడిగి తెలుసుకున్నారు. రోగుల దీన పరిస్థితిని చూసి చలించిన ముఖ్యమంత్రి వారికి తాను అండగా ఉంటానని చెప్పి, వెంటనే వారికి అవసరమైన ఆర్ధిక సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో, వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగంతో తక్షణమే స్పందించి ఆపన్నులకు ఆర్ధిక సహాయాన్ని అందించారు. లింగపాలెం మండలం బోగొలుకు చెందిన తాడేపల్లి అనితాపాల్ కు, నూజివీడు పట్టణం కొత్తపేట కు చెందిన శీలం నాగమురళీకృష్ణ కు, పెదవేగి మండలం రాయన్నపాలెం కు చెందిన పల్లగాని శ్రీనివాసరావు కు, పెదవేగి మండలం లక్ష్మీపురం కు చెందిన గుడ్ల రంగారావుకు, అగిరిపల్లికి చెందిన సాదం గోపీనాథ్, తూర్పు గోదావరి జిల్లా సమనస గ్రామానికి చెందిన మండా హేమ కు, నూజివీడు మండలం అన్నవరం గ్రామానికి చెందిన మండపాటి రమేష్ కు, పశ్చిమ గోదావరి జిల్లా కొప్పర్రు కు చెందిన బద్ద రత్నకుమారి కి కృష్ణా జిల్లా మర్లపాలెం గ్రామానికి చెందిన పెదగామల్ల కృపారాణి కి లక్ష రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు, వారి సమక్షంలో వ్యాధిగ్రస్తులకు ఆర్ధిక సహాయం చెక్కులను జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి , నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అందజేశారు. ఏలూరు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని, తాడేపల్లి క్యాంపు కార్యాలయం చేరుకునే సమయంలోనే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జిల్లా యంత్రాంగం లబ్దిదారులకు అందించడం విశేషం. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ట, తహసీల్దార్ యల్లారావు పాల్గొన్నారు.

## టెన్నిస్ క్రీడా అంతర్జాతీయంగా గొప్ప పేరు పొందింది

### కొవ్వలి టెన్నిస్ పోటీలు ప్రారంభించిన ముదునూరి



నరసాపురం ప్రభాతవార్త : మానసిక వికాసంతో పాటు శారీరక దారుఢ్యంను క్రీడల వల్ల పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కొవ్వలి ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ నరసాపురం 2023 ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలను ప్రసాదరాజు ప్రారంభించి మాట్లాడారు. నరసాపురం టెన్నిస్ టోర్నమెంట్ అంటే గుర్తుకు వచ్చేది యం.వీ.రావు ఎన్వీ రావు అని, ఆయన దేశవ్యాప్తంగా టెన్నిస్ పోటీలకు మంచి గుర్తింపు తీసుకు వచ్చారని అన్నారు. ప్రతి ఏటా అయిస్టా ఆధ్వర్యంలో జాతీయ టెన్నిస్ పోటీలు విజయవంతంగా నిర్వహిస్తున్న వారు అభినందనీయులు అని అన్నారు. గతంలో యం.వీ రావు, చిన రెడ్డప్ప ధవేజి లు ఆర్థికంగా టెన్నిస్ పోటీలకు దాతృత్వాన్ని చాటారని, ఇపుడు ఈ టెన్నిస్ పోటీలకు కొవ్వలి రామ్మోహన్ నాయుడు ప్రోత్సాహం అందించడం అభినందనీయం అన్నారు. ఇటువంటి క్రీడలు ఇక్కడే కాకుండా వై యన్ కళాశాల తదితర ప్రాంతాలలో నిర్వహించేందుకు కృషిచేయాలని అన్నారు. దీంట్లో పాల్గొన్న క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తనవంతు సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా అందజేస్తామని అన్నారు. 1950 లో ఏర్పడిన ఆఫీసర్స్ క్లబ్బు గౌరవం కాపాడేందుకు కృషి చేస్తానని అన్నారు. నరసాపురం పరిసర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది క్రీడాకారులు ఇక్కడ అయిస్టా టెన్నిస్ టోర్నమెంట్ ద్వారా నిర్వహిస్తున్న జాతీయ క్రీడా పోటీలు ఆదర్శనీయం అన్నారు. ఇక్కడ జాతీయ టెన్నిస్ పోటీల ఏర్పాటుకు సహకరించిన కొవ్వలి రామ్మోహన్ నాయుడు ను, నిర్వహించిన కానూరి బుజ్జి, చిన రెడ్డప్ప ధవేజీలను ముదునూరి ప్రసాదరాజు అభినందించారు. 45, 55, 65, 75 వయస్సు విభాగాలకు చెందిన మొత్తం 48 మ్యాచ్ లు జరిగాయని కానూరి బుజ్జి తెలిపారు. వివిధ రాష్ట్రాలకు చెందిన150 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారన్నారు. ఫైనల్ మ్యాచ్ మంగళవారం జరుగుతుందని అన్నారు. ఇవే పోటీలు పాలకొల్లు కాస్మో పోలిటెన్ క్లబ్ టౌన్ హాలులో కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, కేఎస్ ఆర్ మోహనరావు, చెరుకూరి కుమార దత్తాత్రేయ వర్మ, ఏ రాంబాబు, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, పోలిశెట్టి నంద కుమార్, జక్కంపూడి సత్యనారాయణ, పీఆర్ రాయుడు, పితల రమేష్ బాబు , కటకం శెట్టి నారాయణ రావు, డాక్టర్ శ్రీకృష్ణ అప్పాజీ, బొమ్మిడి రవి శ్రీనివాస్, కంద్రెగుల సత్యనారాయణ, యన్ శ్రీనివాస రాజు, జానుపాముల అప్పాజీ ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.





# పేద రైతులకు సర్వభూహక్కులు

## - మీ బిడ్డ ప్రభుత్వ లోనే రైతన్నకు మేలు
## - చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదు
## - గజదొంగల మాటలు నమ్మకండి బెంజి కారు కేజీ బంగారం ఇస్తామంటారు
## - నూజివీడు సభలో సీఎం జగన్






నూజివీడు, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా 42,307 మంది రైతులకు 46,463.82 ఎకరాలపై హక్కులు కల్పిస్తూ డీకేటీ పట్టాలు పంపిణీ చేస్తున్నామని సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నూజివీడు బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ పేద రైతులకు భూములపై సర్వ హక్కులు కల్పించింది మీ బిడ్డ ప్రభుత్వమే అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూముల కేటాయించామన్నారు.నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అంటుంటే ఈ పెత్తందారులకు నచ్చడం లేదన్నారు. గజ దొంగల ముఠా మాటలు నమ్మి మోస పోవద్దని, చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేసి అధికారంలోకి రాలేదన్నారు. రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపించామని, పేదవర్గాల పట్ల బాధ్యతగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంటే ప్రతిపక్షం కుట్రలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 18లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామని, రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామని, నాలుగు వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, సర్వే పూర్తైన గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, భూ తగాదాల సమస్యలను పరిష్కారం చూపిస్తూ రికార్డులు అప్‌డేట్ చేశామని తెలిపారు. వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేపడుతున్నామని, అసైన్డ్ భూములకు భూ హక్కులు కల్పిస్తున్నామన్నారు.దశాబ్దాలుగా కేవలం అనుభవదారులుగా ఉన్న రైతులకు, వారు సాగు చేసుకుంటున్న భూములపై చట్టబద్ధంగా హక్కులు ఇచ్చే కార్యక్రమం జరుగబోతోందని, ఇదొక్కటే కాకుండా కొత్తగా డీకేటీ పట్టాలు ఇచ్చే విషయం కూడా ఈ సందర్భంగా జరుగబోతోందని సీఎం జగన్ తెలిపారు. మీ బిడ్డ ప్రభుత్వంలో జరుగుతున్న పనులను, 53 నెలల పరిపాలనను ఒకసారి గమనిస్తే.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా ముందడుగులు పడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వందేళ్ల తరువాత మన ప్రభుత్వం ఆధ్వర్యంలో రీ సర్వే కార్యక్రమం చేస్తున్నామని, 17406 రెవెన్యూ గ్రామాల్లో మొదట రెండు దశల్లో ఏకంగా 4 వేల గ్రామాల్లో భూముల రీ సర్వే కార్యక్రమం విజయవంతం చేశామని, మరో విడతగా 2 వేల గ్రామాల్లో పూర్తి చేసి ఇవాళ మూడో విడత కార్యక్రమం మొదలుపెడుతున్నామని మొత్తంగా 42.60 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. భూ హక్కు పత్రాలు అందజేశామని, 45 వేల సరిహద్దు తగాదాలు పరిష్కరించామని చెప్పడానికి గర్వపడుతున్నాని అన్నారు. 4 వేల గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి ఈ గ్రామాల్లో 43.33 లక్షల కమతాలను నిర్ధారిస్తూ వాటి సరిహద్దులు నిర్ణయిస్తూ సరిహద్దు రాళ్లు పాతడం పూర్తి చేశామని, గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నది మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరుగుతున్నాయని ఉదా?టించారు. భూ తగాదాలకు పరిష్కారం చూపుతూ రికార్డులు అప్‌డెట్ చేశామని. 15 వేల మందికి పైగా




ఈ రోజు గ్రామ, వార్డు సచివాలయాల్లో సర్వేయర్లు నిమగ్నమై రైతులకు మంచి చేసేందుకు అడుగులు ముందుకు వేసే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం అని, బ్రిటిష్ పాలనలో రీ సర్వే అండ్ సెటిల్‌మెంట్ రిజిస్టర్‌లో నమోదు చేసే సమయంలో వివరాలు అందుబాటులో లేని భూములను చుక్కల భూములుగా చూపారని, గత చంద్రబాబు పాలనలో 2016లో 22ఏ జాబితాలో చేర్పించారని గుర్తు చేశారు. రైతులు అల్లాడిపోయారని భూములున్నాయని కానీ, హక్కులు లేవని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం చంద్రబాబు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చటమేనని, 2.6 లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో 1.2 లక్షల మంది రైతులకు మంచి జరిగించామని, ఇదీ కూడా మీ బిడ్డ పాలనలోనే జరిగిందని ఉద్ఘాటించారు. పేదవాడికి భూ హక్కులు కల్పించేందుకు మీ బిడ్డ ప్రభుత్వం ఎంత గొప్పగా అడుగులు వేశాడని చెప్పడానికి ఇంకో ఉదాహరణ ఇది. షరతులు గల పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించింది కూడా మీ బిడ్డ ప్రభుత్వమేనని, అప్పుడెప్పుడో 1934లో రీ సర్వే రిజిస్టర్ రిమార్క్స్ కాలమ్‌లో షరతులు గల పట్టాగా నమోదు చేసి ఆ భూములను కూడా ఆ రైతులకు కూడా హక్కులు ఇవ్వని పరిస్థితిలో ఉండగా, వారికి మంచి చేసేందుకు షరతులు గల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ రైతులకు విముక్తి కలిగిస్తూ ఏకంగా 33,394 ఎకరాలు సాగు చేసుకుంటున్న 22,042 మంది రైతులకు మంచి జరిగిస్తూ సర్వహక్కులను ఆ పేదవాడి చేతుల్లో పెట్టిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. పేదవాడి కోసం తపిస్తూపేదవాడికి భూ హక్కులు కల్పిస్తూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొన్న భూముల మీద లోన్లుగా రాసుకున్నారు. దత్తపుత్రుడు అందరూ ఏకమై ప్రజలను మోసం చేసేందుకు అడుగులు వేస్తారని, ప్రతి ఇంటికి బెంజికారు ఇస్తామంటారు. ప్రతి ఇంటికి కేజీ బంగారం ఇస్తామంటారని, ప్రజలు మోసపోవద్దని.. అబద్ధాలను నమ్మొద్దని సూచించారు. గతంలో ఇదే పెద్దమనుషులు కలిసి వచ్చి 2014లో ఏం చెప్పారో జ్ఞాపకం చేసుకోమన్నారు. చెప్పిన ఆ మాటలు చేశారా? లేదా అన్నది ఆలోచించుకోమన్నారు. విజ్ఞతతో అడుగులు ముందుకు వేయాలని ప్రజలకు సూచించారు.వీళ్ల మాదిరిగా అబద్ధాలు చెప్పడం మీ బిడ్డకు చేతకాదని, కుట్రలు చేయడం చేతకాదని, కుతంత్రాలు పన్నడం అంతకన్నా చేతకాదని.. మీ బిడ్డ మోసం చేయడని, అబద్ధాలు ఆడడని, ఇది మాత్రం కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఎన్నికలు దగ్గరికి వస్తున్నాయని, తోడేళ్లన్ని ఏకమవుతున్నాయని, మీ బిడ్డకు పచ్చి మీడియా, దత్తపుత్రుడి సపోర్టు లేదని అన్నారు. “అబద్ధాలు నమ్మకండి, మోసాలను గమనించండి..మీ ఇంట్లో మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగిందా? లేదా అన్నది మాత్రమే కొలమానంగా తీసుకోండి. మీ బిడ్డ వల్ల మీకు మంచి జరిగి ఉంటే మాత్రం మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి. మంచి చేస్తూ అనేక అడుగులు వేయగలిగాను. మీ చల్లని దీవెనలు, దేవుడి ఆశీస్సుల వల్ల గొప్ప అడుగులు వేయగలిగాను. రోబోయే రోజుల్లో ఇంకా గొప్ప అడుగులు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మెరుగు నాగార్జున, తానేటి వనిత, విశ్వరూప్, నూజివీడు ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, కైకలూరు, గన్నవరం, తదితర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## జిల్లా పూర్తి సమాచారాన్ని అందించిన కలెక్టర్



నూజివీడు/ చాట్రాయి, నవంబర్ 17 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అసైన్డు, లంక భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రసంగం సభికులను ఆకట్టుకుంది. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ సువిశాల వ్యవసాయ క్షేత్రం కలిగిన ఏలూరు జిల్లాలో వ్యవసాయ రంగానికి సహకారం అందిస్తూ వైద్య విద్య కోసం మెడికల్ కాలేజీ స్థాపించి ప్రజల్లో హృదయాల్లో ముఖ్యమంత్రి గుర్తింపు సాధించారని, కులం, మతం వంటి వాటితో సంబంధం లేకుండా అందరికీ విద్య, ఆరోగ్యం, సంక్షేమం కోసం అందరి అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. . పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని, ఏలూరు జిల్లాలో భూమిలేని 752 మంది పేదవారికి 693.25 ఎకరాల భూమిని పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలో 13,077 మందికి చెందిన 16,446 ఎకరాలను భూముల రిజిస్ట్రేషన్ చట్టం యొక్క నిషేధిత రిజిస్టర్ 22 ఏ సెక్షన్ నుండి తొలగించడం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. నిరుపేద రైతులకు వారి భూములపై శాశ్వత హక్కు కల్పించడం వారి ఆత్మగౌరవాన్ని పెంచడమేనన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న గొప్ప నిర్ణయంతో ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారం కానీ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తున్నది కలెక్టర్ చెప్పారు. ఎస్సీ సామాజిక వర్గం వారికి ప్రత్యేకంగా స్మశాన వాటికల కోసం 31 గ్రామాలకు 33.32 ఎకరాలు ఆయా గ్రామపంచాయతీలకు అందించడం జరిగిందన్నారు. స్వామిత్ర- వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూ రక్ష పథకం ద్వారా జిల్లాలో ఆరు గ్రామాలు ఆర్ వో ఆర్ పూర్తయి యాజమాన్య పత్రాల జారీ జరగబోతోందని వివరించారు. జిల్లాలో పలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టి మన జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న మన జిల్లా ప్రజాప్రతినిధులు ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ మార్గనిర్దేశం చేస్తున్న మన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, రాష్ట్ర హెూం మంత్రి తానేటి వనిత , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురాం, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎంపీలు మిదున్ రెడ్డి, కోటగిరి శ్రీధర్, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, కృష్ణా జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్స్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఉప్పాల హారిక, జిల్లా కలెక్టర్ వె . ప్రసన్న వెంకటేష్, ప్రభుత్వ సలహాదారు అజేయకల్లం , సిసి ఎల్ ఏ సాయిప్రసాద్, అదనపు సిసి ఎల్ ఏ ఇంతియాజ్, వివిధ శాఖల ప్రభుత్వ కార్యదర్శులు రేవుముత్యాలరాజు, సిద్దార్థ జైన్, శశిభూషణ్ కుమార్, ఏలూరు రేంజ్ డి ఐ జి జివిజి అశోక్ కుమార్, ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ,ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ, శాసనసభ్యులు నూజివీడు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్,పేర్ని వెంకట్రామయ్య, దూలం నాగేశ్వరరావు , పుప్పాల శ్రీనివాసరావు, తెల్లం బాలరాజు, కోఠారు అబ్బయ్య చౌదరి, చింతలపూడి ఉన్నమట్ల ఎలీజా , తలారి వెంకట్రావు , కొక్కిలగడ్డ రక్షణనిధి, సాహిత్య అకాడమీ చైర్మన్ పిళ్ళం గోళ్ళ శ్రీలక్ష్మి, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి దేవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వర్లు, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ తదితరులు పాల్గొన్నారు



ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూజివీడు వచ్చిన సందర్భంగా చిత్ర మాలిక

## ఫ్లెక్సీలు చింపారని ఫిర్యాదుకు వెళితే ముద్రబోయిన ను అక్రమ అరెస్ట్ చేసిన పోలీసులు

నూజివీడు, నవంబరు17 ప్రభాతవార్త: :రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం నూజివీడు పర్యటన సందర్భంగా నూజివీడు పట్టణంలో టిడిపి పార్టీ బ్యానర్లు చింపివేసి వైసిపి బ్యానర్లు అంటించడంపై సర్వత్ర ఆందోళన నెలకొంది. నూజివీడు టిడిపి ఇంచార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఈ విషయంపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే , ప్రతిపక్ష టీడీపీ నాయకులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. తమకు అన్యాయం జరిగి, పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వస్తే మమ్మల్ని ఎలా అరెస్టు చేస్తారని మాజీ ఎమ్మెల్యే ముద్రబోయిన పట్టణ పోలీసులను ప్రశ్నించారు. వారు ఎంత చెప్పినా వినకుండా టిడిపి నాయకులను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ముద్రబోయిన మాట్లాడుతూ ఈ పోలీసులు అధికార పార్టీకి కార్యకర్తల మాదిరిగా ఎంత కొమ్ము కాస్తున్నారో అర్థం అవుతోందని పోలీసుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు .రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న ఈ పోలీసులకి త్వరలోనే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసి నిష్పక్షపాతంగా తగిన రీతిలో సమాధానం చెబుతాం అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వస్తే ప్రతిపక్ష నాయకులు తమ రోజువారీ కార్యక్రమాలు కూడా చేసుకోకూడదా...? ఇంత పిరికివాడివి పులివెందల పులి అని చెప్పుకోవడం సిగ్గుచేటు ??? నూజివీడులో ఓటమి భయం పట్టుకుని రోజు రోజుకి దిగజారిపోతున్న వైసీపీ తీరును ఆయన దుయ్యబెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# 72మంది చిన్నారులకు ఉచితంగా హృద్రోగ చికిత్స




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : అంతర్జాతీయ స్థాయిలో సమాజానికి సేవను అందిస్తూ శతాబ్ధం పైగా రోటరీ చేస్తున్న కృషి భాఇవతరాలకు సేవామార్గం అందించడమేనని రోటరీ జిల్లా గవర్నర్ రావూరి వెంకటసుబ్బారావు (దత్త) అన్నారు. రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షుడు రొంగల దేవీప్రసాద్ (కోకిల) సారథ్యంలో కార్యదరి& బవిరిశెట్టి హనుమాన్ తిలక్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం క్లబ& పరిధిలో గవర్నర్ దత అధికారిక పర్యటన గురువారం సాయంత్రం జంగారెడ్డిగూడెంలో జరిగిందని అధ్యక్షుడు రొంగల దేవీప్రసాద్ విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ గవర్నర్ దత్త మాట్లాడుతూ రోటరీ జిల్లా నుంచి గుండెలో పుట్టకతోనే రంధ్రం ఉన్న 72మంది చిన్నారులను గుర్తించి పూర్తి ఉచితంగా హృద్రోగ శస్త్ర చికిత్స అందిస్తామని, ఇబ్బంది ఉన్న వారు ఉంటే జంగారెడ్డిగూడెం రోటరీ దృష్టికి తీసుకురావడం ద్వారా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. తొలుత రోటరీ గవర్నర్ దత్తా శ్రీమద్ది ఆంజనేయస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం క్లబ్ ఆధ్వర్యంలో ఉప్పలమెట్ట సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన సేవా కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ చోడిపిండి సుబ్రహ్మణ్యం వితరణతో 10 సీలింగ్ ఫ్యాన్‌లను గవర్నర్ దత్తా చేతుల మీదుగా అందజేశారు. సమావేశంలో విద్యార్థినుల నుద్దేశించి దత్తా ప్రసంగిస్తూ విద్యార్థి దశలోనే విద్యను నిర్లక్ష్యం చేకుండా లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. రోటరీ ద్వారా మరిన్ని సేవలను పాఠశాలకు ముమ్మందు అందిస్తామన్నారు. జిల్లా జాయింట్ సెక్రటరీ దాకారపు కృష్ణ, కేఎల్ఎన్.ధనకుమార్, జీఏ.ప్రసాద్ ప్రసంగించారు. దాత సుబ్రహ్మణ్యాన్ని పాఠశాల యాజమాన్యం సత్కరించింది. పాఠశాలకు డిజిటల్ విద్యను ఉచితంగా కేబుల్ సౌకర్యాన్ని తాము వ్యక్తిగత వితరణతో కల్పిస్తామని జిల్లా పబ్లిక్ ఇమేజ్ రీజనల్ చైర్మన్ పాలపర్తి శ్రీనివాస&, మరో ఆరు ఫ్యాన్లు అందిస్తామని పడాల సూర్యనారాయణరెడ్డి (ఎస్ఆర్ఎంటీ) ప్రకటించారు. అనంతరం రొంగల ప్రసాద్ అధ్యక్షతన క్లబ్ అసెంబ్లీ, అంతర్గత సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, సభ్యులు వెలివెల పెద్దిరాజు, ఊడా రాంగోపాల్, కొమ్ముకూరి నాగేశ్వరరావు, చల్లారి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ దత్తా జిల్లా కార్యదర్శి మలపాకను సుబ్రహ్మణ్యం, చోడిపిండి సుబ్రహ్మణ్యంలను రొంగల దేవీప్రసాద్‌తో కూడిన జంగారెడ్డిగూడెం కార్యవర్గం సత్కరించింది.

# ఎమ్మెల్యే ఎలీజా ఇంటి వద్ద ఎస్సీ మోర్చా బిక్షాటన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం జంగారెడ్డిగూడెంలో చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా నివాస గృహం ముందు బిక్షాటన చేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుడిసె దేవానంద్ పిలుపు మేరకు ఎమ్మెల్యే ఇంటి ముందు బిక్షాటన కార్యక్రమం జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాయల నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీలకు రావలసిన 26 సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని, తక్షణమే వాటిని తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిలి రాజు, అబ్బదాసరి ప్రసాద్, కామవరపుకోట నాయకులు జర్రిపోతుల లక్ష్మీపతి, సాయి సింగ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలో సప్తాహ మహోత్సవాలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీక మాస మహోత్సవాలు భాగంగా శుక్రవారం రెండవ రోజు కూడా సప్తాహ మహోత్సవాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి వివిధ పూజలు, అనంతరం భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 6 గంటలకు నిత్యహోమ బలిహరణలు, నీరాజన మంత్ర పుష్పాలు, చతుర్వేదాధ్యాయనం, ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావుల పర్యవేక్షణలో భక్తులకు సౌకర్యాలు కల్పించామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# ఆధ్యాత్మిక సేవారత్న రాజాన పండుకు సన్మానం




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండల మానవత సభ్యులు మానవత కమ్యూనిటీ హాలు దాతల్లో ఒకరైన జంగారెడ్డిగూడెంకు చెందిన డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు)కు శుక్రవారం గుర్వాయిగూడెంలోని మానవత కమ్యూనిటీ హాలులో మానవత సంస్థ వారు ఘన సన్మానం చేశారు. రాజాన పండుకు ఇటీవల తాడేపల్లిగూడెం ఆధ్యాత్మిక సేవారత్న అవార్డు వచ్చింది. అవార్డు గ్రహీత రాజాన పండుకు మానవత అధ్యక్షుడు దల్లి కేదారేశ్వరరెడ్డి, కార్యదర్శి గద్దె సత్యనారాయణ, ఇమ్మంది మాధవరావులు సత్కరించారు. రీజనల్ చైర్మన్ దల్లి రామాంజనేయరెడ్డి పండుకు మొక్క ఇచ్చి సత్కరించారు. అల్లూరి రామకృష్ణ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర సుందరి, కార్యవర్గ సభ్యులు లంకా రఘురామ్, వందనపు రామబ్రహ్మం, కొండ్రెడ్డి సోమరాజు, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# 19న బుట్టాయగూడెంలో ఉచిత మెగా వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆంధ్ర రాధస్వామి సత్సంగ అసోసియేషన్ సేవా భావంతో ఈ నెల 19న బుట్టాయగూడెంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని సత్రం నిర్వాహకులు వందనపు రవికిరణ్ శుక్రవారం విలేఖర్లకు తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యారోహిణి ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఉచిత వైద్య శిబిరం జరుగుతుంది. శిబిరంలో రోగులను పరీక్షించి, వైద్య సలహాలు ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే, ఈసీజీ, బ్లడ్, యూరిన్ పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. ఈ సదవకాశాన్ని ఏజెన్సీలోని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకుని ఆరోగ్యవంతులు కావాలని రవికిరణ్ కోరారు. వివరాలకు 9885151608, 9440351371, 9705144544లను సంప్రదించాలన్నారు.

# బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా జి ఆర్ కె రంగారావు



ఆగిరిపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త.: భారతీయ జనతా పార్టీ నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా సమన్వయకర్తగా మండల పరిధిలోని ఈదర కు చెందిన సీనియర్ నాయకులు జిఆర్కే రంగారావు ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జి ఆర్ కె రంగారావు శుక్రవారం మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలిపారు . ఈ అవకాశాన్ని నా తల్లి భూమి భారతికి ఇసుమంతైన సేవ చేసుకోవడానికి, సమాజానికి సేవ చేయటానికి, నూజివీడు ప్రాంతంలోని బిజెపి కుటుంబ సభ్యులతో కలిసి పార్టీని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జి ఆర్ కే రంగారవు పట్ల నియామకం పట్ల మండల పార్టీ అధ్యక్షులు కొవ్వలి బాబురావు, ఉపాధ్యక్షులు రెడ్డి రామారావు తదితరు బిజెపి నాయకులు అభినందనలు తెలిపారు.

# టిడిపి జనసేన ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ



కైకలూరు నవంబర్ 17 (ప్రభాతవార్త)జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు బండిరెడ్డి రామకృష్ణ సూచనలు మేరకు శుక్రవారం కైకలూరు మండలం గోనెపాడు గ్రామంలో జనసేన,తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. జనసేన తెలుగుదేశం కుటమి ఆవశ్యకత రానున్న రోజుల్లో చేయబోయే అభివృద్ధి మేనిఫెస్టోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం వీర మహిళ తోట లక్ష్మీ,నాయకులు నల్లగోపుల చలపతి, పుప్పాల సూర్య ప్రకాష్, బీసీ సేన నాయకులు నాగబోయిన పవన్ కుమార్, తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు పెన్మత వెంకట్, త్రినాధ్ రాజు, పులా రాజి, వీరాబత్తిన సుధ,తేరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు


ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


# పుస్తక పఠనం వల్లే రచయితను కాగలిగాను
## ప్రముఖ రచయిత పాలం



పెనుమంట్ర, నవంబర్–17, ప్రభాతవార్త: పుస్తక పఠనం వల్లే రచయితను కాగలిగానని మండలంలోని మార్టేరు శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ రచయిత పాలం వెంకట్రావు అన్నారు. గురువారం పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా తను రచించిన "అఖిలభారత జంతు ప్రదర్శన అనే హాస్య వ్యంగ్య కథానికల పుస్తకం", పశ్చిమగోదావరి జిల్లా రచయితల కథా సంకలనం అయినటువంటి "కథా కిరణాలు" అనే పుస్తకాన్ని పాఠశాల లైబ్రరీకి అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను చదువుకునే రోజులలో పుస్తకాలను బాగా చదివేవాడిని ఆ అలవాటు వల్లనే తర్వాత కాలంలో రచయిత కూడా కాకలిగానని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ చిన సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక కాలంలో సెల్ఫోన్, కంప్యూటర్, ఇంటర్నెట్ ఉపయోగించుకోవడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి నార్కేడమిల్లి నాగేంద్ర, పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ వెంకట నరేంద్ర, కర్రి కృష్ణారెడ్డి తో పాటు ఇతర బోధన, బోధనేతర

## వృద్ధుడి నగదును దొంగిలించి పరార్



పాలకొల్లు ప్రభాతవార్త పాలకొల్లు శివారు పూల పల్లి వద్ద వృద్ధాశ్రమంలో ఉంటున్న మోహన్ రావు అనే వృద్ధిడి నగదు 2.90 లక్షలు అపహరించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. ధవళేశ్వరంలో బ్యాంకు నుండి నగదు తీసుకుని బస్సులో వచ్చి అక్కడ నుండి బైక్ పై వెళుతుండగా రైల్వే గేటు వద్ద ఇద్దరు వ్యక్తులు మోహన్ రావు చేతిలో ఉన్న బ్యాగును లాక్కుని పరారయ్యారు. ఆయన కేకలు వేయగా పరిసరాల్లో ఉన్నవారు దుండగులను వెంబడించగా వారు బైకు వదిలి పారిపోయినట్లు సమాచారం .దుండగులు కోసం పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆలయాల్లో నాగుల చవితి వేడుకలు.



ఆగిరిపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త: నాగుల చవితి సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీ దుగ్గిరాల బాలరావమ్మ వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసంలో వచ్చే ఈ నాగుల చవితికి ప్రతి ఒక్కరూ పాలు పోయడం ఆనవాయితీగా ఉంది. ఆలయంలో గల నాగేంద్ర స్వామి వారి పుట్ట వద్దవేకు జామ నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగేంద్ర స్వామికి పూజలు చేసి పుట్టలో పాలు పోయడం జరిగింది. స్థానిక కనకదుర్గమ్మ ఆలయం వద్ద నాగుల చవితిని పురస్కరించుకొని ఆలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ సత్యనారాయణ దంపతులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విపత్తులలో విద్యార్థులుపాత్ర




ఆగిరిపల్లి నవంబర్ 17 ప్రభాతవార్త :స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ డి ఆర్ ఎఫ్ వారు పాఠశాల సేఫ్టీ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ ప్రదీప్ కుమార్ తన సిబ్బందితో పాల్గొని విపత్తుల సమయాలలో విద్యార్థులకు రక్షణ గురించి డెమో ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ డి ఆర్ ఎఫ్ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయునికి ఫస్ట్ ఎయిడ్ కిట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయిని పుష్పలత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి సాగు, మార్కెటింగ్ పై సదస్సు




పెనుమంట్ర, నవంబర్–17, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం రైతులు, మిల్లర్లు, ఎగుమతి దారుల మరియు శాస్త్రవేత్తల భాగస్వామ్య సదస్సు ఎన్ జి రంగ్గా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా. ఎ సుబ్బిరామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె దాల్వా సాగుపై దిశ నిర్దేశం చేశారు. ఈ సదస్సులో రైతులు, మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, భారత ఆహార సంస్థకు చెందిన అధికారులు పాల్గొని వారి సమస్యలను, అభిప్రాయాలను వివరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశం గురించి మార్టేరు ప్రాంతీయ పరిశోధన స్థానం సహ సంచాలకులు డా.భరతలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం పాలకవర్గ సభ్యులు ఈశ్వరరావు, పశ్చిమ తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయ అధికారులు జెడ్ వెంకటేశ్వరరావు, మాధవరావు, విస్తరణ శాస్త్రవేత్తలు, మరి ఎగుమతి దారుల సంఘం అధ్యక్షులు కృష్ణారావు, రైస్ మిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కవితల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



టి.నరసాపురం, నవంబర్–17, ప్రభాతవార్త: పాఠశాల విద్యార్థులు కవితలపట్ల ఆసక్తి పెంచుకోవాలని అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రంథాలయ వారోత్సవాలసందర్భంగా టీ నర్సాపురం గ్రంథాలయంలో జరిగిన కవి సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవితలు పాటలు గేయాలు పిల్లలు నేర్చుకోవాలని అదేవిధంగా సొంతంగా రాసే శక్తిని బాలబాలికలు సంపాదించుకోవాలని అన్నారు. ప్రతినిత్యం గ్రంథాలయాల్లోని కొన్ని పుస్తకాలు చదవటం అలవర్చు కోవాలన్నారు. అనంతరం మరోకవి మరీదు శ్రీ మాట్లాడుతూ కవులు రాసిన కవిత్వాలు కూడా స్వాతంత్ర సమరంలో యువకులు పాల్గొనే లాగా చేశాయని అన్నారు. ఈ సందర్భంగా చిలకమర్తి రచించిన భరత ఖండంబు చక్కని పాడియావు పద్యాన్ని చదివి వినిపించారు. ఆ పద్యం యొక్క శక్తిని గొప్పతనాన్ని వివరించారు. కవులు అందరూ కూడా తమ తమ కవితలు చదివి వినిపించారు. అదేవిధంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు చిత్రలేఖనం పోటీలు కూడా శుక్రవారం నిర్వహించారని గ్రంథ పాలకులు కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు అశోక్ పురం శ్రీనివాసరావు, టీ నర్సాపురం గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు ఫ్యాన్సీ శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# లస్కర్ రాజారావు మృతి



చాట్రాయి, నవంబర్ 17, ప్రభాతవార్త : తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టులో లస్కర్ గా పనిచేస్తున్న మేదూరు రాజారావు శుక్రవారం ఉదయం మృతి చెందాడు. శుక్రవారం ఉదయం డ్యూటీ నిమిత్తం తమ్మిలేరు ప్రాజెక్టు వద్దకు వస్తుండగా గుండె నొప్పి రావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతదేహానికి పోలవరం సహకార సంఘం అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు ( బాబ్జి) నివాళులర్పించి కుటుంబీకులను ఓదార్చారు. రాజారావుకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. తమ్మిలేరు ప్రాజెక్టు వద్ద గతంలో కృష్ణ పశ్చిమగోదావరి జిల్లాలకు నీరు విడుదల చేసేవారు. ప్రస్తుతం చాట్రాయి మండలం కూడా ఏలూరు జిల్లాలో కలవడంతో అటు ఎడవల్లి ఎర్రంపల్లి ప్రాంతాలకు ఇటు పోలవరం మర్లపాలెం గ్రామాలకు సాగునీరు సమానంగా అందించేందుకు తన వంతు కృషి చేసేవారు. ఇరుప్రాంతాల రైతులలో ఎటువంటి వివాదం లేకుండా నీటి సరఫరా చేసి రైతులలో మంచి పేరు సంపాదించారు. రాజారావు మృతి చెందిన వార్త తెలియటంతో తమిళ్ రావికట్టు రైతులు చాలా మంది వెళ్లి నివాళులర్పించారు.

# రాఘవన్న బాగున్నావా
## - దేశిరెడ్డి భుజం తట్టిన ముఖ్యమంత్రి



నూజివీడు/ చాట్రాయి, నవంబర్ 17 ప్రభాతవార్త : అసైన్డ్ భూములకు పట్టాలు ఇచ్చే నిమిత్తం నూజివీడు కొచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దేశిరెడ్డి రాఘవరెడ్డి కలవగా ఆప్యాయంగా రాఘవన్న బాగున్నావా అని గుండెలకు హద్దుకున్నారు. హెలికాప్టర్లో దిగటంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బొకే ఇచ్చి రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి స్వాగతం పలకగా బాగున్నావా మీ చాట్రాయి మండలం ఎలా ఉందని ప్రశ్నించారు. మళ్లీ మీరే ముఖ్యమంత్రి కావాలని మా ప్రాంత ప్రజానీకం కోరుకుంటున్నారని చెప్పడంతో భుజం తట్టి మీరంతా కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేదవారి ఇంటికి చేరుతున్నాయా లేదని నాయకులు నిత్యం అందుబాటులో ఉండి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో మళ్లీ తిరిగి వస్తానని నూజివీడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటని నిరూపించాలని ఆయన చెప్పారు. దీనిపై దేశిరెడ్డి మాట్లాడుతూ నూజివీడు సీటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాతాలో ఉందని దీనిని ఎవరో దక్కించుకోలేరని ముఖ్యమంత్రి కి వివరించారు.

# సాంప్రదాయ బద్ధంగా నాగుల చవితి



చాట్రాయి, నవంబర్ 17, ప్రభాతవార్త : నాగుల చవితి పండుగను భక్తులు భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా శుక్రవారం నిర్వహించారు. చాట్రాయి మండలంలో ప్రతి గ్రామంలో నాగుల చవితి పండుగ సందర్భంగా పుట్టలో పాలు పోసి నాగేంద్ర స్వామిని వేడుకున్నారు. తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని ఆ తండ్రి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. నాగుల చవితి సందర్భంగా పలు గ్రామాల్లో దేవాలయాలు కిక్కిరిసిపోయాయి. చనుబండ శివారు సూరంపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. నాగుల చవితి సందర్భంగా ఆలయ కమిటీ భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసింది. అదేవిధంగా మండల కేంద్రమైన చాట్రాయిలో శివాలయం నందు పుట్టలో పాలు పోసి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు గమనించారు. జనార్ధనవరం గ్రామంలో శివాలయం భక్తులుతో కిటకిటలాడింది.

# కైకలూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గా వేంపాటి విషు



కైకలూరు నవంబర్ 17 (ప్రభాతవార్త): భారతీయ జనతాపార్టీ కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా 6 వ సారి వేంపాటి విష్ణు రావు ను నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. పార్టీ వ్యవస్థాపక సభ్యులు అయిన వేంపాటి విష్ణురావు పార్టీ లో ఆక్వా సెల్ రాష్ట్ర కన్వీనర్ గా రెండు పర్యాయములు, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోను మరియు రాష్ట్ర విభజన తదుపరి 3 పర్యాయాలు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, 5 పర్యాయాలు కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గాను, ఉమ్మడి కృష్ణాజిల్లా లో పెడన అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇంచార్జిగాను, మచిలీపట్నం మున్సిపల్ ఎన్నికలకు పార్టీ ఇంచార్జిగానూ, ఏక్ నోట్ –కమల్ పర్ ఓట్ కార్యక్రమ కృష్ణాజిల్లా సహ ఇంచార్జిగానూ పార్టీ అప్పగించిన అనేక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. కైకలూరు నియోజకవర్గం లో అవినీతి, అక్రమాలు మరియు ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి 2014 సం: నాటికి పార్టీ ని నియోజకవర్గం లో ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగటానికి నిరంతరం కృషి చేశారు. ఆయన సేవలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర పార్టీ 6 వ సారి వేంపాటి విష్ణు రావు కి కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా బాధ్యతలను అప్పగించినదని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి,రాష్ట్ర ప్రధానకార్యదర్శి గారపాటి సీతా రామాంజనేయ చౌదరి (తపన చౌదరి), ఏలూరు జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్, ఏలూరు జిల్లా భారతీయ జనతాపార్టీ ఇంచార్జ్ ఏ.పి.ఆర్.చౌదరి ,రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు బిజెపి నాయకులు కట్టా వీర రాఘవులు, సమయం ఏసు బాబు,వేంపాటి గోవింద చంద్రశేఖర్,గుల్లిపల్లి

## చింతలపూడి బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గా ఒంటెద్దు ఏసు వరప్రసాద్ నియామకం




కామవరపుకోట, నవంబర్ 17, ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ గా కామవరపుకోట మండలం బిజెపి అధ్యక్షులు ఒంటెద్దు యేసు వరప్రసాద్ నియమితులైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ గా ఎంపికైన యేసు వరప్రసాద్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి తపన చౌదరి, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, జిల్లా ఇన్చార్జి ఏపీ చౌదరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# వృద్ధులకు అన్నదానం



కామవరపు కోట, నవంబర్ 8, ప్రభాతవార్త. :శ్రీ వీరభద్ర హెల్పింగ్ హాండ్స్ సంస్థ ద్వారా ఆసరాలేని వృద్ధులకు, వికలాంగులకు వారి వద్దకే వెళ్లి గత ఐదేళ్లుగా భోజనం అందజేయడం హర్షించదగ్గ విషయమని కామవరపుకోట మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ అన్నారు. కిలారు సత్యనారాయణ మనవరాలు చైత్ర పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం వృద్ధులకు, వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.

## రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి
### ఆచంట ఎంపీపీ దిగమర్తి



పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతవార్త: ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆచంట ఎంపీపీ దిగమర్తి సూర్య కుమారి అన్నారు. శుక్రవారం ఆచంట మండలం వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఎంపీపీ మరి ఆసుపత్రి చైర్మన్ దిగుమర్తి సూర్య కుమారి అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీమతి దిగమర్తి సూర్య కుమారి మాట్లాడుతూ ప్రాథమిక హెల్త్ సెంటర్ కు వచ్చే ప్రతి పేషెంట్ కు అందుబాటులో ఉండేలా మెరుగైన వైద్యం అందించేలా కృషి చేయాలని అన్నారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రాథమిక హెల్త్ సెంటర్ కి వచ్చే రోగులను ప్రేమతో పలకరించి వారి వ్యాధులను నయం చేయడానికి కృషి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమావేశంలో పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేయడం జరిగిందని ఎంపీపీ సూర్యకుమారి అన్నారు ఈ కార్యక్రమంలో వల్లూరు స్థానిక గ్రామ సర్పంచ్ నేలపూడి బేబీ, డాక్టర్ అమూల్య మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వరూపానంద స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా దుప్పట్లు పంపిణీ




పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతవార్త: మండలం లోని నత్తారామేశ్వరం లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో సద్గురువులు విశాఖ పీఠాధిపతి స్వరూపానంద స్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కర్రి రామలింగేశ్వర రెడ్డి దంపతులు 30 వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు కర్రి వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ హిందూ దేశంలో వేదాలు, ఉపనిషత్తులు నెలవు అని వాటిని అనుసరిస్తూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం సద్గురువులు స్వరూపానంద స్వామి బోధనలు ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. హిందూ ధర్మంలో సాటి వారికి పట్ల మానవ సేవ చాటి చెబుతుందని అన్నారు. ఆలయ అర్చకులు రామేశ్వర పురామలింగేశ్వర శర్మ, కాశీభట్ల సూర్యనారాయణ మూర్తి, భాస్కర్ శర్మ ఆశీర్వచనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, గరువు సర్పంచ్ నాగరాజు, కొవ్వూరి చిన్నారెడ్డి, ఏం సి డైరెక్టర్ కర్రి రామారెడ్డి, కర్రి ప్రభాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి కిరణ్ కుమార్, రెడ్డి కర్రి రామకృష్ణారెడ్డి, కొవ్వూరి శ్రీరామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలంలో 20 ఆర్‌బీకే కేంద్రాలను 14 క్లస్టర్ ఆర్‌బీకేలుగా ఎంపిక చేసి, ఖరీఫ్ ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేశామని మండల వ్యవసాయాధికారి కేవీఎన్.పోశారావు శుక్రవారం ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా గురువారం గుర్వాయిగూడెంలోని ఆర్‌బీకే క్లస్టర్ వద్ద జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని తెలిపారు. 20 ఆర్‌బీకేల పరిధిలో 11,399.2 ఎకరాల్లో 31,917.76 మెట్రిక్ టన్నుల ధాన్యం పండించినట్లు వివరించారు. ఆర్బీకే క్లస్టర్లను టెక్కినవారిగూడెం, పేరంపేట, పుట్లగట్లగూడెం, తిరుమలాపురం, గుర్వాయిగూడెం, అక్కంపేట, పంగిడిగూడెం, మైసన్నగూడెం, లక్కవరం-2, కేతవరం, తాడువాయి-1, లక్కవరం-1, వేగవరం-1, జ ంగారెడ్డిగూడెంలో మొత్తం 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతాంగానికి ఉచితంగానే గోనె సంచులను సరఫరా చేస్తున్నామని, లేబర్ ఛార్జీలు భారం ప్రభుత్వానిదేనని, రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967కు రైతాంగం ఫిర్యాదు చేయవచ్చని ఏవో పోశారావు తెలిపారు.

# రజత వస్త్రానికి విరాళం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీనూకాలమ్మ వారికి కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా విశేషలంకరనలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో అర్చకస్వాములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 25 కిలోల వెండితో లోక క్షేమం కోసం అమ్మవారికి వెండితో రజిత వస్త్రం తయారు చేయించే కార్యక్రమంలో భాగంగా మైరెడ్డి జగదీష్ -లలిత దంపతులు ఐదు తులాల వెండి గిన్నె, నిమ్మగడ్డి సూర్యనారాయణ - పద్మ దంపతులు, కోటపాటి నాగమల్లేశ్వరరావు - లక్ష్మీదంపతులఱు, ఉడతల సుబ్రహ్మణ్యం - విజయలక్ష్మి ఒక్కొక్కరూ ఐదేసి తులాల వెండిని బహూకరించారు. పలువురు భక్తులు పాల్గొన్నారని ఆలయ మేనేజర్ చిటికెల రాంబాబు తెలిపారు.

# బస్సు యాత్రను విజయవంతం చేయండి




అత్తిలి – నవంబర్ 17( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గంలో రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరగనున్న వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో ప్రజలు,నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అత్తిలి మండల అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ కోరారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్దే ధ్యేయంగా సుభిక్షమైన పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి మద్దతుగా నిలవాలని పైబోయిన కోరారు. అత్తిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుద్ధరాతి భరణిప్రసాద్ ,మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు మక్కా సూర్యనారాయణ , జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హబీబుద్దీన్, అత్తిలి ఉ పసర్పంచ్ మద్దాల శ్రీనివాస్ ,మండల బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు , ఎస్సీ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ,సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , మహిళా విభాగం అధ్యక్షులు కాకర్ల విశాలాక్షి ,బూత్ కన్వీనర్లు అధ్యక్షులు గారపాటి నాగరాజు , పట్టణ అధ్యక్షులు పోలినాటి చంద్రరావు , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకపెయ్యి రామకృష్ణ ,మాజీ ఏయంసి చైర్మన్ కందుల సత్యనారాయణ , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొలది ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం ప్రాధాన్యత పెరుగుతుంది!

భీమవరం నవంబర్ 17 ప్రభాతవార్త సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా పెరుగుతుందో అంతే వేగంగా ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానం ప్రాధాన్యత పెరుగుతుందని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో " రిఫ్లెక్షన్స్ ఆన్ కాంటెంపరరీ ఇంగ్లీష్ స్టడీస్" అనే అంశంపై రెండు రోజులు పాటు ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న నిపుణులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సదస్సుకు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్కు చెందిన ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అనురాధా సుదర్శన్ మాట్లాడుతూ గ్రామీణ యువత కూడా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటున్నందున తరగతి గదులుకే కాకుండా ఇంగ్లీష్ భాష ప్రాధాన్యతను చాటే విధంగా మారాలని అభిప్రాయపడ్డారు. ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నాలజీ తో పాటు భాషకు కూడా ప్రాధాన్యత ఇవ్వటం వలన ఇంజనీరింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలు అందుకునేందుకు అవకాశాలు సుగమం అవుతాయని ఆమె పేర్కొన్నారు

## జంగారెడ్డిగూడెం గ్రంథాలయంలో కవి సమ్మేళణం విశిష్టత

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో గ్రంథలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు కవి సమ్మేళనం సెమిస్టర్లు, రచయితలు గురించి వివరించారు. పీ.బాబూరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ సేవకులు ఉమర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు జరిగాయని గ్రంథాలయాధికారి పులి దుర్గారావు తెలిపారు.

## మిస్టర్ నిడదవోలు విజేతగా నిలిచిన ప్రవీణ్



నిడదవోలు నవంబర్ 17 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రాయల్ ఫిట్నెస్ జిమ్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా జిమ్ ఆర్గనైజర్స్ గౌతమ్ జైన్,పినిశెట్టి ఫణి,దాకే అనిల్ కుమార్,రాకేష్ ల ఆధ్వర్యంలో "మిస్టర్ నిడదవోలు" పేరుతో బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నిడదవోలుకు చెందిన బాడీ బిల్డర్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ దేహ దారుఢ్యాన్ని ప్రదర్శించారు. ఈ పోటీలలో గెలుపొందిన "మిస్టర్ నిడదవోలు" విజేత జువ్వల ప్రవీణ్ కు నిడదవోలు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కారింకి సాయిబాబా 30 వేల రూపాయల క్యాష్ ప్రైజ్ ను అందజేశారు... ఈ కార్యక్రమంలో నిడదవోలు పట్టణ కౌన్సిలర్లు గోపి రెడ్డి శ్రీనివాస్,కారింకి నాగేశ్వరరావు,వైఎస్ఆర్సీపీ నాయకులు ఎండి ఫయాజ్,తోలేటి కోటి,నిడదవోలు నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం గౌరవ అధ్యక్షులు పాలేటి శ్రీనివాస్, సంజీవిని హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు,రక్త దాత సరిపల్లి రమణ,ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్టే రామకృష్ణ,వారియర్స్ జిమ్ అధినేత బొత్స కృష్ణ,చిడగం సాయికుమార్,99టీవీ రిపోర్టర్ గంగాధర్ మరియు జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లిపల్లి చెక్ పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించిన కిరణ్ కుమార్.



చింతలపూడి ప్రభాతవార్త నవంబర్ 17....తెలంగాణలో ఎన్నికల దృష్ట్యా ఆంధ్ర,తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయిన చింతలపూడి మండలం లోని ఆల్లిపల్లి లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద చెక్ పోస్ట్ స్పెషల్ ఆఫీసర్ అయిన సందిపాము కిరణ్ కుమార్ ఎం ఈ ఓ చింతలపూడి తనిఖీలు నిర్వహించారు..

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం....

ఉండి. నవంబర్17. ప్రభాతవార్త : ఈనెల 18వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు అధికారులు తప్పక హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సమావేశంలో మండలంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు తదితర అంశాలపై సమీక్ష పునర్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని భాస్కర్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్ష వహించినట్లు తెలిపారు.

## విజయదుర్గమ్మ ఆలయంలో చండీయాగం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం ఈమని శశికుమార్ పర్యవేక్షణలో ఆలయ శాశ్వత కమిటి చైర్మన్ మారిశెట్టి రాధాకృష్ణ, ప్రధానార్చకులు సుదర్శనం వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో సత్యకిరణ్ 9వ చండీ యాగం నిర్వహించారని ఆలయ ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్‌రావు తెలిపారు.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహా ప్రతిష్ఠ అనుమతి విషయంలో జాప్యం వద్దు..



భీమవరం నవంబర్ 17 ప్రభాతవార్త :ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహ ప్రతిష్ఠ అనుమతి విషయంలో ఎందుకు జాప్యం జరుగుతుందో తెలియడం లేదని, ఆంధ్రజాతి గౌరవించే ప్రకాశం పంతులు భీమవరం స్వాతంత్ర్య ఉ ద్యమంలో జెండా ఎగురవేశరని, అటువంటి మహనీయుని విగ్రహం కోసం పదేళ్లుగా అడుగుతున్నామని ఎందుకు జాప్యం జరుగుతుందో అర్థం కావడం లేదని విగ్రహ కమిటీ సభ్యులు అవేదన వ్యక్తం చేశారు. విగ్రహ నిర్మాణ కమిటీ అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కమిటీ కార్యదర్శి చెరుకువాడ రంగసాయి, అధ్యక్షులు నందమూరి రాజేష్, బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్ నాయుడు, భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను, అధికారులను పలుమార్లు కలిశామని ఫలితం శూన్యమని, ఉద్యమ బాటలోకి వచ్చే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజలందరూ ఈ విషయంపై మద్దతు తెలుపుతున్నారని, దాతలు ముందు ఉన్నారని, జాప్యం లేకుండా విగ్రహ స్థాపనకు అనుమతి వెంటనే ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాల్లుల సీతారాం ప్రసాద్, ఎస్ కే చాన్ పాషా, మైలబత్తుల ఐజాక్ బాబు, పి అమూల్య రావు, ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల్లో వక్తృత్వ పోటీలు



పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు రోటరీ హాల్ నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పంచ గ్రామాల పాఠశాలల నుండి 26 మంది విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. ఈ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ స్కూల్, వివేకానంద స్కూల్, విద్యార్థి స్కూల్, సరస్వతి విద్యానికేతన్, గురుకుల పాఠశాల, బసంతి దేవి గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ మానవతా పెనుమంట్ర శాఖ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, రామకృష్ణ మాస్టారు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుడిమెట్ల రామారెడ్డి గ్రంథాలయ అధికారి పిటి శివకుమార్, రీడర్స్ ఫోరం మానవత కమిటీ సభ్యులు పడాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. 18వ తేదీ ఉ దయం దేశబక్తి అనే అంశం పై పాటల పోటీలు నిర్వహిస్తామని గ్రంథాలయ వారోత్సవ కమిటీ అధ్యక్షులు చిర్ల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## వాసవి మాత ఆలయంలో అన్నప్రసాద వితరణ

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని వాసవీ మాత ఆలయంలో శుక్రవారం కల్పన మెటల్ వ్యాపారస్తులు మద్దు వెంకటేశ్వరరావు - కల్పన దంపతులు, వారి కుమార్తె, కుమారుడు గీతా నాగదుర్గాలహరి, అఖిల్ ద్రవ్య సహాయంతో అన్నప్రసాద వితరణ చేశారు. ముఖ్య అతిథిగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. దాతలను సత్కరించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దూబగుంట్ల బాపిరాజు, గుళ్లపూడి శ్రీనివాసరావు, మహంకాళి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బొప్పనవారిగూడెం బాలనాగమ్మ ఆలయంలో ఘనంగా నాగుల చవితి వేడుక



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని తిరుమల పాలెం గ్రామ పరిధిలో గల బొప్పనవారిగూడెం గ్రామం లో శుక్రవారం తెల్లవారుజాముల నుండే నాగుల చవితి పండుగ పురస్కరించుకుని నాగమ్మ ఆలయ మందు సకల కళాకారుల సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు సాయన సహదేవరాజు ఆధ్వర్యంలో ఏకాక మహోత్సవం కార్యక్రమాన్ని ఆలయ కర్తలు ఉప్పలపాటి సత్యనారాయణ సహకారంతో కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి అనంతరం భజన కార్యక్రమాలను తిలకించి తదుపరి అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## నాసా కాంటెస్ట్కు శ్రీ చైతన్య విద్యార్థులు ఎంపిక



అత్తిలి – నవంబర్ 17( ప్రభాత వార్త ):వేల్పూరు శ్రీ చైతన్య పాఠశాల కు చెందిన 15 మంది విద్యార్థులు నాసా కాంటెస్టుకు ఎంపికయ్యారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కొంపెల్ల పుష్పలత తెలిపారు. పుష్పలత మాట్లాడుతూ పాఠ్యాంశాలకు చెందిన పరీక్షలులో ర్యాంకులు సాధించడంతోపాటు సృజనాత్మకత, విజ్ఞానంతో, ముడిపడి ఉన్న నాసా వంటి ప్రతిష్టాత్మక మైన పోటీలలో చైతన్య అగ్రగ్రామిగా ఉంటుందని తెలియ జేసారు. విద్యార్థులలో పోటీ తత్వం పెరిగేలా వివిధ పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నామని, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా నాసా కాంటెస్ట్కు అర్హత సాధించటం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇన్చార్జి రాము మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సృజనాత్మకత, సాంకేతిక రంగాలతో కూడిన నాసా కాంటెస్ట్ వంటి కార్యక్రమంలో పోటీ చేయటంతో వారిలో ప్రతిభను వెలికి తీయడానికి చైతన్య తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఏలూరు రీజియన్ ఎ.జి.ఎం - పార్థసారథి, రీజనల్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ కిరణ్ పాండే విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిల సమస్యపై టీడీపీ అఖిల పక్ష సమావేశం



అత్తిలి – నవంబర్ 17( ప్రభాత వార్త ):బీసీల సమస్యలపై టీడీపీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం పశ్చిమగోదావరి జిల్లా తణుకు వేదికగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబుకు మద్దతుగా ఉత్తరాంధ్ర నుండి బీసీలు సైకిల్ యాత్ర చేపడితే, పుంగనూరులో వారిపై దాడి చేశారని అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో బీసీ వర్గానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాంసింగ్‌పై పై వైసీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారని అన్నారు. అనంతరం అంగర రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పారిశ్రామిక రాయితీలిచ్చి పారిశ్రామిక వేత్తల్ని చేశారని అన్నారు,స్వయం ఉపాధి రుణాలిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేశారని అన్నారు. తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ వచ్చాక ప్రభుత్వ కాంట్రాక్టులన్నీ సొంత వర్గానికి కట్టబెట్టి బడుగుల్ని అణగదొక్కారని తెలిపారు. . విద్యుత్ కాంట్రాక్టుల్ని మిథున్ రెడ్డి బినామీ సంస్థలైన ఇండోసోల్, షిరిడిసాయి ఎలక్ట్రికల్స్కి ఇచ్చారని అన్నారు. ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావం తర్వాతనే బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అధిక అవకాశాలొచ్చాయని అన్నారు చంద్రబాబు పాలనలో టీటీడీ ఛైర్మన్ గా బీసీ, ఏపీఐఐసీ చైర్మన్ బీసీ, ఆర్టీసీ ఛైర్మన్ ఎస్సీ, పోలీస్ హౌసింగ్ చైర్మన్ గా మైనారిటీ లను నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కడలి గోపాల్ రావు ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ , ఉండి జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, బిజెపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుడాల ఈశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కడలి రామారావు, సిపిఎం బీసీల సమస్యలపై టీడీపీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం పశ్చిమగోదావరి జిల్లా తణుకు వేదికగా నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి పితాని సత్యనారాయణ , అంగర రామ్మోహన్,తోట సీతారామలక్ష్మీ , వలవల బాబ్జి , ఆరిమిల్లి రాధాకృష్ణ ఈ సందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబుకు మద్దతుగా ఉత్తరాంధ్ర నుండి బీసీలు సైకిల్ యాత్ర చేపడితే, పుంగనూరులో వారిపై దాడి చేశారని అన్నారు. నెల్లూరు జిల్లా కావలిలో బీసీ వర్గానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ రాంసింగ్‌పై పై వైసీపీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారని అన్నారు. అనంతరం అంగర రామ్మోహన్ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పారిశ్రామిక రాయితీలిచ్చి పారిశ్రామిక వేత్తల్ని చేశారని అన్నారు,స్వయం ఉపాధి రుణాలిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేశారని అన్నారు. తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ వచ్చాక ప్రభుత్వ కాంట్రాక్టులన్నీ సొంత వర్గానికి కట్టబెట్టి బడుగుల్ని అణగదొక్కారని తెలిపారు. విద్యుత్ కాంట్రాక్టుల్ని మిథున్ రెడ్డి బినామీ సంస్థలైన ఇండోసోల్, షిరిడిసాయి ఎలక్ట్రికల్స్కి ఇచ్చారని అన్నారు. ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అవకాశాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ పార్టీ ఆవిర్భావం తర్వాతనే బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా అధిక అవకాశాలొచ్చాయని అన్నారు చంద్రబాబు పాలనలో టీటీడీ ఛైర్మన్ గా బీసీ, ఏపీఐఐసీ చైర్మన్ బీసీ, ఆర్టీసీ ఛైర్మన్ ఎస్సీ, పోలీస్ హౌసింగ్ చైర్మన్ గా మైనారిటీ లను నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కడలి గోపాల్ రావు ,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దొమ్మేటి వెంకట సుధాకర్ , ఉండి జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, బిజెపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుడాల ఈశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కడలి రామారావు, సిపిఎం కొనాల భీమారావు, పెద్దరా ప్రసాద్, ఉప్పాడ రవీంద్ర రాగూర్, తణుకు నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు గొబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి..
### రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం నవంబర్ 17 ప్రభాతవార్త :ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, చిన్నపాటి అనారోగ్య సమస్య ఎదురైనప్పటికీ నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామపంచాయతీ పరిధిలోని తుమ్మ గొప్ప ప్రాంతానికి చెందిన నక్కా ప్రశాంతికి వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని శు క్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమె బంధువు ఇస్సాక్ కు ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ప్రారంభ స్థాయిలోనే పరీక్షలు చేయించుకుంటే ఆ అనారోగ్య సమస్యలకు ఆదిలోనే వైద్య సేవలు అందించి నయం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకు పూరిస్థాయిలో చర్యలు తీసుకోవడం వల్లనే నేడు ప్రభుత్వ వైద్యులు, కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది కూడా ప్రజల ముందుకు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 3 వేల 500 వ్యాధులకు పైగానే కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. మరో ప్రక్క వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలోకి రాని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయనిధి కింద నిధులు మంజూరు చేసి వైద్యం అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.

# రెజ్లింగ్‌లో తల్లీకూతుళ్లు పతకాల పంట



పిల్లలు కాస్త పెద్దయ్యాక వాళ్లతోపాటు కలిసి చదువుకొనే తల్లుల్ని చూసుంటారు. కానీ వాళ్లతో పోటీపడుతూ క్రీడల్లో పతకాలు సాధించే అమ్మని చూశారా? ఇదిగో ఈ తల్లీకూతుళ్లు అలాంటివాళ్లే. సురగాని అంజనీదేవి, నిఖితాదేవి రెజ్లింగ్‌లో పతకాల పంట పండిస్తున్నారు. ఇదెలా సాధ్యమయిందో అమ్మ అంజనీదేవితో తెలుసుకుందాం.

మాది బాపట్ల జిల్లా మార్టూరు. ఉద్యోగరీత్యా ప్రకాశం జిల్లాలో స్థిరపడ్డాం. నా చిన్నతనం నుంచీ క్రీడలంటే చాలా ఇష్టం. రెజ్లింగ్, హేమర్ త్రోలో మంచి ప్రతిభ కనబరిచేదాన్ని. దాంతో మా పిటి మాస్టారు నన్ను క్రీడల్లో ప్రోత్సహించేవారు. కానీ పదో తరగతిలోనే మా నాన్న చనిపోవడంతో ఆటల్లో ఎదగాలన్న నా కలకు బ్రేక్ పడింది. మా తాతయ్య మా కుటుంబ బాధ్యతలని తీసుకున్నారు. దాంతో తప్పని పరిస్థితుల్లో చదువు మాన్పించి పెళ్లి చేశారు. దీంతో నాకు ఎంతో ఇష్టమైన ఆటలకు దూరమయ్యా. చిన్న వయసులోనే సంసార బాధ్యతలు భుజాన వేసుకున్నా. మావారు హనమంతారావు. ప్రైవేట్ ఉద్యోగి. ఆయన ప్రోత్సాహంతోనే పట్టుదలతో దూరవిద్యలో డిగ్రీ పూర్తి చేశాను. ఆ ఉత్సాహంతోనే పోటీ పరీక్షలకూ సిద్ధమయ్యా. 2019లో సచివాలయ సంక్షేమ కార్యదర్శి ఉద్యోగాన్ని సాధించా. మాకో పాప. పేరు నిఖితాదేవి. నాలా మా అమ్మాయి విషయంలో కాకూడదని చిన్నతనం నుంచీ తనకి నచ్చిన రంగాల్లో ప్రోత్సహిస్తూ వచ్చాను. నిఖిత నవోదయ పాఠశాలలో చదివేది. నాలానే తనకీ ఆటలంటే ఇష్టం. అది గమనించిన ఉపాధ్యాయులు ఆమెని ఆటల్లో ప్రోత్సహించారు. సాక్షిమాలిక్ అంటే తనకి ఇష్టం. ఆ స్థాయికి వెళ్లాలని నిఖితకి రెజ్లింగ్‌లో శిక్షణ ఇప్పించా. తనని రోజూ శిక్షణా కేంద్రానికి తీసుకెళ్తోన్న సమయంలో నేను కూడా కొన్ని మెలకువలు నేర్చుకున్నా. గతంలో ఈ ఆటపై ఉన్న పట్టుతో ఎనిమిది నెలల్లోనే నేర్చుకోగలిగా. ఈ ఏడాది మధురవాడలో నిర్వహించిన స్టేట్‌మీట్‌లో తను అండర్-19లో 70 కేజీల విభాగంలో, నేను సీనియర్ మహిళ 90 కేజీల విభాగంలో మొదటి స్థానం సొంతం చేసుకున్నాం. దీంతో హరియాణలో నిర్వహించిన జాతీయ గ్రాప్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అవకాశం లభించింది. అక్కడ నేను బంగారు పతకాన్ని సాధిస్తే, నిఖిత రెండో స్థానంలో నిలిచి రజతం కైవసం చేసుకుంది. 2021లో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన హేమర్ త్రోలో ప్రకాశం జిల్లా తరఫున పాల్గొని రాష్ట్రస్థాయి బంగారు పతకాన్ని సాధించాను. డిస్క్ త్రోలో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నా. రెజ్లింగ్‌లో ఇంకా సాధించాలని ఉంది. మా అమ్మాయి నిఖిత ప్రస్తుతం బిఎ మొదటి సంవత్సరం చదరువుతోంది. సివిల్స్ చదవాలని ఆశపడుతోంది. ఆటల్లోనూ ప్రోత్సహిస్తా. ❑

# ఉదయాన్నే పచ్చిపాలు చాలు !



చర్మాన్ని తేమగా ఉంచి, యవ్వనవంతంగా కనిపించేలా చేయడానికి ఎన్నెన్నో క్రీములు వాడుతుంటాం. రోజూ ఉదయాన్నే పచ్చిపాలను రాసి చూడండి. దీనిలోని పోషకాలు శరీరానికే కాదు చర్మానికీ చేసే మేలెంతో !

◆ తేమ తగ్గి పొడిబారిన చర్మాన్ని తిరిగి కాంతిమంతంగా చేయడంలో పాలు సాయపడతాయి. దీనిలో సహజ కొవ్వులు , ప్రొటీన్లు తేమనందించి మృదువుగా మారుస్తాయి. దూదితో రాసి, ఆరాక కడిగేస్తే చాలు. చర్మంపై ఒక రక్షణ పొరనుంచి, కణాల్లోని నీరు బయటికి వెళ్లకుండా చూస్తాయి.

◆ పాలల్లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు యాక్నే, అలర్జీలవల్ల వచ్చే దురదలను దూరం చేస్తాయి. చెమట కారణంగా కలిగే చికాకు, ఎండకు ఎర్రబడటం వంటి వాటికీ చక్కని మందు గుమ్మడి గింజల పొడిలో తగినన్ని పాలు కలిపి రాస్తే ట్యాన్ తగ్గుతుంది.

◆ ముఖై నిండకుండాన ముడతలు, గీతలు వేధిస్తున్నాయి కదూ! పాలల్లో ఎ,డి,ఇ విటమిన్లు. బీటాకెసిన్ ప్రొటీన్లూ ఉంటాయి. ఇవి వృద్ధాప్య ఛాయలను దరిచేరనీయవు. యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గించి కొలాజెన్ ఏర్పడటలో సాయపడతాయి.

◆ చర్మ ఛాయల్లో తేడాలను సరిచేయడం, నిర్జీవంగా మారిన చర్మాన్ని తిరిగి మెరిపించడంలో పచ్చిపాలు సాయపడతాయి. దీనిలోని లాక్టిక్ యాసిడ్ మృతకణాలను తొలగించి లోతైన శుభ్రతని స్తుంది. చక్కెర చేరిస్తే మరీ మంచిది. ❑

# పిల్లల్లో ఏడుపు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



పిల్లలు భయపడ్డా, దడుసుకున్నా, ఒంటరిగా ఉన్నా, బోర్ కొటినా, నిద్రవచ్చేముందు నిద్రలో కలలవల్ల కూడా ఏడుస్తుంటరు. దీన్నే స్లీపీ ఏడుపు అంటారు. పిల్లలు చెవి బాధ, పొట్టలో నొప్పి, జ్వరం ఉన్నప్పుడు గుక్కపట్టి తెరలు తెరలుగా ఏడుస్తుంటారు. నొప్పికి తట్టుకోలేక పొట్టలోకి కాళ్ళు ముడుచుకొని పడుకుంటారు దంతాలు వచ్చేటప్పుడు, మలబద్ధకం, ఆసనంలో పగుళ్ల ఉన్నప్పుడు ఏడుస్తుంటారు. ఇది చురుకుగా, సున్నితంగా ఉండే పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. దీన్నే పెయిన్ ఏడుపు, కోలిక్ క్రై అని అంటారు. అలాగేకొంతమంది పిల్లలు మొండిగా తమ పంతం నెగ్గించుకోవడానికి, తల్లిదండ్రుల ప్రేమ, అటెన్షన్ ఉండడానికి, అప్‌సెట్ కాకుండా ఉండడానికి, తల్లిదండ్రులతో ఆడుకోవడానికి కూడా ఏడుపును ఒక అస్త్రంలాగా సంధిస్తారు. ఎప్పుడూ ఎత్తుకునే తిప్పేదాకా ఏడుస్తుంటారు. దీన్నే అప్‌సెట్ (క్రై) ఏడుపు అని అంటారు. పిల్లలు అలసట, అనీజీ వల్ల కూడా ఏడుస్తుంటారు. పిల్లల వయస్సును బట్టికూడా పిల్లల ఏడుపుని పరిగణనలోకి తీసు కోవాలి. 3 నెలల వయస్సు



వచ్చిన తర్వాత తక్కువగా, తరుచుగా, తక్కువ సమయాల్లో ఏడుస్తారు. 6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలు తల్లి అటెన్షన్ వెంటనే చూపడంతో తగ్గిపోతుంది. అలసట వల్ల ఒక్కోసారి రాత్రిళ్ళు ఏడుస్తుంటారు. 3 నుండి 8 సంవత్సరాల పిల్లల్లో భయాలు, మూడ్, బిహేవియర్ ఆయికోవడానికి కూడా ఏడుపును ఒక అస్త్రం లాగా సంధిస్తారు. ఎప్పుడూ ఎత్తుకునే తిప్పేదాకా ఏడుస్తుంటారు. దీన్నే అప్‌సెట్ (క్రై)ఏడుపు అని అంటారు.

పిల్లలు అలసట, అనిజీ వల్ల కూడా ఏడుస్తుంటారు పిల్లల వయస్సును బట్టి కూడా పిల్లల ఏడుపుని పరిగణనలోకి తీసుకోవాలి.

3 నెలల వయస్సు వచ్చిన తర్వాత తక్కువగా, తరుచుగా, తక్కువ సమయాల్లో ఏడుస్తారు.

6 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలు తల్లి అటెన్షన్ వెంటనే చూపడంతో తగ్గిపోతుంది. అలసట వల్ల ఒక్కోసారి రాత్రిళ్ళు ఏడుస్తుంటారు.

3 నుండి 8 సంవత్సరాల పిల్లల్లో భయాలు మూడ్, బిహేవియర్ ఆంగ్జైటీ ప్రాబ్లమ్స్, నైట్ ట్రెరర్స్ వల్ల ఏడుస్తుంటారు. స్కూల్‌కి వెళ్ళాలన్నా, హోంవర్క్ చేయాలన్నా ఏడుస్తారు. ఇది పిల్లల వయస్సు మానసిక శారీరక అభివృద్ధి దశపై ఆధారపడి ఉంటాయి.

**జాగ్రత్తలు - చికిత్స....**27% పేరెంట్స్ 4 నెలల్లో 78% మంది 1 సంవత్సరం లో పిల్లలు ఎందుకు ఏడుస్తున్నారో పిల్లల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకుంటారు. పేరెంట్స్‌లో స్ట్రెస్, డిప్రెషన్ లెవల్స్ ఎక్కువ కాకుండా ముందే కౌన్సిలింగ్ తీసుకోవడం అన్ని విధాలా మంచిది. పదని వస్తువుల్ని దూరం చేయాలి. గ్రుడ్లు, గింజలు, పాలు, పదునైన ఆట వస్తువుల్ని అందుబాటులో ఉంచరాదు. 3 నుండి 8 సంవత్సరాల పిల్లల్లో భయాలు, మూడ్, బిహేవియర్ ఉంటుంది. ❑

# ఏ నూనెతో దీపారాధన చేయాలి?



'దీపం జ్యోతి పరబ్రహ్మా.. దీపం జ్యోతి మహేశ్వర.. దీపేన సాధ్యతే సర్వం, సంధ్యాదీపం నమోస్తుతే.. అంటూ దీపారాధన చేసి సకల దేవతలను పూజించడం మనందరికీ తెలిసిన విధానమే దీపారాధన ఎంతో శ్రేష్టమైనది. ఇది సకల శుభాలను కలిగిస్తుంది. జీవితంలోవెలుగులు నింపుతుంది. అందుకే ప్రతి ఒక్కరికీ దీపారాధన ఎలా చేయాలో తెలిసి ఉండాలి. మరి, కారీకమాసం సందర్భంగా దీపం ప్రాముఖ్యం గురించి, దీపారాధన గురించి కొన్ని విశేషాలు తెలుసుకుంది. దీపంలో ఉన్న నూనె మనలో దాగున్న అనేక దుర్గుణాలకి సంకేతం అంటారు పెద్దలు. అందులోని వత్తి మనలోని అజ్ఞానానికి ప్రతీక. ఎప్పుడైతే మనం భక్తి భావనతో మనలోని దీపాన్ని వెలిగిస్తామో.. నెమ్మదిగా మనలోని అజ్ఞానం దహిస్తుంది. దుర్గుణాలన్నీమాయమవుతాయి. అని నిగూఢంగా చెబుతుంది దీపం. అందుకే వెలిగే దీపాన్ని అజ్ఞాన తిమిరాలను తరిమే శక్తికి, కాంతికి సంకేతంగా భావిస్తారు. దీపారాధనకు ఏ నూనె వాడాలన్నది చాలామందికి ఎదురయ్యే ప్రశ్న. అయితే మన పూజించే దేవత, పొందాల్సిన ఫలాల పైన కూడా ఏ నూనె వాడాలన్న విషయం ఆధారపడి ఉంటుందంటారు విజ్ఞులు. .




దీపారాధనకి ఆవు నెయ్యి ఉపయోగిస్తే.. ఆర్థిక సమస్యలు దూరం అవుతాయని ఓ నమ్మకం. అంతేకాదు. ఆరోగ్యం, ప్రశాంతత, ఆనందం వెల్లివిరుస్తాయంట. నువ్వుల నూనెతో చేసే దీపారాధన వల్ల మనల్ని వేధించే సమస్యలు, చెడు ప్రభావాలు, మనకు ఎదురయ్యే కష్టాలు తొలగిపోతాయి. అందుకే శని గ్రహ శాంతి కోసం ప్రయత్నించే వాళ్లు నువ్వుల నూనెని ఎక్కువగా ఉపయోగిస్తారు. కీర్తి, ప్రతిష్టలు పొందాలనుకునే వాళ్లు ఇష్టదైవాన్ని ఆముదంతో ఆరాధిస్తే మంచిది. ఇంటిలోని చెడు ప్రభావాలు తొలగించడానికి, గృహంలో శాంతిని నెలకొల్పడానికి.. పంచదీప నూనెతో దీపారాధన చేయాలి. ఈ దీపారాధన మనలోని చెడు ఆలోచనల్ని దూరం చేయడమే కాదు.అనారోగ్యం, పేదరికాలను కూడా దరి చేరనివ్వదని పెద్దలు చెబుతారు. ఈ నూనెను కొబ్బరి లేదా నువ్వుల నూనె, ఆముదం, వేప నూనె, ఇప్ప నూనె, ఆవునెయ్యి కలగలిపి తయారు చేస్తారు. ❑



# ఆలు చీలా

**కావలసినవి** : అలుగడ్డలు- రెండు, ఉల్లిపాయ- ఒకటి, శనగపిండి- మూడు టేబుల్‌స్పూన్లు, గోధుమపిండి-రెండు టేబుల్‌స్పూన్లు, కారం - ఒక టీస్పూన్ ఉప్పు-తగినంత, జీలకర్ర-ఒక టీస్పూన్, మిరియాల పొడి- అర టీస్పూన్, వెన్న-కొద్దిగా.

**తయారీ విధానం :** అలుగడ్డను సన్నగా, ముక్కలుగా తర గాలి. ఉల్లిపాయను కట్‌చేసుకోవాలి. కట్ చేసుకున్న బంగాళదుంప ముక్కలను చల్లని నీటిలో ఐదు నిమిషాల పాటు ఉంచాలి. 'ఒక చిన్న బౌల్‌లో శనగపిండి తీసుకుని అందులో గోధుమపిండి, ఉల్లిపాయ, కారం, జీలకర్ర, మిరియాల పొడి, తగినంత ఉప్పు వేసి, కొద్దిగా నీళ్లు పోసుకుంటూ మెత్తటి మిశ్రంలా కలుపుకోవాలి. తరువాత నీళ్లలో నానబెటిన అలును వేసి కలియబెట్టాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా వెన్న రాసి స్పూన్‌తో కాస్త మందంగా దోశలా పోసుకోవాలి. రెండు వైపులా బాగా కాల్చుకోవాలి. బ్రేక్‌ఫాస్ట్‌లోకి పొటాటో-అనియన్ చీలాను పుదీనా చట్నీతో సర్వేచేసుకోవాలి. ❑



# అతుక్కున్న కొంగు అదరగొట్టేస్తోంది !





పరికిణీ ఓణీ ఒకప్పుడు పల్లెటూరి ఆడపిల్లల స్టైల్ మాత్రమే. కానీ, ఇప్పుడది కొత్త హంగులద్దుకుని నవతరం పడుచుల్నీ మెప్పిస్తోంది. అలాంటిదే ఈ ఎటాచ్డ్ ఓణీ స్టైల్ కూడా. డ్రెస్‌లానే వేసుకోవచ్చు. ఆపై కొంగు కదలదు. కట్టుకున్న వారికి అసౌకర్యమూ ఉండదు. ఆధునికంగానూ మెరిసిపోవచ్చు. వేడుకలకు పండక్కి దీన్ని మీరూ ఎంచుకోవచ్చు.







# బాలింతలకు తమలపాకు !

ఇంట్లో జరిగే పూజలు, శుభకార్యాలకు, ముత్తైదువులకు వాయునమివ్వడానికి పూల పండ్లతో పాటు ఎక్కువగా ఉపయోగం చేది తమలపాకులే ఇలా శుభ్రప్రదంగా వాడే తమలపాకులు కొన్ని రకాల అనారోగ్యాల్నీ దూరం చేస్తాయంటున్నారు నిపుణులు. ఇందుకు వీటిలోని ఔషధ గుణాలే కారణమట! మరి, వాటి గుర్చి తెలుసుకుందాం..



◆ కొంతమంది తమలపాకులను రోజూ నములుతుంటారు. దీనివల్ల శరీరంలో ఏవైనా ఆనారోగ్య సమస్యలుంటే వెంటనే తొలగిపోతాయి. పెద్ద కప్పు నీటిలో కొన్ని తుమలపాకులు వేసి నీళ్ల సగమయ్యేంత వరకు మరిగించాలి. ఈనీటిని ప్రతి రోజూతాగడం వల్ల వివిధ రకాల అనారోగ్యాలు దూరమవుతాయి.

◆ ఇవి నోటి, శరీర దుర్వాసనను దూరం చేస్తాయి. అలాగే చిగుళ్ల నుంచి వచ్చే బ్లీడింగ్‌ని ఆపి దంతాలను దృఢపరిచే గుణం తమలపాకులకు ఉంది.

◆. చర్మంపై అలర్జీ దురద.. మొదలైన సమస్యలను కూడా తమల పాకులు దూరం చేస్తాయి. వీటిలో ఉండే యాంటీసెప్టిక్ గుణాలేఇందుకు కారణం.

◆బాలంతల రొమ్ముల్లో పాలు గడ్డకట్టుక పోవడం వల్ల భరించలేని నొప్పి వస్తుంది. ఈ సమయంలో తమల పాకులను కొద్దిగా వేడి చేసి వక్షోజాల పైన ఉంచితే సత్వర ఉపశమనం కలుగుతుంది. ❑

# డైరీ రాయిస్తున్నారా !

బాల్యం నుంచి పిల్లల్లో సానుకూలత పెంచే బాధ్యత తల్లిదండ్రులదే అంటున్నారు నిపుణులు లేదంటే వారిలో ఆత్మన్యూనత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పిల్లల్లో ప్రతి విషయం పట్ల ఆశావాదాన్ని పెంచడంతో సానుకూలంగా ఆలోచించడం మొదలుపెడతారు. ఏ సందర్భంలోనైనా, పరిస్థితి ఎలా ఉన్నా.. అందులోని మంచి విషయాలను నొక్కి చెప్పడం వాటి నుంచి అందే చిన్న ప్రయోజనాలను గుర్తించడం నేర్పాలి. మార్గమధ్యంలో ఎదురయ్యే ఇబ్బంది. లక్ష్యాన్ని చేరుకోలేక కలిగే అసంతృప్తుల నుంచి బయటపడటమెలాగో ప్రయోగాత్మకంగా అవగాహన కలిగించాలి. చిన్నరులు సైకిల్ నేర్చుకొనేటప్పుడు వారికి గాయాలవుతాయని ముందుగానే పెద్దవాళ్లు భయపడుతారు. గాయాలు సహజమే అనాలి. బ్యాలన్స్ చేయలేక కింద పడినా తిరిగి లేచి ప్రయత్నించడంలోనే సగం విజయం ఉందని పిల్లలు స్వయంగా తెలుసుకొనేలా చేయాలి. ఈ సానుకూల దృక్పథం.. సమస్య వచ్చిన వెంటనే అక్కడితో ఆగిపోకుండా పట్టుదలగా ముందడుగు వేసే తత్వాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది.

**ఆలోచన అర్థం చేసుకునేందుకు..**

చిన్నప్పటి నుంచి డైరీ రాయడం నేర్పించాలి. ప్రతిరోజు వారి కెదురయ్యే విషయాలన్నింటిపై వారి ఆలోచనా విధానాన్ని అందులో పొందుపరిచేలా చేయాలి. ఇతరులకు చేసిన చిన్నచిన్న సాయాల నుంచి కష్టం కలిగించిన అంశాల వరకు అన్నంటినీ రాయించాలి.

**లాభనష్టాలు తెలుసుకునేలా...**

ఎదుటివారికి సాయమందిస్తే ప్రశంసించాలి. అందులో దొరికే



సంతోషాన్ని వారికి అందేలా చేయాలి. ఈ స్వీయ అనుభవాలన్నీ పిల్లలను లోతుగా ఆలోచించేలా చేసి సానుకూలత వైపు నడిపిస్తాయి. వారి ఆలోచనలు చెప్పేటప్పుడు ప్రతికూలతగా మాట్లాడుతూ.. నిరుత్సాహపరచకుండా ప్రోత్సహించాలి. దానివల్ల కలిగిన లాభనష్టాలను స్వీకరించడమెలాగో నేర్పించాలి. పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకోవాని చెప్పాలి సహనం, దయ, క్షమాగుణం వంటివి నేర్పితే చాలు. ❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరి పోతుంది. ❑






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.